Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 52 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం18-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

## కులగణన సర్వేలో పాల్గొనండి: మంత్రి పొన్నం



**హైదరాబాద్:** కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ప్రజలకు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్లు ఎవరెంతో వారికంత న్యాయం

మిగతా 2లో

## మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది?: కవిత



2లో

- సీల జనాభాను కరెక్ట్‌గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అన్న కవిత
- కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని మండిపాటు
- రాష్ట్రంలో కేసీఆర్‌ను తలుచుకోని గుండె లేదని వ్యాఖ్య

## నా తండ్రి నాకు కాదు తెలంగాణకు హీరో: కెటిఆర్



**హైదరాబాద్:** తన తండ్రి తనకే కాదు తెలంగాణకు హీరో అని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ ప్రశంసించారు. ప్రతి తండ్రి పిల్లలకు హీరోనని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుట్ల చంద్రశేఖర్ జన్మదిన సందర్భంగా కెసిఆర్ కు కెటిఆర్ తన ఎక్స్ లో శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భవన్ లో మీడియాతో కెటిఆర్ మాట్లాడారు. కెసిఆర్ వ్యక్తిగత జీవితం పక్కన పెట్టి తెలంగాణ సాధించారని కొనియాడారు. కెసిఆర్ వారసత్వానికి అర్హుడిగా ఉండేందుకు ప్రతిక్షణం కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు.




# యుగాంతం ముప్పు తప్పదా?

### భూమిని ఢీకొనబోతున్న గ్రహశకలంపై తాజా రిపోర్ట్!

**భూమికి ముప్పు పొంచి ఉందని, ఓ గ్రహశకలం భూమిని ఢీకొట్టేందుకు దూసుకొస్తుందని ఇటీవలె నాసా శాస్త్రవేత్తలు ఓ బాంబు పేల్చారు. అయితే అది భూమిని ఢీ కొట్టే అవకాశం ఒక శాతం మాత్రమే ఉందని మొదట తెలిపారు. కొన్ని వారాల తర్వాత ఫిబ్రవరి 7న అది 2.3 శాతానికి పెరిగిందని రిపోర్ట్ ఇచ్చారు. ఇప్పుడు అది ఇంకాస్త పెరిగిందని ఓ నాసా శాస్త్రవేత్త ఆందోళనకరమైన విషయం వెల్లడించారు. దీంతో ఇక 2032లో యుగాంతం తప్పదా అనే భయం అయితే అందరినీ వెంటాడుతోంది. దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. యుగాంతం ముప్పు తప్పదా? భూమిని ఢీకొనబోతున్న గ్రహశకలంపై తాజా రిపోర్ట్!దాదాపు 130 నుంచి 300 అడుగుల వెడల్పు ఉండే ఓ గ్రహశకలం భూమిని ఢీకొట్టే దిశగా వస్తుందని, 2032 డిసెంబర్‌లో అది భూమిని ఢీ కొన వచ్చని నాసా శాస్త్రవేత్తలు ప్రకటించారు. దానికి 2024 YR4 అని పేరు కూడా పెట్టారు.**

ఈ గ్రహశకలానికి సంబంధించిన మొదటి నివేదిక డిసెంబర్ 27, 2024న వెలువరించారు. ఆ సమయంలో నాసా ఖగోళ శాస్త్రవేత్తలు డిసెంబర్ 2032లో ఆస్టరాయిడ్ భూమిని ఢీకొనే అవకాశం ఒక శాతం ఉందని లెక్కించారు. అయితే, ఫిబ్రవరి 7న ఒక బ్లాగ్ పోస్ట్‌లో, ఢీకొనే అవకాశం 2.3%కి పెరిగినట్లు పేర్కొన్నారు. అయితే తాజాగా ఆ 2.3 శాతం అనేది చాలా తక్కువ అనిపిస్తోందంటూ నాసా జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీలో నావిగేషన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న డేవిడ్ ఫర్నోచియా అభిప్రాయపడ్డారు. ఆయన ఈ చేసిన ఈ వ్యాఖ్యతో భూమి అంతానికి ముప్పు మరింత పెరిగిందనే విషయం స్పష్టమవుతోంది.డేవిడ్ మాట్లాడుతూ.. 2.3 శాతం అంటే అసాధారణం. 2024 YR4 అనే ఆస్టరాయిడ్ ప్రస్తుతం టొరినో స్కేల్‌లో 10కి 3వ స్థానంలో ఉంది. భూమికి సమీపంలో ఉన్న వస్తువుల స్థానం 10కి 0పైనే ఉన్నాయి. భూమికి సమీపంలో ఉన్న వస్తువుల సంభావ్య ప్రమాదాన్ని నాసా ఈ టొరినో స్కేల్ ఆధారంగా లెక్కిస్తుంది. వాటికి ప్రమాద స్థాయిని బట్టి 10కి ఇన్ని పాయింట్ల అని ఇస్తుంది. ఇప్పటి వరకు భూమికి సమీపంలో ఉన్న వస్తువులు (గ్రహశకలాలు) అన్నింటికి ఉన్నా.. ఈ 2024 YR4కు మాత్రం 3 పాయింట్లు ఇచ్చింది నాసా. అంటే కచ్చితంగా దీని వల్ల భూమికి

మిగతా 2లో




## ఢిల్లీ, బిహార్, యుపిలో భూకంపం

**ఢిల్లీ:** ఉత్తర భారత దేశంలో భూకంపం సంభవించింది. సోమవారం వేకువజామున ఢిల్లీ, యుపి, బిహార్ లో భూప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.0గా ఉందని భూపరిశోదన అధికారులు పేర్కొన్నారు. సివాన్‌లోని భూకంప కేంద్రం పది కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు వెల్లడించారు. ఇవాళ తెల్లవారుజామున 5.35 గంటలకు ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, గజియాబాద్‌తో పాటు బిహార్‌లో 8.02 గంటలకు భూకంపం సంభవించింది. భూప్రకంపనలు చోటుచేసుకున్నప్పుడు భారీ శబ్ధం వచ్చినట్టు ప్రజలు తెలిపారు. అపార్ధుమెంట్లు, విద్యుత్ స్తంభాలు ఊగిపోయాయని తెలియజేశారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఢిల్లీలో మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని, భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆస్తి నష్టం, ప్రాణ నష్టం వివరాలు ఇంకా తెలియలేదు. ఢిల్లీ సమీపంలోనే భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ప్రస్తుతానికి, ఈ భూకంపం వల్ల ఎటువంటి నష్టం అయితే జరగలేదు. అయినా భూ ప్రకంపనలు తీవ్రంగా కనిపించడంతో ఢిల్లీ పోలీసులు అత్యవసర హెల్ప్‌లైన్ 112ను ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి..రాజధాని ఢిల్లీలో ఈ రోజు తెల్లవారుజామున భూకంపం సంభవించింది. ఉదయం 5.30 గంటల ప్రాంతంలో భూప్రకంపనలు వచ్చాయి. భూకంప తీవ్రత 4.0గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. ఒక్కసారిగా ఇళ్లు కంపించడంతో పెద్ద సంఖ్యలో

మిగతా 2లో

## కొత్త రేషన్ కార్డుల జారీకి ఏర్పాట్లు చేయండి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2

- అర్హులైన వారు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలన్న ముఖ్యమంత్రి
- ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో కార్డులు జారీ చేయాలన్న ముఖ్యమంత్రి
- కొత్త కార్డులకు సంబంధించి డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి

## ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటన... రైల్వే శాఖ కీలక నిర్ణయం



2

- ప్రత్యేక హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం
- అత్యధిక రద్దీ కలిగిన 60 స్టేషన్లలో శాశ్వత హెూల్డింగ్ జోన్ల ఏర్పాటు
- స్టేషన్లలో రద్దీ నియంత్రణకు ఏఐని వినియోగించుకోనున్న రైల్వే శాఖ


## ఉపమాక వెంకన్న ఆలయాభివృద్ధికి సహకరించాలి : హెూంమంత్రి అనిత



**తిరుపతి :** తిరుమల శ్రీవారిని ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు హెూంమంత్రికే స్వాగతం పలికి.. దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఆశీర్వచనం చేసి.. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం చైర్మన్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో హెూంమంత్రి అనిత సమావేశమయ్యారు.ఉపమాకలో ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని చైర్మన్ బీఆర్ నాయుడిని హెూంమంత్రి అనిత కోరారు. 2017లో ఆలయాన్ని

మిగతా 2లో


## త్రివేణి సంగంలో నారా లోకేష్ దంపతుల పుణ్యస్నానం..



**ప్రయోగరాజ్ :** ఏపీ మంత్రి నారా లోకేష్ కుటుంబ సమేతంగా ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు వెళ్లారు. ఈ సందర్భంగా ఇవాళ తెల్లవారుజామున నారా భార్య బ్రాహ్మణి కుమారుడు దేవాన్ష్‌తో కలిసి త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం చేశారు. ఓ పడవలో నదుల సంగమం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఆ తర్వాత వారణాసి కాలభైరవ ఆలయాన్ని సందర్శించారు. ఈ మేరకు ప్రయాగ్‌రాజ్ వద్ద తీసుకున్నసెల్ఫీని ట్వీట్ చేసి

మిగతా 2లో

## అవసరమైతే కెసిఆర్ సిక్స్ కొడతారు: హరీష్ రావు



**హైదరాబాద్:** నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ఉద్యమం కోసం నిరంతరం పాటు పడ్డ వ్యక్తి కెసిఆర్ అని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. కెసిఆర్ అంటే ప్రజలకు ఓ భావోద్వేగమని తెలిపారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఈ మధ్య రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 20-20 మ్యాచ్ ఆడుతున్నానని అంటున్నారని అయితే ఆయన 20-20 ఆడేది డబ్బు సంచుల కోసమని చెప్పారు. కానీ, కెసిఆర్‌కు అన్నివచ్చు.. అవసరమైతే డిఫెన్స్ ఆడతారని లేదంటే సిక్స్ కూడా కొడతారని హరీష్ రావు స్పష్టం చేశారు.

సత్యమేవ జయతే

మంగళవారం18 ఫిబ్రవరి 2025

# యుగాంతం ముప్పు తప్పదా?

ప్రమాదం పొంచి ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా ఈ 2024 YR4 గ్రహశకలం ప్రత్యేక కక్ష్య నమూనా కారణంగా 2028 ఏప్రిల్‌లో అది కనిపించకుండా పోతుంది. శక్తివంతమైన టెలిస్కోప్ వీక్షణ నుండి అదృశ్యమయ్యే అవుతుంది. అంతకంటే ముందే అంటే 2028 కంటే ముందే దానిపై వీలైనంత ఎక్కువ పరిశోధన జరిపి, దాని గురించి మరింత సమాచారం తెలుసుకోగలగాలి. ఇప్పటికే అందుకోసం శాస్త్రవేత్తలు ప్రయత్నాలు చేపట్టారు. గ్రహశకలం పరిమాణం గురించి అంచనాను వేయడానికి నాసాతో పాటు అంతర్జాతీయ అంతరిక్ష సంస్థలు అత్యంత శక్తివంతమైన టెలిస్కోప్ అయిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్‌ను ఉపయోగిస్తాయి. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ(ESA) ప్రకారం 2024 YR4 ఆస్టరాయిడ్ పరిమాణంలో ఉన్న ఒక వస్తువు కొన్ని వేల సంవత్సరాలకు ఒకసారి భూమిని ఢీకొంటుంది. అలాగే గణనీయమైన నష్టాన్ని కలిగిస్తుంది. 2013లో రష్యాలోని చెల్యాబిన్స్క్ నగరం పైన ఇదే పరిమాణంలో ఉన్న ఒక ఉల్క భూమి వాతావరణంలోకి ప్రవేశించింది. ఆ ఉల్క చివరికి భూమికి 18 మైళ్ల ఎత్తులో గాలిలో పేలిపోయినప్పటికీ, ఆ పేలుడు 500 కిలోటన్నుల TNT(Trinitrotoluene )కి సమానమైన శక్తిని విడుదల చేసిందని ది ప్లానెటరీ సొసైటీ తెలిపింది. ఈ పేలుడు ఆరు నగరాల్లో 1,500 మందిని గాయపర్చింది. అలాగే 7200 భవనాలను దెబ్బతీసిం ది. అయితే నాసా బ్లాగ్ పోస్ట్ ప్రకారం, గతంలో భూమికి సమీపంలో ఉన్న అనేక వస్తువులు "రిస్క్ లిస్ట్"లో పెరిగాయి కానీ చివరికి సున్నాకి పడిపోయా యి కాబట్టి, పెద్దగా భయపడాల్సిన పనిలేదు అంటోంది.ఒక పెద్ద గ్రహశకలం భూమిని ఢీకొట్టిందని అనుకోండి. ఆ తర్వాత కొన్ని ఏళ్ల వరకు సూర్యరశ్మి భూమిని చేరుకోకుండా దట్టమైన ధూళి మేఘాలు కమ్ముకుంటాయి. దీంతో ప్రపంచం మొత్తంగా వ్యవసాయం కుప్పకూలుతుంది.

ఆ గ్రహ శకలం నేరుగా మనవైపే వస్తున్నట్లు ముందే మనకు తెలుస్తుంది. కానీ, దాని దారిని మళ్లించేందుకు చేసిన ప్రయత్నాలు మాత్రం ఫలించలేదు. మొదట ఆ గ్రహ శకలం ఢీకొట్టిన వెంటనే భూమిపై అగ్నికీలలు ఎగసిపడతాయి. చెరువులు, నదుల్లో చనిపోయిన చేపలు పైకి తేలుతూ కనిపిస్తాయి. చాలావరకు పశు సంపదను మన రైతులు కోల్పోతారు. కొన్ని రోజుల తర్వాత గాలి చల్ల బడుతుంది. దీనితోపాటుగా ప్రపంచం మొత్తంగా ఉష్ణోగ్రతలు పడిపోతాయి. దీంతో పంటలు దెబ్బతింటాయి. మొత్తంగా మన ఆహార గొలుసు ఛిన్నాభిన్నం అవుతుంది.ఈ విధ్వంసాన్ని తట్టుకొని మీరు నిలబడగలిగారు అనుకోండి. గత అనుభవాలు నేర్పిన పాఠాలతో కొత్త ఆహార వ్యవస్థలను అభివృద్ధిచేస్తే పరిస్థితులు ఎలా ఉంటాయి?విధ్వంసం తర్వాత మనం ఎలా స్పందిస్తామో అనే ప్రశ్నను చూసి పూర్తిగా నిరాశావాదంతో మాట్లాడుతున్నారని అనుకోకూడదు. అదే సమయంలో విపత్తుల గురించి భయపెట్టే ప్రయత్నంగానూ చూడకూడదు.

నిజానికి మన భవిష్యత్తు ఎలా ఉండబోతోంది అనే దిశగా చేసిన కసరత్తుగా దీన్ని పరిగణించాలి. అంటే కాలంలో వెనక్కి ప్రయాణించి.. ఆనాటి పరిస్థితులకు దారితీసిన అన్ని అంశాలను బేరీజు వేసుకోవడం లాంటిది. పెద్దపెద్ద కార్పొరేట్ నాయకులు, సైనిక వ్యూహకర్తలు ఇలాంటి అంశాలపై అధ్యయనం చేస్తుంటారు. ఎందుకంటే భవిష్యత్తు కోసం ఎలా సన్నద్ధం కావాలో దీని ద్వారా వారికి అవగాహన వస్తుంది.కాబట్టి పరిస్థితులు ఎలా ఉండబోతాయో ఇప్పుడు పరిశీలిద్దాం. ఆ గ్రహశకలం ఢీకొట్టి నేటికి ఒక ఏడాది పూర్తయింది. మనం ఎలా బతికి బట్టకట్టగలిగామో చూద్దాం.

ఒక గ్రహ శకలం ఢీకొట్టినప్పుడు ఏం జరుగుతుంది? లాంటి అంశాలను తెలుసుకోవాలని అనుకున్నప్పుడు గతంలో ఇలాంటి ఘటనలను పరిశీలించాలి. దాదాపు 6.6 కోట్ల ఏళ్ల క్రితం నేటి మెక్సికో పరిసరాల్లో చిక్సల్యూబ్ గ్రహ శకలం భూమిని ఢీకొట్టింది. ఆనాడు మెక్సికో తీరంలోని ఈ భూభాగం మొత్తం ప్లాస్మాతో నిండిపోయింది. దాదాపు 2400 కి.మీ. పరిధిలో నీరు మొత్తం ఆవిరైంది. గ్రహశకలం ఢీకొట్టినప్పుడు గాల్లోకి లేచిన ధూళి ప్రపంచం మొత్తం మేఘాలుగా కమ్మకుంది. ఆనాడు మొత్తంగా 25 ట్రిలియన్ టన్నుల ధూళి వాతావరణంలో కలిసింది. దీంతో సూర్యరశ్మి భూమిని చేరుకోవడం కష్టమైంది.

ఆ విపత్తు నుంచి చాలా డైనోసార్లు తప్పించుకోలేకపోయాయి. కానీ, గుహలు, గొయ్యిల్లో జీవించిన మన పూర్వీకుల్లాంటి క్షీరదాలు మాత్రం బతికిబట్టకట్టాయి. ఇప్పుడు మనం కూడా కొంత సమయం వరకు అలానే గుహల్లోకి వెళ్లాల్సి ఉంటుంది. అయితే, అప్పటి మనషుల ప్రాణాలు కాపాడింది జీవన శైలి మార్పులు మాత్రమే అనుకుంటే పొరపాటే. వారు తమ ఆహారపు అలవాట్లను కూడా మార్చుకున్నారు. భూకంపాలు, అగ్ని కీలలు, సునామీల నుంచి అప్పుడు కూడా కొన్ని డైనోసార్లు బయటపడి ఉండొచ్చు. అయితే, ఆ తర్వాత తినడానికి వాటికి ఏమీ దొరకలేదు. కానీ, మన పూర్వీకులు మాత్రం కీటకాలు, గింజలు, తక్కువ సూర్యరశ్మిలో జీవించే మొక్కలను ఆహారంగా తీసుకుని మనుగడ సాగించారు. ఇలానే, ప్రస్తుత పక్షులకు పూర్వీకులైన చిన్న థెరోపాడ్ డైనోసార్లు కూడా బతికిబట్టకట్టాయి. ఈ పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే, మనం అత్యవసర సమయాల కోసం ముందుగానే ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని స్పష్టం అవుతోంది. ప్రచ్ఛన్న యుద్ధం పతాక స్థాయికి చేరుకున్నప్పుడు అమెరికా కాంగ్రెస్ ముందు అధికారులు కూడా ఇదే విషయాన్ని చెప్పారు. ఈజిప్టు పిరమిడ్లలో దాదాపు 3,000ఏళ్లపాటు భద్రంగా ఉన్న ఒక రకమైన గోదుమ "బల్గర్ వీట్" నిల్వలను పెంచుకోవాలని వారు ప్రతిపాదించారు. మరోవైపు కాంప్‌బెల్ సూప్ కాన్లు, జనరల్ ఫుడ్స్ టాంగ్ డ్రింక్ మిక్స్, జనరల్ మిల్స్ మల్టీపర్పస్ ఫుడ్ (ఫోర్టిఫైడ్ డీహైడ్రేటెడ్ విజిటెబుల్స్, సోయ్ గ్రిట్స్) నిల్వలను కూడా అప్పట్లో విపరీతంగా పెంచారు.

అదే సమయంలో అందరికీ దశాబ్దంపాటు సరిపోయేలా ఆహారాన్ని నిల్వచేయడంలోనూ చాలా ఇబ్బందులు ఉన్నాయి. ప్రస్తుత "డ్రైడ్ ఫుడ్" నిల్వలతో మనం ప్రపంచం మొత్తానికి ఐదేళ్లపాటు ఆహారాన్ని అందించొచ్చని అంచనాలు ఉన్నాయి.

అయితే, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఒక ఏడాదికి అవసరమైన 1.6 బిలియన్ టన్నుల చొప్పున ఆహారాన్ని ఇప్పుడు పండించేందుకు ప్రభుత్వాలు లేదా ఐరాస చర్యలు తీసుకుంటే.. వెంటనే మన మార్కెట్లో ధరలు ఆకాశాన్ని అంటుతాయి. అది కూడా ఒక విపత్తు అవుతుంది. కాబట్టి గ్రహ శకలం ఢీకొట్టిన తర్వాత ఆహారాన్ని కొత్తగా ఎలా పండించుకోవాలో మనం అన్వేషించాల్సి ఉంటుంది.

అపోలో: ఈ ఫొటోలు చూస్తే మీకు కూడా చంద్రుడిపైకి వెళ్లిన ఫీల్ కలుగుతుంది. 'స్పేస్ ఎక్స్ క్యాప్సూల్' శకలం: అంతరిక్షం నుంచి జారింది.. పొలంలో పడింది..

**భూగర్భంలో పంటలు..**

జపాన్‌లోని నాగసాకి నగరంపై అమెరికా అణు బాంబు వేసినప్పుడు, సొరంగాల్లో తలదాచుకున్న ప్రజలు బతికిబట్టకట్టగలిగారు. ముఖ్యంగా గని ద్వారానికి దూరంగా ఉండేవారు అక్కడి సురక్షితంగా ఉండగలిగారు. 20ఏళ్ల అకికో టకకురా కేసును దీనికి ఉదాహరణగా చెప్పుకొచ్చు. బాంబు పడిన ప్రాంతానికి ఆమె 300 మీటర్ల పరిధిలో ఉండేటప్పటికీ బ్యాంక్ ఆఫ్ జపాన్ నాగసాకి విభాగంలో ఒక భూగర్భ సదుపాయంలోకి వెళ్లి ప్రాణాలు కాపాడుకోగలిగారు. అంకారా, బీజింగ్, మాస్కో, మాంట్రియాల్ లాంటి ప్రాంతాల్లో భారీగా భూగర్భ సదుపాయాలు మనకు కనిపిస్తాయి. ముఖ్యంగా టర్కీలోని నెవసెహిర్ ప్రావిన్స్‌లో పెద్ద భూగర్భ నెట్‌వర్క్ మనకు కనిపిస్తుంది. దాదాపు 2,500ఏళ్ల క్రితమే ఇక్కడ ఇలాంటి సదుపాయాలు ఉండేవి. వీటిని బైజాంటైన్ దురాక్రమణల ముప్పు నడుమ గ్రీకులు మరింతగా విస్తరించారు. బ్రిటన్‌లోనూ ఇలాంటి భూగర్భ సదుపాయాలు మనకు చాలా కనిపిస్తాయి. లండన్, న్యూక్యాజిల్, గ్లాస్గో, లివర్‌పూల్ ఇలా చాలా నగరాల్లో భూగర్భ సదుపాయాలు కనిపిస్తాయి. మరోవైపు నొట్టింగ్హమ్, ఎడిన్‌బరా, స్టాక్‌పోర్ట్ లాంటి నగరాల్లోని భూగర్భ రక్షణ కేంద్రాలు ఉన్నాయి.

**వీడియో క్యాప్షన్,చంద్రుడిపై మొక్కలు ఎలా పెరిగాయంటే...**

ఈ భూగర్భ సదుపాయాలు మనషులకు ఆశ్రయం ఇవ్వగలవు. మరోవైపు వీటిని పోషకాహార పంటలు పెంచేందుకూ ఉపయోగించుకోవచ్చు. సూర్యరశ్మి లేకపోయినా, గాలి సరిగా ఆడకపోయినా సరైన విధానాలతో ఇక్కడ కూడా మనం పంటలు పండించుకోవచ్చు. ఈ దిశగా కొన్ని పరిశోధనలు కూడా జరుగుతున్నాయి. ఉదాహరణకు పారిస్‌లోని ఆరు చ.కి.మీ. ప్రాంత పరిధిలో విస్తరించిన ఒక భూగర్భ సదుపాయంలో సైక్లోపోనిక్స్ సంస్థ పుట్టగొడుగులను పెంచుతోంది. మరోవైపు లండన్‌లోనూ భూగర్భ సదుపాయంలో ఈ సంస్థ కొన్ని కూరగాయలను పండిస్తోంది.సూర్యరశ్మి పూర్తిగా లేనప్పుడు, లేదా తక్కువగా ఉండేటప్పుడు కొన్నిరకాల మొలకలు (స్ప్రౌట్స్), మైక్రోగ్రీన్స్, వైట్‌గ్రాస్, వైట్ ఆస్పరిజస్, రూబార్బ్, పుట్టగొడుగులు లాంటి మొక్కలను పండించుకోవచ్చు. స్ప్రౌట్స్ నుంచి విటమిన్లు, కొవ్వులు, ఫైబర్లు మన శరీరానికి అందుతాయి. మైక్రోగ్రీన్లు కూడా అంతే, వీటి నుంచి కారం, చేదు, తీపి లాంటి రుచులను మనం ఆస్వాదించొచ్చు. అయితే, ఇదేమీ శాశ్వత పరిష్కారం కాదు. భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా మనల్ని మనం సిద్ధం చేసుకోవాలి.

**నాసా: ఆర్టెమిస్ మూన్ రాకెట్ ప్రయోగం రెండో ప్రయత్నం**

ఇప్పటికి గ్రహ శకలం ఢీకొని వారం రోజులు గడిచాయి. భూగర్భ సదుపాయం నుంచి బయటకు వచ్చి చూస్తే, గుర్తుపట్టలేనంతగా పరిస్థితులు మారిపోతాయి. పచ్చగా ఉండే ప్రాంతాలన్నీ ఎండిపోవడం కనిపిస్తుంది. చుట్టుపక్కల వాతావరణంలో ధూళి దట్టంగా కనిపిస్తుంది. మనం అప్పుడే ఇతర భూగర్భ కేంద్రాల్లోని తలదాచుకున్న ప్రజలతో కలవాల్సి ఉంటుంది. ఆహారం సరఫరాపై కూడా దృష్టి పెట్టాల్సి ఉంటుంది.పుట్ట గొడుగుల్లో క్లోరోప్లాస్ట్‌లు ఉండవు. ఈ క్లోరోప్లాస్ట్‌లు కార్బన్ డైఆక్సైడ్‌ను గ్లూకోజ్‌గా మారుస్తుంటాయి. ఇవి లేకపోవడం వల్ల పెద్దగా ఈ మొక్కలకు సూర్యరశ్మి అవసరం లేదు. కొంచెం వేడి, గాలిలో తేమ, సేంద్రీయ పదార్థం ఉంటే సరిపోతుంది. గ్రహశకలం ఢీకొట్టిన తర్వాత పరిస్థితుల్లోనూ వీటిని పెంచుకోవచ్చు.అయితే, పుట్టగొడుగుల నుంచి మనకు క్యాలరీలు పెద్దమొత్తంలో అందవు. అదే సమయంలో చాలా పుట్టగొడుగులు విషపూరితమైనవి కూడా. మనుషులకు హానిచేసే చాలా విష పదార్థాలను ఇవి ఉత్పత్తి చేస్తుంటాయి. అయితే, వీటిని ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన భూగర్భ కేంద్రాల్లో, సొరంగాల్లో పెంచుకోవచ్చు.సంతులిత ఆహారాన్ని మనం తీసుకోవడం కొంచెం కష్టమే. అయితే, ఇది అసాధ్యం మాత్రం కాదు. మరోవైపు ఆ విపత్తు నుంచి బయటపడిన జింకలు, పశువులు, మేకలు, కోళ్లు లాంటి వాటిని మనం ఆహారంగా తీసుకోవచ్చు.

**వీడియో క్యాప్షన్,అంగారకుడిపై ఈ తలుపు రహస్యం ఏంటి?**

మనకు అవసరమైన విటమిన్లు ఈ, ఏ, బీ12 లాంటి వాటిని పారిశ్రామికంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. అయితే, విటమిన్ కే లేదా డీ లను పొందడం కొంచెం కష్టమే. ప్రస్తుతం విటమిన్ డీలను గొర్రె జుట్టు నుంచి పొందే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు పోషకాలను పువ్వులు, ఆకులు, చెట్లలోని భిన్న భాగాల నుంచి పొందొచ్చు. ఉదాహరణకు "పైన్ నీడిల్ టీ" మొక్కలను తీసుకోండి. వీటి నుంచి నారింజ పళ్ల కంటే ఎక్కువ మొత్తంలో విటమిన్ సీ దొరుకుతుంది. అలానే "నెటెల్ టీ"లో విటమిన్ ఏ, సీ, కే లభిస్తాయి. డండెలియన్ టీ నుంచి పొటాషియం లభిస్తుంది.

అణు దాడులపై అధ్యయనానికి సిద్ధంచేసిన కంప్యూటర్ మోడల్స్‌తో గ్రహ శకల దాడుల పరిస్థితులను అంచనా వేయొచ్చు. ముఖ్యంగా భూమధ్య రేఖ వద్ద సగటు కంటే 40 శాతం తక్కువగా సూర్యరశ్మి వచ్చే అవకాశముందని, అందే ధ్రువాల దగ్గర అయితే, ఇది ఐదు శాతానికి పడిపోతుందని అంచనాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులను తట్టుకొని బీట్‌రూట్‌లు మనుగడ సాగించగలవు. మరోవైపు క్యారెట్, క్యాబేజీ, బంగాళా దుంపలు, కొన్ని రకాల బీన్స్‌ను కూడా కొన్నిచోట్ల పండించుకునే అవకాశం ఉండొచ్చు. బంగాళా దుంపలు, గోదుమ, బార్లీ, వరి, మొక్కజొన్న, సోయా లాంటి పంటలను మాత్రం ఉష్ణమండల ప్రాంతాల్లో పండించేందుకు ప్రయత్నించొచ్చు. అక్కడే మనకు కర్ర పెండలం, పాలకూర లాంటివి కూడా పండించుకోవచ్చు. దీని కోసం మనం పెద్ద గ్రీన్‌హౌస్‌లను నిర్మించాల్సి ఉంటుంది. కర్రలు, పాలిమర్ ఫిల్మ్, గులకరాళ్లతో వీటిని నిర్మించుకోవచ్చు.నేడు నదులు, చెరువుల్లో పెద్దయెత్తున నాచు కనిపిస్తుంటుంది. అయితే, దీన్నే మనం విపత్తుల సమయంలో అవకాశంగా మలచుకోవాలి. ముఖ్యంగా క్లోరెల్లా, నానోక్లోరోప్సిస్, ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు అమ్లాలను వీటి నుంచి మనం పొందొచ్చు. పైగా ఇవి ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. చిక్సల్యూబ్ గ్రహశకలం ఢీకొట్టిన తర్వాత అక్కడ ఫైటోప్లాంక్టన్లు మళ్లీ త్వరగానే వచ్చినట్లు ఒక పరిశోధన పత్రం వెల్లడించింది.

ముఖ్యంగా మూతపడిన స్విమ్మింగ్ పూల్స్, ట్యాంకులు, చెరువులు, నదుల్లో మనం నాచు మొక్కలను పెంచుకోవచ్చు. వీటి ద్వారా మనకు అవసరమైన పోషకాలను పొందే వీలుంటుంది. వ్యవసాయ భూముల నుంచి వచ్చే నీటిలోని ఎరువుల వల్ల నాచు పెరుగుతుందని అందరికీ తెలిసిందే. అయితే, వేలకొద్దీ నాచుల్లో కొన్ని మనుషులు, జంతువులకు హానిచేస్తాయి. అయితే, భవిష్యత్‌లో వీటిని మన అవసరానికి తగినట్లుగా ఉపయోగించుకొనే విధానాలు మనకు అందుబాటులోకి రావొచ్చు.

మరోవైపు పెట్రోలియం, నాచురల్ గ్యాస్, సీవో2, మొక్కల్లోని తినడానికి ఉపయోగపడని భాగాల నుంచి మనం కృత్రిమ ప్రోటీన్లు, గ్లూకోజ్, కొవ్వులను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఈ మూడు మనకు కావాల్సిన మైక్రోన్యూట్రియంట్లు. గత ఏడాది సీవో2 నుంచి గ్లూకోజ్ ఉత్పత్తి చేయగలిగే విధానాన్ని అభివృద్ధి చేసిన ముగ్గురు పరిశోధకులకు నాసా అవార్డులు అందించింది. అంతరిక్ష ప్రయోగాల్లో ఈ విధానాలు తోడ్పడే అవకాశముంది.

**వీడియో క్యాప్షన్,బ్లాక్ హెూల్ నుంచి వచ్చే శబ్దం ఎలా ఉందో విన్నారా?**

యుద్ధాలు, ఆర్థిక సంక్షోభం లాంటి సమయాల్లో ప్రజలకు అత్యవసరమైన సేవలవైపు మన వనరులను మళ్లిస్తారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికాలో 66 శాతం ఆటోమొబైల్స్ కేవలం విమానాల ఉత్పత్తిపైనే దృష్టిసారించాయి. 2020లో కోవిడ్-19 వ్యాప్తి మొదలైనప్పుడు కూడా చాలా సంస్థలు ఇలానే వైద్యపరమైన ఉత్పత్తులు తయారుచేయడంపై దృష్టిసారించాయి.

ఇలానే బ్రిటన్‌లోని చాలా బయోఫ్యూయల్ రిఫైనరీలు, పేపర్ మిల్స్‌లను మనం ఆహారంగా తీసుకునే షుగర్లను బయోమాస్ నుంచి ఉత్పత్తి చేయించడంపై దృష్టి సారించేలా చేయొచ్చు. ఈ పనికి పేపర్ మిల్స్ సరిగ్గా సరిపోతాయని ఒక పరిశోధన పత్రం ఇటీవల వెల్లడించింది. హైడ్రోకార్బన్లను వ్యాక్స్‌లు, జీర్ణం కాగలిగే కొవ్వులుగా మనం మార్చుకోవచ్చు. ఇలా చేయడం ఇదేమీ తొలిసారి కాదు. 1910లో రసాయన శాస్త్రవేత్త ఆర్థర్‌ఓ ఇమాహుసేన్ "పారాఫిన్ అయోడేషన్" పద్ధతిలో బొగ్గు నుంచి బటర్‌ను ఉత్పత్తి చేశారు. ముఖ్యంగా జర్మనీలో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరగడంతో ఆయన ఈ విధానాన్ని ఆవిష్కరించారు. చైనాలోని చాంగ్‌కింగ్‌లో ఒక కొత్త కర్మాగారం కూడా బ్యాక్టీరియా నుంచి 20,000 టన్నుల ప్రోటీన్‌ను ఉత్పత్తి చేయగలిగింది. ఈ ప్రోటీన్ ఉత్పత్తికి కేవలం మీథేన్, ఆక్సిజన్, నైట్రోజన్ ఉంటే చాలు. దీన్ని మనం చేపలకు ఆహారంగా పెట్టొచ్చు. దీనిలో కొన్ని మార్పులు చేయడం ద్వారా మనుషులు కూడా ఆహారంగా తీసుకోవచ్చు.

బహుశా ఇది అంత రుచికరంగా అనిపించకపోవచ్చు. కానీ, మనుగడ సాగించేందుకు ఇది సరిపోతుంది. ఇలానే బ్రెడ్, బీర్, కిమ్చి, టెంపే, సోయా సాస్, వైన్, చీస్, సిట్రిక్ ఆమ్లం, ఇథనాల్, పెన్సిలిన్లను కూడా మనం ఉత్పత్తి చేసుకోవచ్చు.


**సముద్రంలో ఏం జరుగుతుంది?**

గ్రహశకలం దాడి తర్వాత, సముద్రంలో ఏం అవుతుందో అంచనా వేయడం కాస్త కష్టమే. అయితే, ఆమ్ల స్థాయిలు పెరగడం, ఆహారపు గొలుసులు కుప్పకూలడం లాంటివి జరగొచ్చు. ప్రస్తుతం మనకు సముద్రాల నుంచి వచ్చే క్యాలరీలు 2 శాతం కంటే తక్కువే ఉన్నాయి. అయితే, నౌకల్లో 22 శాతం మాత్రమే చేపల వేటకు ఉపయోగిస్తున్నారు. అవసరమైనప్పుడు యుద్ధ విమాన నౌకలు, కంటైనర్ షిప్‌లు, టగ్ బోట్లు, యాచెట్‌లు కూడా చేపల వేటకు ఉపయోగించొచ్చు.సూర్యరశ్మి తక్కువగా ఉన్నప్పటికీ సముద్రపు నాచు ఉత్పత్తి అవుతుంది. అలానే వకామే, కెల్ప్, ఎమీ-సునోమటా లాంటి నాచులు కూడా మనకు పోషకాలు అందించగలవు. ఆల్చిప్ప ల నుంచి మనకు ఐరన్ అందుతుంది. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా ప్రాంతాల ప్రజలు ఐరన్ లోపంతో బాధపడుతున్నారు. ఆ ఆల్చిప్పలను భిన్న వాతావరణ పరిస్థితుల్లో పెంచుకోవచ్చు. వీటికి వ్యాధుల ముప్పు కూడా తక్కువగా ఉంటుంది. మరోవైపు శార్డైన్, ఆంకోవీస్ లాంటి చేపల నుంచి విటమిన్ డీ అందుతుంది. ఇవి వేగంగా తమ సంఖ్యను కూడా పెంచుకోగలవు. భిన్న వాతావరణ పరిస్థితులను తట్టుకొని సముద్ర జీవుల వ్యవస్థలు మనుగడ సాగించగలవనే విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి.

**భూమిపై ఇలా..**

ఇటీవల భూమివైపుగా కదులుతున్న గ్రహ శకలం డైమోర్ఫస్‌ను నాసా దిశ మార్చేలా చేసింది. మళ్లీ చెక్సల్యూబ్ పరిమాణంలోని గ్రహ శకలం భూమిని ఢీకొట్టే అవకాశం 0.000001 శాతమేనని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. అయితే, అలాంటి విపత్కర పరిస్థితులకు మనం సిద్ధం కావాల్సిన పనిలేదని అనుకోకూడదు.ఇక్కడ గ్రహశకలాలు మాత్రమే మనకు పొంచివున్న ముప్పుగా పరిగణించకూడదు. వాతావరణ మార్పులు, బయో-టెర్రర్, సూక్ష్మ జీవులు, సూపర్ వోల్కనోలు ఇలా చాలా ముప్పులు మనల్ని వెంటాడుతున్నాయి.భవిష్యత్‌లో మనం వ్యవసాయం చేసే విధానాలు పూర్తిగా మారిపోవచ్చు. ఇక్కడ కేవలం గ్రహ శకలం ఢీకొనడం అనే పరిణామాన్ని ఉదాహరణగా తీసుకొని పరిస్థితులు ఎలా మారొచ్చో వివరించాను. భవిష్యత్తులో వచ్చే ఎలాంటి పరిస్థితులకైనా మనం సిద్ధంగా ఉండాలి.

# నిద్రలో ఉపద్రవం కాళ్లూచేతులు పట్టేస్తున్నాయా?



నిద్రలో తలెత్తే శారీరక సమస్యల్లో చేతులు, కాళ్ల మొద్దుబారినట్టు అనిపించడం చాలామందికి అనుభవమే. తాత్కాలికమే అయినప్పటికీ, తరచుగా జరుగుతుంటే మాత్రం దీన్ని సీరియస్‌గానే తీసుకోవాలి. చేతులు, కాళ్ల మొద్దుబారినప్పుడు జలదరింపుగా, పొడుస్తున్నట్టుగా, మంటగా ఉంటుంది. దీంతో నిద్రకు ఆటంకం కలుగుతుంది. నరాల మీద ఒత్తిడి కారణంగా, రక్త సరఫరాలో ఆటంకం వల్ల, ఇతర అనారోగ్య సమస్యల కారణంగా ఇలా జరగవచ్చు.సాధారణంగా ఒకే భంగిమలో ఎక్కువసేపు నిద్రించడం, మధుమేహం, విటమిన్లు లోపించడం, నాడీ వ్యవస్థకు సంబంధించిన సమస్యలు లాంటివి చేతులు, కాళ్లు మొద్దుబారడానికి ముఖ్య కారణాలు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను అవగాహన చేసుకుందాం. తప్పుడు నిద్రా భంగిమ ఒకే భంగిమలో ఎక్కువసేపు నిద్రపోతే నరాల మీద, రక్త సరఫరా మీద ఒత్తిడి పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్లు మొద్దుబారేలా చేస్తుంది.తల కింద చేతులు పెట్టుకుని పడుకుంటే చేతులకు రక్త సరఫరాలో ఆటంకం కలుగుతుంది.కాళ్లను మడిచి పడుకున్నా, ఏదైనా బరువైన వస్తువు మీద పెట్టుకుని పడుకున్నా సిరల మీద ఒత్తిడి పెరుగుతుంది.దిండు, పరుపు సరిగ్గా లేకపోయినా కూడా మెడ, వెన్ను మీద ప్రభావం పడుతుంది. ఇది కూడా చేతులు, కాళ్లు మొద్దుబారడానికి దారితీస్తుంది. దిండు, పరుపు మరీ మెత్తగా కానీ, మరీ గట్టిగా కానీ ఉండకూడదు. తరచుగా నిద్ర భంగిమను మారుస్తూ ఉండాలి.

**నాడులు కుంచించుకుపోవడం..** నాడుల మీద ఒత్తిడి కూడా వాటి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగిస్తుంది. దాంతో తిమ్మిరిగా, మొద్దుబారినట్టుగా అనిపిస్తుంది.కార్పల్ టన్నెల్ సిండ్రోం: మణికట్టు నాడులపై ఒత్తిడి పడినప్పుడు ఈ పరిస్థితి తలెత్తుతుంది. దీంతో చేతివేళ్లు మొద్దుబారిపోతాయి.సయాటిక్ నర్వ్ కంప్రెషన్: వెన్నుపాములో ఉండే సయాటిక్ నాడిపై ఒత్తిడి పడినప్పుడు ఈ సమస్య వస్తుంది. దీంతో కాళ్లు మొద్దుబారుతాయి.అల్నర్ నర్వ్ కంప్రెషన్: మోచేతి నాడుల్లో ఒత్తిడి వల్ల చేతులు తిమ్మిరెక్కుతాయి.ఎక్కువ సమయంపాటు ఒకే దగ్గర కూర్చోవడం, ఒకే భంగిమలో పడుకోవడం చేయకూడదు. శరీరంపై ఒత్తిడి పడకుండా తేలికపాటి వ్యాయామాలు చేస్తూ ఉండాలి. సమస్య తగ్గకపోతే మాత్రం వైద్యుణ్ని సంప్రదించాలి.

**రక్త సరఫరాలో ఆటంకం..** శరీరంలో ఏదైనా భాగానికి రక్తం తగినంతగా సరఫరా కాకపోయినా, సంబంధిత అవయవం మొద్దుబారినట్టుగా అనిపిస్తుంది. దీనికి కారణాలు..

ఒకే భంగిమలో ఎక్కువసేపు కూర్చోవడం.

అధిక రక్తపోటు, డయాబెటిస్ లాంటి వ్యాధులు. అతిగా ధూమపానం, మద్యపానం. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం, రక్తనాళాలు కుంచించుకుపోవడం కూడా చేతులు, కాళ్లు మొద్దుబారడానికి కారణమవుతాయి.రక్త సరఫరా మెరుగుపడటానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. నీళ్లు ఎక్కువగా తాగాలి. సమతులాహారం తీసుకోవాలి. ధూమపానం, మద్యపానం వదిలిపెట్టాలి.

**విటమిన్లు, పోషక లోపాలు..** శరీరంలో కొన్ని అత్యావశ్యక పోషకాలు లోపించినా కూడా చేతులు, కాళ్లు మొద్దుబారే సమస్య వస్తుంది. ముఖ్యంగా, విటమిన్ బి12, బి6, మెగ్నీషియం లోపాలు నాడుల పనితీరును ప్రభావితం చేస్తాయి. ఈ లోపం అలాగే కొనసాగితే నాడీ వ్యవస్థ బలహీనంగా మారుతుంది. ఇది చేతులు, కాళ్లలో మొద్దుబారే సమస్యను పెంచుతుంది. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గింజలు, పాల పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. అవసరం అనుకుంటే డాక్టర్ల సూచన మేరకు విటమిన్ బి12, మెగ్నీషియం సప్లిమెంట్లు తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు, జంక్‌ఫుడ్ మోతాదుకు మించి తినడమూ మానుకోవాలి.

## ఢిల్లీ, బిహార్, యుపిలో భూకంపం

ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. నిద్రలోంచి ఉలిక్కిపడి లేచి.. రోడ్లపైకి వెళ్లిపోయారు. అయితే ఈ భూకంపం 5 కిలోమీటర్ల లోతులో సంభవించింది. ఢిల్లీ సమీపంలోనే భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ప్రస్తుతానికి, ఈ భూకంపం వల్ల ఎటువంటి నష్టం అయితే జరగలేదు. అయినా భూ ప్రకంపనలు తీవ్రంగా కనిపించడంతో ఢిల్లీ పోలీసులు అత్యవసర హెల్ప్‌లైన్ 112ను ఏర్పాటు చేశారు.

ఈ విషయాన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భూకంపం నేపథ్యంలో ఎవరికి ఎలాంటి సాయం కావాలన్నా హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు. జనవరి 23న, చైనాలోని జిన్జియాంగ్ ప్రాంతంలో 80 కిలోమీటర్ల లోతులో 7.2 తీవ్రతతో భూకంపం సంభవించిన తరువాత ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో శక్తివంతమైన ప్రకంపనలు సంభవించాయి. అంతకుముందు, జనవరి 11న, ఆఫ్ఘనిస్తాన్‌లో 6.1 తీవ్రతతో కూడిన భూకంపం కారణంగా ఢిల్లీ, ఎన్‌సిఆర్‌లలో తేలికపాటి ప్రకంపనలు సంభవించాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ భూకంప జోనేషన్ మ్యాప్ ప్రకారం, ఢిల్లీ భూకంప జోన్ 4 పరిధిలోకి వస్తుంది, దీని వలన భూకంపాలకు ఎక్కువ అవకాశం ఉంది.

## కులగణన సర్వేలో పాల్గొనండి: మంత్రి పొన్నం

జరగాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం స్పష్టం చేశారు.కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగిందని, తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపిడిఒ కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని పొన్నం సూచించారు. ఆన్లైన్ లో నమోదు చేసుకునే వారు కులగణన కోసం ఇక్కడ క్లిక్ చేయాలని సూచించారు, కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొని అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలన్నారు. ఎక్కడెక్కడ కుల సర్వేలో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి ఏర్పాట్లు చేయండి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులైన వారు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీ చేయాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు డిజైన్లను పరిశీలించారు. కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన వారితో పాటు తమ రేషన్ కార్డులో కొత్తగా సభ్యులను చేర్చేందుకు కూడా దరఖాస్తు చేసుకున్న వారు ఉన్నారు. ఈ విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది?: కవిత

**హైదరాబాద్:** బీసీ కులగణన అంశం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణ కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కలపై జరుగుతున్న చర్చను పక్కదోవ పట్టించడానికి... మోదీ బీసీనా? కాదా? అనే చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని విమర్శించారు. రాహుల్ గాంధీది ఏ మతమంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ చర్చను కొనసాగించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది? అని కవిత అన్నారు. బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అని చెప్పారు. పక్కా లెక్కలతో అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లు పెట్టాలని... దాన్ని కేంద్రంలో బీజేపీ ఆమోదించాలని అన్నారు. ఇది చేయకుండా మోదీ కులం గురించి, రాహుల్ మతం గురించి మాట్లాడుకుంటున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలను మోసం చేయవద్దని హెచ్చరించారు. వంకర టింకర మాటలు మాట్లాడుతూ ప్రజలను రేవంత్ రెడ్డి ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు. 14 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తోందని అన్నారు. ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే... కేసీఆర్ ను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో, తన శక్తియుక్తులతో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళతారని అన్నారు.

## ఉపమాక వెంకన్న ఆలయాభివృద్ధికి సహకరించాలి : హెూంమంత్రి అనిత

టీటీడీకి అప్పగించినా.. ఇప్పటి వరకు అభివృద్ధికి నిధులు కేటాయించలేదని చైర్మన్ దృష్టికి హెూంమంత్రి తీసుకెళ్లారు. హెూంమంత్రి విజ్ఞప్తిపై టీటీడీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఉపమాక ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని హెూంమంత్రి అనిత మీడియా సమావేశంలో తెలిపారు.'పాయకరావుపేట నియోజకవర్గంలోని ఉపమాక వెంకన్న ఆలయాన్ని 2017లో టీటీడీకి అప్పగించాం. ఆలయ అభివృద్ధికి నాడు సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించారు. కానీ గత ప్రభుత్వ హయాంలో ఆలయం అభివృద్ధికి నోచుకోలేదు. ఆలయ అభివృద్ధికి సహకరించమని టీటీడీ చైర్మన్‌ను కోరాం. వెంటనే స్పందించిన చైర్మన్.. టీటీ డీచీఫ్ ఇంజినీర్‌ను పిలిపించి అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సిద్ధం చేయమని ఆదేశించారు. ఆగమశాస్త్రం మేరకు ఆలయంపై నుంచి విమానాలు వెళ్లకూడదు. తరుచుగా విమానాలు వెళ్లడంపై విచారణ జరిపిస్తున్నాం. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం' అని హెూంమంత్రి అనిత తెలిపారు.

## ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటన... రైల్వే శాఖ కీలక నిర్ణయం

**ఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీలో రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లేందుకు ప్రయాణికులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో జరిగిన తొక్కిసలాటలో పదుల సంఖ్యలో మృతి చెందారు. రైలు వద్ద, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.రైల్వే స్టేషన్‌లలో రద్దీని నియంత్రించే ఉద్దేశంలో భాగంగా ప్రత్యేక హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ సిద్ధమైనట్లుగా సమాచారం. దేశవ్యాప్తంగా అత్యధిక రద్దీ కలిగి ఉండే 60 రైల్వే స్టేషన్‌లలో శాశ్వత హెూల్డింగ్ ప్రాంతాలను నిర్మించాలని కేంద్ర రైల్వే శాఖ నిర్ణయించినట్లుగా సమాచారం. రైల్వే స్టేషన్‌లలో రద్దీ నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం కృత్రిమ మేథ (ఏఐ)ని వినియోగించుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. ఈ మేరకు స్థానిక అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ప్రయాణికులు హెూల్డింగ్ ప్రాంతాల వద్దకు వెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకోసం గుర్తులు, ఆయా హెూల్డింగ్ ప్రాంతాలకు వెళ్లడానికి ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయనున్నారు.

## త్రివేణి సంగంలో నారా లోకేష్ దంపతుల పుణ్యస్నానం ..

నిజంగా ఆశీర్వదించబడ్డాం అని లోకేశ్ సెల్ఫీని ట్వీట్ చేశారు. అలాగే సాయంత్రం 3.40 గంటలకు వారణాసికి కాశీ విశ్వేశ్వర ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు విశాలాక్షి దేవాలయాన్ని సందర్శిస్తారు. ఈ ఆలయం సందర్శన అనంతరం సాయంత్రం 5.25 గంటలకు వారణాసి నుంచి విజయవాడకు తిరుగు పయణమవుతారు

## కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి: మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్....





**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.** సోమ వారం బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ జన్మదినం సందర్భంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో గల బిఆర్ఎస్ భవన్(వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం) లో మొక్కలు నాటారు అనంతరం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దన్నారం గ్రామం యజ్ఞ ఫౌండేషన్ లో కె సి ఆర్ గారి పుట్టినరోజు కేక్ కట్ చేసి అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని విద్యార్థులకు అన్నదానం చేశారు... ఈ కార్య క్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అశోక్ అనంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుక





**సత్యమేవ జయతే/హత్నూర:**బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన వేడుకల ను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ చౌరస్తా వద్ద అంబేద్కర్ తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కెసిఆర్ పదేళ్ల పాలల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామినిగా నిలిచిందన్నారు, అన్ని వర్గాలను ఏకం చేసి 14 ఏళ్ళ పాటు ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కూడా అదే అకుంటిత దీక్షతో పాలన అందించారన్నారు. తెలంగాణ సమాజం కెసిఆర్ ను ఎప్పుడు మరిచిపోలేదని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అద్వకేట్ రమేష్ నాయక్ ను పరామర్శించిన వికారాబాద్ మాజీ ఎంఎల్ఏ మెతుకు ఆనంద్.
సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్. మున్సిపాలిటీ పరిధిలోని అనంతగిరిపల్లి గ్రామం లక్ష్మీ నగర్ తండా కి చెందిన అద్వకేట్ రమేష్ నాయక్ ఇటీవల అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో ఉండి చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు సోమవార%శీ% వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ మరియు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అశోక్ ప్రభాకర్ రెడ్డి గోపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత కేసీఆర్






### కెసిఆర్ యే సీఎం కావాలని కోరుతున్న ప్రజలు

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి

### మెదక్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సత్యమేవ జయతే:మెదక్** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జన్మించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ మళ్ళీ సీఎం అవుతారని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2001 లో చావు నోట్లో తల పెట్టి ఓటరిగా ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో నిలిచి పోతుందని తెలిపారు. అన్ని వర్గాలను ఏకం చేసి 14 ఏళ్ళ పాటు ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కూడా అదే అకుంటిత దీక్షతో పాలన అందించారన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనను చూస్తున్న ప్రజలు కాంగ్రెస్ పాలన పై విసుగెత్తారని అన్నారు. మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని, ప్రజారంజక పాలన కావాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవంతో పాటు అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, అకిరెడ్డి కృష్ణా రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, విశ్వం, అంజా గౌడ్, కిష్టయ్య, లింగా రెడ్డి, శ్రీనివాస్, జయ రాజు, సాప సాయులు, జూబెర్ తో పాటు పలువురు నేతలు, నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్స్ పరిశీలించిన ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి

**సత్యమేవ జయతే/హత్నూర:** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ లను సంగారెడ్డి ఆర్ డీ ఓ రవీందర్ రెడ్డి సోమవారం హత్నూర లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట పట్టభద్రులు ఉపాధ్యాయుల ఓటరు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను అధికారుల పనితీరును పరిశీలించారు. కార్యాలయంలో ప్రతి ఒక్క విభాగం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి జవాబుదారీ విధంగానూ ఉండాలని ఉద్యోగులను సూచించారు. భూ సమస్యలు విద్యార్థుల ఆదాయ ,కులధృవీకరణ, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్స్ జారీ ఫ్రక్రియాలో ఎలాంటి అలసత్యం వహించరాదని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు పరీక్షలు దగ్గర పడటంతో



పదో తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం రిజల్ట్ వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మండలంలో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రం దత్తాక్షల క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అక్రమ మట్టిపై వస్తున్న ఆరోపణలను తహశీల్దార్ ఫర్విన్ షేక్ ను అడిగి తెలుసుకున్నారు.




పర్మిషన్ లేకుండా నల్ల మట్టి రవాణా చేస్తే కేసులు కట్టండని తహశీల్దార్ ను ఆదేశించారు ఆయన వెంట తహశీల్దార్ ఫర్విన్ షేక్, డిప్యూటీ తహసిల్దార్ దావూద్ అహ్మద్, ఆర్ఐ శ్రీనివాస్,కార్యాల సిబ్బంది ఉన్నారు,

## ప్రజా సంక్షేమ పథకాల సాధకుడు కేసీఆర్.

### -అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం.

**సత్యమేవ జయతే: మెదక్ ఫిబ్రవరి 17** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం 17, ఫిబ్రవరి తెలంగాణ పర్వదినాన్ని పురస్కరించుకుని రుస్తుంఆర్ట్ గ్యాలరీ లో తెలంగాణ జాతిపిత కేసీఆర్ క్యాన్వాస్ చిత్రాన్ని ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం నేడు ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ. కేసీఆర్ పుట్టుకే తెలంగాణ రాష్ట్ర సంచలన చరిత్ర. అనచబడ్డ భూమిలోనే ఉప్పెనలా ఎగిసిపడ్డ తెలంగాణ రాష్ట్ర సాధన ఉధ్యమ అధినేత తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ రాష్ట్ర జాతిపితగా సుస్థిర పాలన కొనసాగినది. నిరుద్యోగ సమస్యలను



ఉద్యోగ విమర్శలను అధిగమిస్తూ ఐకమత్యం తో ప్రజాసంక్షేమ పథకాలను అమలుచేస్తూ రైతు బిడ్డగా, రైతు బంధువుగా,రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్, శిశుసంరక్షా కేసీఆర్ కిట్టు, కంటివేలుగు, నీటి ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం గావిస్తూ పాడిపంటలతోహా బంగారు తెలంగాణకు బాటలువేస్తూ జాతీయ రాజకీయాల్లో అవినీతిపై విరుచుకపడుతూ మంచివైపు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ కు హ్యూమానిటి పెయింటర్ రుస్తుం కలర్ఫుల్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం నైరూప్యచిత్రకారుడు నహీంరుస్తుంహా అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం,సాధిక్ మహ్మద్, ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పై మల్లన్న స్వామి దీవెనలు ఉండాలి..





### ..జాతర మహెూత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం:

### మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్..

**సత్యమేవ జయతే/హత్నూర:**మల్లన్న స్వామి దీవెనలు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పన్యాల గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహెూత్సవంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,తో కలిసి ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు,. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రే కృష్ణ,మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఎం. ఏ.హకీమ్,ఆంజనేయులు, మణిదీప్ ,పెద్దగొల్ల మల్లేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, జాతర నిర్వాహకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం

### కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

**సత్యమేవ జయతే/హత్నూర:**ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




హత్నూర మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు 7 లక్షల 5 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామని అన్నారు, ఎవరైనా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉన్నవారికి ఆర్థిక వెనుకబడిన వారికి ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందే విధంగా కృషి చేస్తానని అన్నారు, ప్రజల కష్టాలను తీర్చేందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసే దిశగా కృషి చేస్తామన్నారు,, ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం,ఏ, హకీమ్ , మణిదీప్, కర్రే కృష్ణ, సాదిక్, ప్రసాద్, ఆంజనేయులు, వెంకటేశం, ప్రభు లింగం తదితరులు ఉన్నారు,

సత్యమేవ జయతే



# ఏడవసారి రక్తదానం చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్

## అభినందనలు తెలిపిన నగాల్గిద్ద మండల ప్రజలు.




**సత్యమేవ జయతే నగల్గిద్ద** నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు యొక్క జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది.

ఈ రక్తదాన శిబిరంలో నాగల్ గిద్ద మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ రక్తదానం చేయడం జరిగింది.

ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ రక్తదానం చేయడం ఇది ఏడవసారి. ఆపద్బాంధవునిగా నిలిచాడూ నాగల్ గిద్ద మండల ప్రజలు, ఎస్గి గ్రామ ప్రజలు అభినందించారు.

ఈ రక్తదాన శిబిరంలో ప్రజా ప్రతినిధులు,నాయకులు,అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినారు.

ఈ కార్యక్రమంలో ఉత్తమ రక్త దాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్, దామర్ గిద్ద గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలీస్ పటేల్ శ్రీధర్ పటేల్,సూర్య ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నా బీఆర్ఎస్ నాయకులు



**సత్యమేవ జయతే – పెద్దపల్లి** సోమవారం నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బొల్లం భూమేష్ గారి ఆధ్వర్యంలో 101 మొక్కలు నాటి కల్వకుంట్ల చంద్రశేకర్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఈ సందర్భంగా ఉష గారు మాట్లాడుతూ తెలంగాణను ఏర్పాటు చేసింది కేసీఆర్ గారు ఒక్క నాడు కేసీఆర్ గారే నేడు కేసీఆర్ గారే రాబోయే తరానికి కూడా కేసీఆర్ గారే ఎందుకంటే తెలంగాణ లో టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి పార్లమెంటులో సైతం కొట్లాడి మాకు తెలంగాణను తీసుకు రావడం జరిగింది

నేడు కాంగ్రెస్ పీడిత పాలనలో రైతన్నలను దుర్మార్గంగా వారి చేతికి గొలుసులు వేసి జైల్లో పెడుతున్నటువంటి రాజ్యం మన కాంగ్రెస్ పాలనలలో చూసినం అట్లాంటి రాజ్యంలోనుండి మల్ల మనల్ని బ్రతికించేది ఎవరు అంటే మల్ల మన కేసీఆర్ గారే రానున్నతరానికి ఈ తెలంగాణను బంగారు తెలంగాణగా చేద్దామ

అని హృదయం నిండా తెలంగాణను పెట్టుకున్నటువంటి గొప్ప నాయకుడు మన కేసీఆర్ సార్ అలాంటి కెసిఆర్ గారి వల్లనే ఈ తెలంగాణ బంగారు మయం అవుతుంది కాబట్టి నేడు కేసీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా 101 మొక్కలు నాటుతున్నాము ఈ మొక్క విత్తనం నుండి మొక్క చెట్టయిన తర్వాత భూమిలో నుండి పాతుకపోయి ఉంటుంది కేసిఆర్ గారి ఆనవాళ్లు చెరిపేస్తం చెరిపేస్తామంటూ విర్రవీగుతున్న కాంగ్రెస్ నాయకులకు ఈ విధంగా చెప్పేదేంటంటే ఆయన ఆనవాళ్లు కాదు కదా మేము పెట్టిన మొక్కను కూడా పీకలేరంటు చెప్పడం జరిగిందిఈ కార్యక్రమంలో ఓదెల మండలం జెడ్పిటీసి గంట రాములు యాదవ్, మాజీ మర్కెట్ డైరెక్టర్ సలేవేన రాములు, మాజీ ఎంపీటీసీ కాల్వల రవి, చిన్న కాల్వల ఎంపిటిసి గుర్రం సంపత్ , మాజీ వార్డ్ మేంబర్ కాల్వల గోపాల్, మాజీ వార్డ్ మెంబర్, కాల్వల శ్రీనివాస్, కాల్వల రవి , భూమేష్, దొడ్డి అశోక్, భీరం రవి, చిట్ట వెని వినిత్,పల్లె రాకేష్ రవి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కంద్ర ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్ కు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ

**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : స్వాతంత్రం వచ్చిన నాటినుంచి 14 మంది ప్రధానులు 65 ఏళ్లలో 56 లక్షల కోట్లు అప్పు చేస్తే.. 2014 నుంచి 2024 వరకు కేవలం పదేళ్లలోనే రూ.125 లక్షల కోట్ల అప్పు చేసిన బీజేపీ ప్రభుత్వానికి అప్పులపై మాట్లాడే నైతిక హక్కే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణను బలవంతంగా ఆంధ్రలో కలిపిన నాడు కూడా తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రమేనని కేటీఆర్ స్పష్టంచేశారు. 2014లో తెలంగాణ ఏర్పడిన సమయంలోనూ రాష్ట్రానికి దాదాపు 70 వేల కోట్ల వరకు అప్పు ఉన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. అలాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలన తరువాత కూడా తెలంగాణను మిగులు బడ్జెట్ రాష్ట్రంగానే కాంగ్రెస్ కు అప్పజెప్పామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అసలు అప్పులను, మిగులు బడ్జెట్ తో ముడిపెట్టడం సమంజసం కాదన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుగా తెచ్చిన ప్రతి పైసాను పెట్టుబడిగా మార్చి తెలంగాణ నేలపై విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చిన విషయాన్ని యావత్ దేశం చూసిందని గుర్తు చేశారు

# ఘనంగా తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు




**సత్యమేవ జయతె – పెంట్లవెల్లి**పెంట్లవెల్లి : పెంట్లవెల్లి మండలం కేంద్రంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను పెంట్లవెల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఘనంగా జరిగినయి.ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండలం నాయకులు మాట్లాడుతూ.ఎవడు ఎన్ని మాటలు మాట్లాడిన తెలంగాణ రాష్ట్రము కోసం మీరు పడిన కష్టం, మీరు చేసిన త్యాగం మేము ఏనాటికి మరువము తెలంగాణ జాతి మరువలేమున్నారుఅన్ని రాష్టాలకు ముఖ్యమంత్రులు వస్తుఉంటారు, పోతుంటారు కానీ మీరు మాకు రాష్టనే తెచ్చిన నాయకులు తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా మీ పాలనతో ప్రజల గుండెలో గుడ్డికట్టుకున్నారు అన్నారు.

కారణజన్ముడుగా... చిరస్మరణీయుడుగా, ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే మహనీయుడుగా ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలి అని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు కురుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, ఎంపీపీ,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాలుగోన్నారు పెంట్లవెల్లి బిఆర్ఎస్ పార్టీ –మండలం కమిటీ.

# ఫైవ్ స్టార్ ప్రైవేట్ ఫైనాన్స్ లో అరాచకాల పై చలో కలెక్టర్ మరియు ఎస్పీ గార్కి పిర్యాదు




**సత్యమేవ జయతే – తిరుపతి** తిరపతి : ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలైన బజాజ్. మహేంద్ర ముఖ్యంగా ఫైవ్ స్టార్. లలో రుణాల పొందిన రుణగ్రహిస్తులపై ఆ సంస్థల వారు చేస్తున్న అరాచకాల అక్రమాలపై బాధితులతో ఈరోజు చలో కలెక్టరేట్ మరియు %ఫ్రా% కార్యాలయం కు ఎపి ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది కానీ ఈరోజు తిరుపతి పట్టణానికి మహారాష్ట్ర. గోవా. ఆంధ్రప్రదేశ్. ముఖ్యమంత్రిలు పర్యటన ఉండటం వల్ల ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం రోజు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు పరచడం జరిగింది అదేవిధంగా జిల్లా కలెక్టర్ గారు వీఐపీల కార్యక్రమాలు ఉండటం వల్ల కార్యక్రమంలో అందుబాటులో ఉండరని సమాచారం తెలియడంతో ఈరోజు నిర్వహించవలసిన చలో కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయం నందు ఫిర్యాదు కార్యక్రమాన్ని రద్దు పరుస్తున్నట్లు ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య కార్యాలయం నందు విలేకరులకు తెలియజేశారు మరల ఈ కార్యక్రమం ఈనెల 24వ తేదీన నిర్వహించడం జరుగుతుందని అందువలన ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలైన. బజాజ్ .మహేంద్ర ముఖ్యంగా ఫైవ్ స్టార్. సంస్థలతో అరాచకాలు అవమానాలు ఎదుర్కొంటున్న బాధితులు అందరూ పాల్గొని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ చేస్తున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు పాల్గొన్నారు.

# సేవకు మారుపేరు వాసవి క్లబ్



**సత్యమేవ జయతే** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు లో 16/02/2024 నాడు జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్స్ సమావేశం లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ వారి చేతుల మీదుగా 2025 సంవత్సరంనకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ నియామక పత్రాన్ని కటకం శ్రీనివాస్ తీసుకోవడం జరిగింది ఇతని యొక్క వాసవి క్లబ్ లో ప్రస్థానం 2016లో ప్రారంభం కావడం జరిగింది మొదట పట్టణ ఉపాధ్యక్షులు గా 2018 లో సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు గా 2019 లో జోన్ చేర్మెన్ గా 2020 మరియు 2021లో రిజియన్ చేర్మెన్ గా 2022 మరియు 2023 లో జిల్లా సంయుక్త కార్యదర్శి గా 2024 లో ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గా 2025 లో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గా విధులు నిర్వహించడం జరిగింది ముఖ్యంగా 2018 సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు గా ఉన్న సమయం లో పట్టణం లో ఆర్యవైశ్యులు ఎవరు అయినా చనిపోతే వారి అంత్యక్రియలు అయినా వెంటనే అతని సొంతం ఖర్చులతో వారి ఇంటికి భోజనాలు పంపించడం జరిగింది అలాగే ఇప్పటి వరకు కూడా అదే అనవయితీ కొనసాగుతున్నది ఇది కూడా తోపాజి అనంత కిషన్ గారు వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ద్వారా చనిపోయిన అప్పుడు ఎవరు అయినా మిత్రులు బంధువులు సమయంలో రాకపోతే వారి గురించి చనిపోయిన వారికి సంతాప సభ ఏర్పాటు చేస్తుంటారు ఆ సభ లో అతని మాటలకూ ఆకర్షతునడై చనిపోయిన కుటుంబం కు భోజనాలు పంపించడం ప్రారంభించడం జరిగింది తరువాత దాతల సహాయం తో ఈరోజు వరకు కూడా భోజనాలు పంపించడం జరుగుతుంది వాసవి క్లబ్ లో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ బీద విద్యార్థులకు పుస్తకాలు మరియు నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుంది పేద వారికి ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం మరియు మహిళాలకు ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుంది వాసవి క్లబ్ లో నేను చేరడానికి మా గురువు చందా శ్రీధర్ గారు కారణం వారికి మరియు వాసవి క్లబ్ సభ్యులు అందరికి రుణపడి ఉంటాను అని మరియు అన్ని సేవా కార్యక్రమం లో పాల్గొని క్లబ్ పేరు ప్రతిష్టలు నిలబెడుతానని తెలియజేయుచున్నాను

# వికారాబాద్ జిల్లా పెద్దెముల్ లో భారీగా

## పట్టుబడ్డ నకిలీ పత్తి విత్తనాలు ఒకరి అరెస్ట్ ..





**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న వ్యక్తిని వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

నిందితుడి నుండి 10 లక్షల విలువైన 550 కిలోల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు,

టాస్క్ పోర్స్ పోలీసులు, పెద్దముల్ పోలీసులు వ్యవసాయ అధికారులతో కలసి సంయుక్తంగా దాడులు నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకొని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారుకర్ణాటక కు చెందిన వసంత్ రావు పత్తి సీజన్ రాకముందే రైతులకు విత్తనాలను విక్రయిస్తున్నడని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు.

# సజీవ దహనం అయిన మేకలు

### కన్నీరుమున్నీరు అవుతున్న కుటుంబ సభ్యులు





**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి** అందోల్ మండలం నాధులపూర్ గ్రామం లో అర్ధరాత్రి 2:00 గంటల సమయంలో ఒక్కసారి గా మాటలు చెలరేగి గుడిసె దగ్ధం అయి పదిహేను మేకలు సజీవదహనం అయినాయి. నాధుల పూర్ గ్రామానికి కవెల్లి రమేష్ తండ్రి మల్లయ్య కూలినాలి చేసుకుంటూ మేకలు మేపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.మేకలను పెంచి అమ్ముతూ తన కుటుంబం పోషించుకుంటున్నాడు. నిన్న అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు మేకల కోటం (గుడిసె) కు నిప్పు పెట్టడం వలన పదిహేను మేకలు సజీవ దహనం అయ్యాయి.మంటలు ఏర్పాటనికి ప్రయత్నం చేసినా లాభం లేకుండా పోయింది. మేకలు సజీవదహనం కావడం తో వీటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు పైనే ఉంటుందని వారి కుటుంబం సభ్యులు తెలిపారు. జీవన ధరమైన మేకలు చనిపోవడం తో వారి కుటుంబం కన్నీరు మున్నీరు పెట్టుకోవడంతో అక్కడ విషాదఛాయలు అలుముకున్నాయి. గుడిసె దగ్ధం చేసిన దుండగులను పోలీసులు పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం తరుపున సాయం చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఓ మానవాళి మేలుకో...ఒక్కసారి ఆలోచించూ...!

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17, సత్యమేవ జయతే ప్రతినిధి:-** ఈ సృష్టి పంచభూతాలతో సృష్టించబడింది. ఎవరు నమ్మినా నమ్మకపోయినా ఇదే నిజం, అక్షర సత్యం...అవి:- నింగి, నేల,నీరు, నిప్పు, వాయువు.ఇవి లేకుండా ఈ సృష్టి, సృష్టిలోని ప్రకృతికి మరియు ప్రానికోటికి మనుగడలేదు. వీటికి ఏ కులము, మతము,వర్ణము,వర్గము, ప్రాంతము అనే తేడా లేదు. తన మన అనే తారతమ్య బేధములేదు. అంతా సమానమే. ఈ సృష్టిలోని ప్రకృతికి, ప్రతి ప్రాణికోటికి వాటి శక్తిని సమానంగా పంచుతాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈ ప్రకృతి, ప్రాణికోటీ మరియు ఈ సృష్టి మొత్తం ఆ పంచభూతాలతోనే సృష్టించబడింది.

ఈ సృష్టిలోని ప్రకృతికీ,ప్రతి ప్రాణికోటికి ప్రాణం పోసి బ్రతుకునిచ్చే శాశ్వతమైన ఈ పంచభూతాలకు లేని తారతమ్యాలు, అశాశ్వతమైన ఈ మనవ జాతికి ఎందుకు...?
పుట్టుకతో ఎలాంటి కుల,మతాలు వెంటబెట్టుకొని రాలేని మనిషి ... పుట్టినాక ఎందుకు ఈ కుల,మతాల కుంపటి...?
వర్ణ,వర్గ,ప్రాంతాల భేదాలు ...?

దేవుళ్ళు ...

ప్రతి కులానికి, మతానికి, ప్రాంతానికి, వర్ణానికి, వర్గానికి వివిధ రకాల దేవుళ్లు...
ఈ సృష్టిలోని ప్రాణులను గుర్తించేందుకు మనం కొన్ని జాతులుగా విభజించుకున్నాము...
అవి :- మానవజాతి, జంతుజాతి, వృక్షజాతి, పక్షి జాతి, సరిస్రూపాల జాతి, క్రిమి కీటక జాతి, ఇలా మొదలగునవి.
వీటిలోని ఏ ఒక్క జాతికీ లేని కుల,మత, ప్రాంత, వర్ణ,వర్గ బేధాలు ఒక్క మన మానవజాతికి మాత్రమే ఎందుకు..?
ఇవి మనం మన బ్రతుకుతెరువులో భాగంగా మనం చేసే పనులను,వృత్తులను బట్టి ఏర్పర్చుకున్నవి మాత్రమే. కాబట్టి వాటికి మనం అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఏంటీ..?
మనం బ్రతకడం కోసం మనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏదో విదంగా సహాయపడుతున్నా, లేదా ఉపయోగపడుతున్న ఈ సృష్టిలోని పంచభూతాలతో పాటు ఈ ప్రకృతిని, ప్రాణికోటిని మనం ప్రార్థించడంలో, పూజించడంలో ఎలాంటి తప్పులేదు.అది మనం వాటికి ఇచ్చే గౌరవం, కృతజ్ఞత.అది మన ధర్మం. అందులోభాగంగానే దానికి మనం ఒక పేరుపెట్టుకున్నాం, దానిపేరే దేవుడు. కాబట్టి ఎవరికి నచ్చిన రూపాల్లో వారు ప్రార్థిస్తారు, మొక్కుతారు, నమ్ముతారు ఆదివాళ్ళ వ్యక్తిగతం. అంతేదప్పా మా కులం గొప్పా, మా మతం గొప్పా, మాదేవుడు గొప్పా అంటూ ఎందుకు కొట్టుకు చావడం...?
ఆ కులాలు, మతాలు మనకేమైనా ఆకలితో ఉంటే అన్నం పెడతాయా..?
చావు సమీపిస్తే రక్షిస్థాయా..?
అలాంటప్పుడు ఈ కులమతాల కుంపట్లోపడి కాలిచావడమెందుకు...?
ఏ ఆపదొచ్చినా... ఏ కష్టమొచ్చినా చివరికి ఒకే ఎరుపురంగు రక్తంతో మనుషులుగా పుట్టిన మనకు మనము మాత్రమే రక్షించుకుంటాం. మనకు మనమే సహాయపడతాం.

సృష్టి ధర్మం...

ఈ సృష్టి లోని పంచభూతాలకు,ప్రకృతికీ, ఏ ఒక్క ప్రాణికోటికి గానీ హాని చేయకుండా...
నీతిగా, నిజాయితీగా, నిస్వార్థంగా,న్యాయంగా, ధర్మంగా జీవించాలి.
ఈ విషయాలు మనకు ఎవ్వరూ చెప్పరూ నేర్పించరు... ఈ సృష్టి ధర్మం మనకు పుట్టుకతోనే సంక్రమిస్తుంది. అలా ఈ మన మానవాళి జీవించినన్నిరోజులు ఈ సమాజం, ఈ సృష్టి ఏ లోటురాకుండా స్వచ్ఛంగా, ధర్మంగా నడుస్తుంది.

కానీ అలా కాదని మనము ఈ సృష్టి ధర్మాన్ని మరచిపోయి ...
వినాశన కాలానికి విపరీత బుద్ధి అన్నట్లు...



స్వార్థ (విష) పూరిత మనస్సుతో,
వక్రబుద్ధితో,కుట్రలు,
కుతంత్రాలతో,
అవినీతి, అన్యాయాలతో,
అధర్మంగా జీవిస్తే....
ప్రకృతి ప్రళయాలు,విపత్తులు,
మతకల్లోలాలు..
వినాశనాలు తప్పవు.

మీ.... భాన్స్వాడ. వెంకటేష్.
సమాజ సేవకుడు. జర్నలిస్ట్.

## మంబోజి పల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు.





**సత్యమేవ జయతే:మెదక్** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం మెదక్ మండలం మంబోజిపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్వి జిల్లా నాయకులు గంజి నవీన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతో కల్సి కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ రావు పిలుపుమేరకు వృక్షార్చనలో కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటారు. గ్రామంలో గల గవర్నమెంట్ స్కూల్ లో విద్యార్థులకు కెసిఆర్ జన్మదినం సందర్భంగా నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాను ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ,జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు- బాసు శ్యామల,హనుమంతు నాయుడు



**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్**
జోగులాంబ గద్వాల్ : రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని,ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని బాసు హనుమంతు నాయుడు అన్నారు..సోమవారం గద్వాల పట్టణంలోని వారి స్వగృహం నందు కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని బాసు శ్యామల,హనుమంతు నాయుడు ప్రారంభించారు....అనంతరం,పార్టీ నాయకులతో కలిసి,కేక్ కట్ చేసి, కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు....ం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కెసిఆర్ గారి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు...ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా,గర్భిణులు,ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు.రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ప్రతి రక్తపు బొట్టు విలువైనదని,ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చన్నారు.కెసిఆర్ జన్మదినోత్సవం పురస్కరించుకొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు....
ఈ కార్యక్రమంలో వివిధ మండల, గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు .....

## ఘనంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు...

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లను పంపిణీ చేసి,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ,జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు - బాసు శ్యామల,హనుమంతు నాయుడు



**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్** జోగులాంబ గద్వాల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గదర్శకుడు రాష్ట్ర అభివృద్ధికి అంకితమైన నాయకుడు గులాబీ దళపతి తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదిన పురస్కరించుకొని బాసు హనుమంతు నాయుడు గారు ఓ అపూర్వమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు...సామాజిక సేవగా పత్రికగా,ఆయన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బెడ్లను పంపిణీ చేశారు .... అనంతరం, ఆసుపత్రి ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు....
– ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ గారు చేసిన కృషిని గుండెల్లో పెట్టుకున్న ప్రతి కార్యకర్త,అభిమాన్ని,ప్రజానీకం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించాలీ అని అన్నారు..ఈ సేవా కార్యక్రమం కేసీఆర్ గారి ప్రజాస్వామ్యం దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ,సమాచారం మంచి మార్పుకు మార్గదర్శకంగా నిలుస్తోంది అని వారు పేర్కొన్నారు...
ఈ కార్యక్రమంలో వివిధ మండల,గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు......

## మీరు ఫ్లెక్సీని చించొచ్చు.. కానీ కేసీఆర్‌ను ప్రజల గుండెల్లో నుంచి వేరు చేయలేరు.. కాంగ్రెస్ నాయకులకు సబితా ఇంద్రారెడ్డి వార్నింగ్

**సత్యమేవ జయతే హైదరాబాద్** హైదరాబాద్ : కేసీఆర్‌కు భగవంతుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని సబితా ఇంద్రారెడ్డి ప్రార్థించారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ బొమ్మ కనిపిస్తేనే భయం వేస్తోందని ఎద్దేవా చేశారు.
కేసీఆర్ ఫ్లెక్సీలు, బ్యానర్లను మీరు చించేయొచ్చు కానీ.. ప్రజల గుండెల్లో నుంచి మాత్రం కేసీఆర్‌ను తొలగించలేరని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే గ్రౌండ్‌లో, చందన చెరువు కట్టపై ఆమె మొక్కలు నాటారు. అనంతరం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌కు భగవంతుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ బొమ్మ కనిపిస్తేనే భయం వేస్తోందని




ఎద్దేవా చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గత పదేండ్లలో ఏ నాయకుల ఫ్లెక్సీలను తాము చింపేయలేదని స్పష్టం చేశారు.
తెలంగాణ ఉద్యమ నేతను రాష్ట్రంలో జీవించే హక్కు లేదని విమర్శించారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చిల్లర మల్లర రాజకీయాలకు పాల్పడుతుందని ఆమె మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన ప్రజలకు అందించిన ఘనత ఆయనదే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలను ఒకతాటిపై తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేశ్ గౌడ్, దీప్‌లాల్ చౌహాన్, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి, రామిడి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఖేడ్ శ్రీకృష్ణ మందిరంలో పూజలు నిర్వహించిన నాయకులు



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన వేడుకలు జరుపుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోపాల్, నాయకులు సమీ తదితరులు ఉన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ మండల పరిధిలోని కాంజీపూర్ తాండకు చెందిన కీర్తిశేషులు రాములు నాయక్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనీ ఆదివారం ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి వారితోపాటు శంకర్ నాయక్,కిషన్ నాయక్,సంగ్రామ్ నాయక్, శంకర్ చౌహాన్ తదితర నాయకులు పాల్గొన్నారు

## త్వరలో తెలంగాణ మంత్రివర్గ విస్తరణ



**సత్యమేవజయతేతెలంగాణ**త్వరలో తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు ఎమ్మెల్సీ లకు చోటు కల్పించాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. సిఎం రేవంత్ రెడ్డి తాజా ఢిల్లీ పర్యటనలో ఈ విషయంపై చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఖాళీగా ఉన్న 6 మంత్రి పదవుల్లో 4 ఎమ్మెల్యేలకు, 2 ఎమ్మెల్సీలకు కేటాయించనున్నట్లు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. సీఎం రేవంత్ కు అత్యంత నమ్మకమైన వరంగల్ నేతకు, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మరో నేతకు ఈ అవకాశం దక్కొచ్చని విశ్వసనీయ సమాచారం.

# ఖేడ్ ఏరియా ఆస్పత్రిలో ఘనంగా రక్తదాన శిబిరం





**సత్యమేవజయతే నారాయణఖేడ్** తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించడము జరిగింది అని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 11వ సారి బిరాదర్ శివశంకర్ రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో వృక్షఅర్చన కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. అనంతరం పేషెంట్లకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నరసిం హారెడ్డి, మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, నాగలిగిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి, ఖేడ్ మండల పార్టీ ఉపధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, జిల్లా నాయకులను చింతల గీతారెడ్డి, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్లు వెంకటేశం, రాజు, సల్మాన్, మాజీ ఉప




సర్పంచ్ సిద్దు, నాయకులు ఉబెద్, లక్ష్మణ్ నాయక్, సర్దార్ నాయక్, అశోక్ రెడ్డి, ఆబ్బు పటేల్, చింటు నరేష్, బంగారు రాజు, సాయియాదవ్, శివశంకర్, రాములు, సంతోష్, సమీ, జ్ఞానేశ్వర్, మచ్చేందర్, మల్లేశం, రమేష్, ఇమ్రాన్, నర్సింలు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రెడ్డీస్ కార్మిక సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఈ సత్యనారాయణ ఘన విజయం..



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 సత్యమేవ జయతే ప్రతినిధి :-** బాచుపల్లి లోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ పరిశ్రమలో సోమవారం నిర్వహించిన కార్మిక యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో%లూ%-4122 సంఘం తరఫున పోటీచేసిన ఈ సత్యనారాయణ 167 ఓట్ల భారీ మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు పై ఘన విజయం సాధించారు. మొత్తం 243ఓట్లు కాగా 177 ఓట్లు మాత్రం పోల్ అయ్యాయి. ఇందులో%లూ%-4122 యూనియన్ నుండి ఈ. సత్యనారాయణ. %లూ%-110 యూనియన్ నుండి మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు పోటీపడ్డారు. గెలుపొందిన ఇ. సత్యనారాయణకు 172 ఓట్లు లభించాయి. ఆయన ప్రత్యర్థి ఎంపీ రఘునందన్ రావుకు కేవలం ఐదు ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో ఈ సత్యనారాయణ గెలుపొందినట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కార్మిక శాఖ అధికారులు ఫలితాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో గెలుపొందిన ఈ సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు నాపై అత్యంత నమ్మకంతో భారీ మెజారిటీని ఇచ్చి గెలిపించారని అన్నారు. కార్మికుల న్యాయమైన కోరికలను నెరవేరేటట్టు యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు మెరుగైన జీతభత్యాలు అందేటట్టుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మల్లేశం ప్రధాన కార్యదర్శి సుభాష్ రాజు నాగరాజు రామ్మోహన్ బలరాం రాజు రమేష్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. సత్యనారాయణ గెలుపుని పురస్కరించుకొని కార్మికులు పెద్ద ఎత్తున హర్షద్వారాలు చేస్తూ తమ సంతోషాన్ని తోటి కార్మికులతో పంచుకున్నారు.



**వికారాబాద్ జిల్లా: సత్యమేవ జయతే.వికారాబాద్ టౌన్** సంత్ సేవాలాల్ మహారాజ్ ఇచ్చిన బోధనలు, ఆచరణలను పాటిస్తూ సమాజ సేవకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.... సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... సమాజంలో సంచార జాతులుగా ఉండే బంజారాలను చైతన్యపరచడంలో సేవాలాల్ కీలక పాత్ర పోషించారన్నారు. జంతు బలి నిషేధాన్ని ప్రచారం చేసిన గొప్ప అహింసావాదని గోవు యొక్క ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడే దిశగా కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఎండబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్, లీడ్ బ్యాక్ మేనేజర్ యాదగిరితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహా కుంభమేళాలో మంటలు.. 30 రోజుల్లో ఏడోసారి అగ్నిప్రమాదం..



నిమిషాల వ్యవధిలోనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో రంగంలోకి దిగారు. ముందుగా అక్కడ్నుంచి జనాలను క్షేమంగా తరలించారు. అయితే అప్పటికి అయోధ్య ధామ్‌లోని లవకుష్ ఆశ్రమం పూర్తిగా కాలి బూడిదైపోయింది. సాయంత్రం 5.45 గంటలకు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని చెబుతున్నారు. ఫైర్ సిబ్బంది వచ్చే లోగా, అప్పటికి రెండు టెంట్లు కాలిపోయాయి. మంటల కారణంగా అక్కడ ముందుగానే ఉంచిన భద్రతా సిబ్బందికి అవసరమైన వస్తువులు కూడా కాలిపోయాయి.

%ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో మరోసారి అగ్నిప్రమాదం భయాందోళనలు సృష్టించింది. మహాకుంభ్ ప్రాంతంలోని పలు చోట్ల మంటలు చెలరేగాయి. సెక్టార్ 18, 19 మధ్య ఉన్న అనేక మండపాలు అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకున్నాయి. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని చెబుతున్నారు. మంటలను పూర్తిగా అదుపు చేశామని పరిపాలన వర్గాలు చెబుతున్నాయి. కల్పవాసీలు ఖాళీ చేసిన కొన్ని పాత గుడారాలలో మంటలు చెలరేగాయి. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిసింది. పూర్తి వివరాల్లోకి వెళితే..

సమాచారం ప్రకారం, మహా కుంభమేళా సందర్భంగా సెక్టార్ 19లోని మోరి మార్గ్‌లో మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో రంగంలోకి దిగారు. ముందుగా అక్కడ్నుంచి జనాలను క్షేమంగా తరలించారు. అయితే అప్పటికి అయోధ్య ధామ్‌లోని లవకుష్ ఆశ్రమం పూర్తిగా కాలి బూడిదైపోయింది. సాయంత్రం 5.45 గంటలకు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని చెబుతున్నారు. ఫైర్ సిబ్బంది వచ్చే లోగా, అప్పటికి రెండు టెంట్లు కాలిపోయాయి. మంటల కారణంగా అక్కడ ముందుగానే ఉంచిన భద్రతా సిబ్బందికి అవసరమైన వస్తువులు కూడా కాలిపోయాయి.

ఈ సంఘటన తర్వాత, సెక్టార్ 18లోని హరిశ్చంద్ర మార్గ్‌లో ఉన్న గణేష్ ధామ్ ఉజ్జయిని ఆశ్రమం బాబా త్రిలోచన్ దాస్ ఖాళీగా ఉన్న టెంట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. కానీ అప్పటికే రెండు టెంట్లు కాలిపోయాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే పోలీస్ క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగిందని చీఫ్ ఫైర్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్ శర్మ తెలిపారు. సాధువు శిబిరంలో అగ్నిప్రమాదానికి కారణం తెలియరాలేదని చెప్పారు. జరిగిన ప్రమాదంలో ఆస్తినష్టం మినహా ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

%-% 2025 జనవరి 19న మొదటిసారి అగ్నిప్రమాదం జరిగింది. గీతా ప్రెస్ క్యాంప్ అగ్నిప్రమాదానికి గురైంది. జరిగిన అగ్నిప్రమాదంలో 150కు పైగా కుటుంబాలు ప్రభావితమయ్యాయి.

%-% 2025 జనవరి 30న ఛత్నాగ్ ఘాట్ వద్ద టెంట్ సిటీలో మంటలు చెలరేగి, దాదాపు పది టెంట్లు దగ్ధమయ్యాయి.

%-% 2025 ఫిబ్రవరి 7వ తేదీన శంకరాచార్య మార్గ్ లోని సెక్టార్ 18లో మంటలు చెలరేగాయి.

%-% 2025 ఫిబ్రవరి13 తేదీన కూడా మహాకుంభమేళా ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది.

%-% 2025 ఫిబ్రవరి 15న సెక్టార్ 18లో అగ్నిప్రమాదం జరిగింది. అదృష్టవశాత్తూ ఆయా ప్రమాదాల్లో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు.

%-% 2025 ఫిబ్రవరి 17న, సెక్టార్ 8లో రెండు చోట్ల మంటలు చెలరేగాయి. సెక్టార్ 18లోని బజరంగ్‌దాస్ మార్గ్‌లో అగ్నిప్రమాదం జరిగింది.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు



**సత్యమేవ జయతే నగల్గిద్ద.** గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసి, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి మరియు ఆ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# బిసి సిఎం కాంగ్రెస్‌కే సాధ్యం

**భవిష్యత్ రాజకీయాలన్నీ బిసిల చుట్టే తిరుగుతాయి బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చే దమ్ము కేంద్రమంత్రి బండి సంజయ్‌కి ఉందా? దేశవ్యాప్తంగా కులగణన జరపాలని మోడీని అడిగే సత్తా బిజెపి నేతలకు ఉందా? బిసిలు ఏకతాటిపైకి రావాలి : పిసిసి సారథి మహేశ్‌గౌడ్**



హైదరాబాద్ : రానున్న రోజుల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని, ప్రస్తుతానికి రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి గా కొనసాగుతారని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. బిసిలకు రా జ్యాధికారం ఇవ్వాలని రాహుల్ గాంధీ ధృడ సంకల్పంతో ఉన్నారని అందులో భాగంగా ఏదో ఒకరో జు బిసిల నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి వస్తార ని, ఒక బిసి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయడం కేవ లం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అన్ని ఎన్నికలు బిసిల చుట్టూ తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. రానున్న కేబినెట్ విస్తరణలో బిసిలకు అ ధిక ప్రాధాన్యత ఉంటుందని ఆయన వెల్లడించా రు. గాంధీభవన్‌లో ఏఐసిసి ఓబిసి విభాగం అధ్యక్షుడు అజయ్ సింగ్ తో కలిసి సోమవారం పిసిసి అధ్యక్షుడు మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నందునే కులగణన చేపట్టామని బిజెపి నేతలకు చిత్తశుద్ధి ఉంటే బిల్లును పార్లమెంటులో ఆమోదించేలా చూడాలని ఆయన సూచించారు. తాము తీసుకువస్తున్న బిసి రిజర్వేషన్ బిల్లును ప్రధాని మోడీని ఒప్పించి 9వ షెడ్యూల్ లో పెట్టేలా చూడాలని ఈ సందర్భంగా బండి సంజయ్‌కు పిసిసి అధ్యక్షుడు సవాల్ విసిరారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేలా మోడీతో మాట్లాడాలంటూ బిజెపి నేతలకు ఆయన సూచించారు.

42 శాతం రిజర్వేషన్ల చట్టబద్దత కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి బిల్లును శాసనసభలో ప్రవేశపెడతామన్నారు. ఆ బిల్లును శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టడమే కాకుండా పార్టీలకు అతీతంగా నాయకులను తీసుకొని మోడీని కలుస్తామని ఆయన తెలిపారు. ఆ బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చడం కోసం ప్రధాని మోడీని ఒప్పించే దమ్ముందా బండి సంజయ్‌కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన నిర్వహించాలని మోడీని అడిగే సత్తా ఉందా వారికి ఉందా అని ఆయన అన్నారు. కుల గణనతోనే బిసిలకు కొత్త అధ్యాయం మొదలయ్యిందన్నారు. బిసిల్లో ఐక్యత లోపించిందని, బిసిలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్ బిసిలదేనని ఆయన పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బిసి నాయకుడిని సిఎం చేయగలరా? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు కులగణన సర్వే నిర్వహించామన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ తన ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిందని ఆయన తెలిపారు. బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌ను తొలగిస్తే పార్టీలకు అతీతంగా స్పందించామన్నారు. కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టిన చరిత్ర కెసిఆర్ కుటుంబానిదని ఆయన పేర్కొన్నారు. బిసిల గురించి మాటలే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు. కాంగ్రెస్ శ్రేణులు సోషల్ మీడియాపై ఫోకస్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ వ్యవస్థల మీద ఆర్ఎస్ఎస్ దాడి: అజయ్ సింగ్ యాదవ్

జాతీయ ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కులగణన చేపట్టినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కులగణన దేశానికి దిశా నిర్దేశం అవుతుందన్నారు. ఇది గేమ్ చేంజర్‌గా మారుతుందన్నారు. ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నమ్మదని, అందుకే జాతీయ జెండాను అవమానించారని ఆయన ఆరోపించారు. వారు న్యాయ వ్యవస్థల మీద దాడి చేస్తున్నారన్నారు. ఈడిని జార□ండ్ సిఎం మీద ప్రయోగించి జైలుకు పంపారన్నారు. తప్పుడు కేసులతో ఈడీ, సిబిఐలను కేంద్రం ప్రతిపక్షం మీద ప్రయోగిస్తుందన్నారు. బ్యాన్ ఈవిఎం అనే నూతన నినాదం కాంగ్రెస్ తీసుకువస్తుందన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. 40 శాతం సంపద ఉన్నత వర్గాల వద్దే%ూ.%తెలంగాణ ప్రభుత్వం కుల సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య వివరాలు సేకరించిందన్నారు. ఏ రంగాల్లోని ఉన్నత స్థానాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 90శాతం మంది హైకోర్టు న్యాయవాదులు కూడా ఉన్నత కులాల వారే ఉన్నారన్నారు. క్రిమిలేయర్ నిబంధన రూ. 8 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకు పెంచాలన్నారు. 40 శాతం సంపద ఉన్నత వర్గాల దగ్గరే ఉందన్నారు. 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ నిబంధన ను ఈడబ్ల్యూఎస్‌లో 10శాతంతో అతిక్రమించారని ఆయన ఆరోపించారు. అన్ని కులాలు, మతాలను గౌరవించే కాంగ్రెస్‌పై ముస్లిం పార్టీ అని ముద్ర వేస్తున్నారన్నారు.

# వికారాబాద్ లో శివశక్తి ట్రెండర్.ను ప్రారంభించిన స్పీకర్....



**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.** వికారాబాద్ మునిసిపల్ పరిధిలో ఉన్న. కొత్తగడి రోడ్డు లో శివశక్తి ట్రె%శీ% డర్ ను ప్రారంభించారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి షాప్ యజమాని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సత్యమేవ జయతే



## వివాహ వేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతే మనూర్**మనూర్ మండల పరిధిలోని ఎల్గోయి గ్రామ నివాసి ఆప్తులు భీమ్రే శంకర్రావు కుమారుని వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు అశోక్ పాటిల్,ఈశ్వరప్ప,మారుతి రెడ్డి, బాబూరావు,చందర్ రావు, శివాజీ పాటిల్, మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

## ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ నమూనాలో తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణం



**సత్యమేవజయతే తెలంగాణ**త్వరో రూ.2583 కోట్లతో  తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణం.100 ఎకరాల్లో 10 బ్లాకులతో నూతన భవనం ఏర్పాటుకానున్నది. దీన్ని ప్రాంగణంలో ఒకేసారి 2,800 కార్లు నిలిపేలా పార్కింగ్ సదుపాయం ఉండనున్నది.

## ముస్లిం ఉద్యోగులకు శుభవార్త



ముస్లిం ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులు తమ పని వేళల కంటే గంట ముందే ఇళ్లకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. తమ మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. మార్చి 2 నుంచి మార్చి 31 వరకు ఈ వెసులుబాటు ఉంటుంది. ముస్లిం ఉద్యోగులు తమ విధుల నుండి సా.4 గంటలకే తమ ఇళ్లకు వెళ్లేలా అనుమతి కల్పించారు. ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న ముస్లిం ఉద్యోగులు, టీచర్లు, కాంట్రాక్ట్ వర్కర్లు, ప్రభుత్వ రంగం సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్పొరేషన్‌లలో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని సిఎస్ పేర్కొన్నారు.

## అగ్గికి బూడిదైన లక్నవరం అడవులు



ములుగు జిల్లా, గోవిందరావుపేట మండలంలో అతిముఖ్యమైన పర్యాటక కేంద్రంగా ఎప్పుడూ పర్యాటకులతో సందడిగా ఉండే లక్నవరం చెరువు ఒకటి ముఖ్యమైనది. పచ్చని దట్టమైన అడవులు, గుట్టల మధ్య పర్యాటకులను ఆకర్షించే విధంగా నీళ్లతో ఉండే లక్నవరం చెరువు ఉన్న ప్రాంతంలో నిప్పు అంటుకొని మసిగా మారిపోయి అందవిహీనంగా కనబడుతూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతోంది. చెరువు చుట్టూ ఉన్న గుట్టలకు మూడు రోజుల నుండి నిప్పు అంటుకొని 70 శాతం తగలబడ్డాక అధికారులు అప్రమత్తమై నిప్పులను చల్లార్చుతున్నారు. అటవీ ప్రాంతం ఇంతలా తగలబడేదాకా అధికారులు ఏమి చేస్తున్నారనేది పర్యాటకుల మదిలో మెదులుతున్న ప్రశ్న.లక్నవరం అలుగు నుండి తూముల వరకు సుమారు 70 శాతం దాకా నిప్పు అంటుకొని తగలబడిపోతూ ఉంటే నిన్న మొన్నటి నుండి మంటలు ఆర్పుతున్నామని ఫారెస్టు అధికారులు చెబుతున్నారు. పచ్చని అటవీ ప్రాంతం అగ్నికి ఆహుతి కావడం మానవాతీతమ తప్పిదమా లేక ప్రకృతి వైపరీత్యమో తెలియదు. కానీ కాలిపోయిన అడవిని చూస్తుంటే హృదయం ద్రవించిపోతోందని పలువురు పర్యాటకులు వాపోతున్నారు. అడివి తగలబడి పోవడానికి గల కారణాలు తెలుసుకొని తగిన పటిష్ట చర్యలు చేపట్టి మళ్లీ ఇలాంటి దురదృష్టకరన ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను పర్యాటకులు కోరుతున్నారు.

# ఒకే వేదికపై ముగ్గురు ముఖ్యమంత్రులు.. ఆధ్యాత్మిక నగరంలో అతిపెద్ద అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనం..



ఒకే వేదికపై ముగ్గురు ముఖ్యమంత్రులు.. ఆధ్యాత్మిక నగరంలో అతిపెద్ద అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనం..

దక్షిణ భారతదేశంలో తొలిసారిగా జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ కు ఆతిథ్యం ఇచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద సావంత్ హాజరైన సమ్మేళనం మూడు రోజుల పాటు జరగనుంది. ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కాగా ఆలయాలపై చర్చలు, ప్రదర్శనలు, వర్క్ షాపులు జరుగుతున్నాయి. దాదాపు 57 దేశాల్లోని 1600 దేవాలయాలను ఒకే వేదికకు అనుసంధానం చేస్తూ ఏర్పాట్లు చేశారు.%తిరుపతి అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనానికి వేదికైంది. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ కు ఆతిథ్యం ఇచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద సావంత్ హాజరైన సమ్మేళనం మూడు రోజుల పాటు జరగనుంది. ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కాగా ఆలయాలపై చర్చలు, ప్రదర్శనలు, వర్క్ షాపులు జరుగుతున్నాయి. దాదాపు 57 దేశాల్లోని 1600 దేవాలయాలను ఒకే వేదికకు అనుసంధానం చేస్తూ ఏర్పాట్లు చేశారు.

టెంపుల్ సిటీ లో జరుగుతున్న అతి పెద్ద ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ లో పలు అంశాలపై చర్చ జరగనుంది. ఆలయాల స్థిరత్వం, పునరుత్పాదక శక్తి, ఆలయ పాలన, ఆలయాల ఆర్థిక వ్యవస్థ, స్మార్ట్ టెంపుల్ సొల్యూషన్స్ వంటి అంశాలపై చర్చా గోష్ఠి జరగనుంది. వందకు పైగా ఆలయాలకు చెందిన ప్రతినిధులు, ట్రస్టీలు, వర్చువల్ గా మరో 1600 కు పైనా పాల్గొనేలా ఏర్పాట్లు జరిగాయి. కన్వెన్షన్ ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన ఆలయాల ప్రతినిధులు, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వీఐపీల భద్రత కు పెద్ద పీట వేసిన అధికార యంత్రాంగం పటిష్ట బందోబస్తు నిర్వహిస్తోంది. ఇక మూడు రోజుల పాటు జరిగే కన్వేషన్ పలు కీలక నిర్ణయాలను తీసుకోనుంది. ఆలయాల పరిరక్షణ, పాలన వ్యవహారాలు, ఆలయ ఆర్థిక వ్యవస్థ, అమలు చేస్తున్న విధానాలపై వర్క్ షాప్ లో ప్రధాన చర్చ జరగనుంది.

సరైన సమయంలో సరైన ప్రధాని మోదీ : సీఎం చంద్రబాబు

ఈ పచ్చి పండు డయాబెటిస్ రోగులకు అమృతం.. డ్రైఫ్రూట్స్ కంటే ఆరోగ్యం

తిరుపతి జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ ను ప్రారంభించిన ఏపీ సీఎం చంద్రబాబు కీలక ఉపన్యాసం చేశారు. 55 కోట్లమంది కుంభమేళలో పవిత్రమైన స్నానాలు ఆచరించారన్నారు చంద్రబాబు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు అభివృద్ధికి సూచికలన్నారు. ఈ ఎక్స్ పో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందన్నారు. టెక్నాలజీ వినియోగంలో మనం మరింత ముందు కెళ్లాలని సూచించారు. ప్రతి ఇంట్లో ఒక ఏ ఐ నిపుణుడు తయారు అవుతున్నాడని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఆధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారన్నారు. కోట్లమంది భక్తులు విరాళాలు ఇస్తున్నారన్నారు. విద్య, వైద్యం సహా ఇతర సేవ కార్యక్రమాల కోసం ఆ డబ్బును ఖర్చు చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి, టెంపుల్ సర్క్యూట్ లను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. అర్చకులకు వేతనాలను పెంచామన్నారు. ఆలయాలలో దూప, దీప, నైవేద్యాలకు ఇచ్చే నగదును పెంచామన్నారు. దేశానికి సరైనా సమయంలో సరైనా ప్రధానిగా మోదీ ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు.

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్..

ఇక ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ లో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సనాతన ధర్మాన్ని, సంస్కృతి కాపాడటానికి మోదీ ఒక యజ్ఞం చేస్తున్నారని ప్రశంసించారు. 50 కోట్లమంది పైగా మహా కుంభమేళలో పవిత్ర పుణ్యస్నానం ఆచరించారన్నారని చెప్పారు. ప్రయోగ్ రాజ్ లో మహా కుంభమేళ సాగుతుంటే టెంపుల్ సిటీ తిరుపతిలో ఆలయాల పరిరక్షణ కుంభమేళ సాగుతోందన్నారు. దక్షిణ భారతదేశంలో వేల సంవత్సరాల క్రితమే క్రేన్ లు, భారీ యంత్రాలు లేకపోయినా పెద్ద పెద్ద ఆలయాలను దేశంలో నిర్మించారన్నారు. ఆలయాలు పూజ మందిరాలు కాదని సామాజిక పరివర్తన కేంద్రాలు కూడా అన్నారు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్.

సనాతన ధర్మం ఆచరించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం- గోవా సీఎం ప్రమోద్ సావంత్.

ఇక ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ లో ముఖ్య అతిథిగా గోవా సిఎం ప్రమోద్ సావంత్ హాజరయ్యారు. సంస్కృతి, భాష, వేషం వేరైనా మనందరం ఒక్కటేన్నారు గోవా సీఎం. మన సంస్కృతి దేవాలయాల సంస్కృతి అన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించడం అందరి కర్తవ్యమన్నారు. రామ మందిర నిర్మాణం ప్రతి హిందువుకు ఆకాంక్ష అని అలాంటి ఆకాంక్ష మోదీ నేరవేర్చారన్నారు. హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి ఇలాంటి సదస్సు ఉపయోగకర మన్నారు గోవా సీఎం ప్రమోద్ సావంత్.

# అయ్యో దేవుడా.! ఇదేం కర్మరా.. బర్డ్ ఫ్లూతో మరో 4 వేలకుపైగా కోళ్లు మృతి..



తూర్పుగోదావరి జిల్లా గోకవరంలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతుంది. స్థానిక గంగాలమ్మ తల్లి ఆలయ సమీపంలోని పెద్ద కాలువ వద్ద ఉన్న కోళ్ల ఫారంలో మొత్తం కోళ్లలన్నీ చనిపోవడంతో ఇప్పుడు ఆ కోళ్ల ఫారం ఖాళీ అయింది. నిన్న మొన్నటి నుంచి కూడా చనిపోయిన కోళ్లను ఫారం ఎదుటే ఎండబెట్టిన దృశ్యాలు..%తూర్పుగోదావరి జిల్లా గోకవరంలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతుంది. స్థానిక గంగాలమ్మ తల్లి ఆలయ సమీపంలోని పెద్ద కాలువ వద్ద ఉన్న కోళ్ల ఫారంలో మొత్తం కోళ్లలన్నీ చనిపోవడంతో ఇప్పుడు ఆ కోళ్ల ఫారం ఖాళీ అయింది. నిన్న మొన్నటి నుంచి కూడా చనిపోయిన కోళ్లను ఫారం ఎదుటే ఎండబెట్టిన దృశ్యాలు.. కోళ్ల ఫారం ఎదుట కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్నాయి. గుట్టు చప్పుడు కాకుండా చనిపోయిన కోళ్లను నీళ్లు లేని ఎండిపోయిన కాలువలో గొయ్యి తీసి పూడ్చేందుకు సన్నద్ధమయ్యారు కోళ్ల ఫారం నిర్వాహకులు. ఇప్పటికే నాలుగు వేలుకు పైగా మృత్యువాత పడిన కోళ్లను గొయ్యిలో వేసినట్లు కోళ్ల ఫారం యాజమాని వెల్లడించారు. మరి కొన్నింటిని నిన్నటి నుంచి ఎండలో ఉంచారు. చనిపోయిన కోళ్లు వద్ద ఈగలుతో.. దుర్గంధం వెదజలుతోందని.. కోళ్లు ఫారం ఉన్న ప్రాంతం చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందుతున్నారు.కోళ్లు ఫారంలోని చనిపోయిన కోళ్లను అక్కడ ఉన్న చిన్న పిల్లలతో కనీసం మాస్క్ కూడా లేకుండా పాడేయిస్తున్నారు కోళ్ల ఫారం నిర్వాహకులు. ఇప్పటికే ఏలూరు జిల్లా ఒక వ్యక్తికి బర్డ్స్ ఫ్లూ వచ్చిందని భయంతో ఉంటే.. మరోపక్క కనీసం మాస్క్ లేకుండా చిన్న పిల్లలతో కోళ్లను ఎత్తిస్తున్నారు కోళ్ల ఫారం నిర్వాహకులు. బర్డ్స్ ఫ్లూ భయంతో కోళ్ల ఫారం సమీపంలో ఉన్న రైతులు చనిపోయిన కోళ్లు నుంచి వెదజలుతున్న దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. ఇది ఇలా ఉండగా గోకవరం మండల కేంద్రంలో ఉన్న అన్ని కోళ్ల ఫారంలు పరిస్థితి కూడా ఇదే తరహాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ అధికారులు పర్యవేక్షణలో కోళ్ల ఫారంపై దృష్టి చేపట్టి బర్డ్ ఫ్లూకి చెక్ పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్.. అకౌంట్లోకి రూ.15000లు ఎప్పుడంటే..?



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఒక కొత్త పథకాన్ని ప్రారంభించనుంది. ఈ పథకం పేరు తల్లికి వందనం. ఈ పథకంలో విద్యార్థులకి ఆర్థికంగా సహాయం అందించబడుతుంది. ఈ పథకం ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేయబడుతుంది. ఎన్నికల హామీ ప్రకారం సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు నాయుడు అమలు చేయాలని చెప్పారు. వీటిలో తల్లికి వందనం పథకం కూడా ఒక భాగం.ప్రస్తుతం రాష్ట్రంలో ఇప్పటికే పలు పథకాలు అమలులో ఉన్నాయి. ఆ పథకాల్లో పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలు ముఖ్యంగా ఉన్నాయి. ఈ పథకాలు ప్రజలకు మరింత సహాయం చేస్తుండగా తల్లికి వందనం పథకం కూడా ఇప్పుడు అమలు కానుంది. ఈ పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. ఈ పథకం గురించి పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకం గురించి ఒక ప్రకటన చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15000 అందిస్తాం అని చెప్పారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంట్లో స్కూల్ కి వెళ్లే పిల్లలందరికీ రూ. 15000 అందించడం జరుగుతుంది. పథకంలో భాగంగా ఎంత మంది పిల్లలు ఇంట్లో ఉన్నా వారందరికీ ఈ రూ.15000 వర్తిస్తుంది.ఈ పథకం విద్యార్థుల కోసం వారి చదువుకు సహాయం చేయడమే కాకుండా వారి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించే లక్ష్యంతో రూపొందించబడింది. విద్యార్థులు తమ చదువుకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్స్, చదువు సంబంధిత ఖర్చులకు ఉపయోగించుకునేందుకు ఈ డబ్బులు వినియోగించుకోవచ్చు.

పథకం అమలు చేసే టైమ్

ఈ పథకాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు అమలు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ విషయాన్ని తెలిపారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ పథకంపై చర్చలు జరగగా జూన్ లోగా ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు.గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఒక పథకాన్ని అమలు చేసింది. కానీ ఆ పథకం కింద ఒక విద్యార్థికి మాత్రమే ఆర్థిక సహాయం అందించబడింది. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ కొత్త తల్లికి వందనం పథకంతో విద్యార్థుల అందరికి రూ. 15000 ఇవ్వాలని నిర్ణయించింది. ఈ విధంగా ప్రతి విద్యార్థి తమ చదువుకు ఆర్థిక సహాయం పొందవచ్చు. ఈ పథకం విద్యార్థులకు మరింత సహాయం అందించడం వల్ల వారు చదువును మధ్యలో ఆపకుండా చదువుకుంటారు.

వల్ల విద్యార్థులకు ఆర్థికంగా మద్దతు ఉండటం వలన చదువు మానేసే పరిస్థితులు ఇక ఉండవు. వారి చదువు కొనసాగించేందుకు కావలసిన నిధులు అందుతాయి. ఈ విధంగా పథకం విద్యా వ్యవస్థను మెరుగుపరిచే దిశగా ఒక మార్గాన్ని చూపిస్తుంది.

# పుష్పగిరిపై వింత



జరిగిన కథ : మాళవరాజ్యం శత్రువుల వశమైంది. రాజైన ధర్మపాలుని ఇద్దరు కుమారుల్లో పెద్దవాడు అదృష్టదీపుడు. గొల్లవారి వద్ద పెరిగినా, తన తెలివితేటలతో భారతావనిలోనే గొప్ప చక్రవర్తిగా పేరు గడించాడు. తన సోదరుణ్ని, తల్లిదండ్రులను కలుసుకునే క్రమంలో.. విదర్భ యువరాణిని గాంధర్వ వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పుష్పగిరిలో ఒక బ్రాహ్మణుని కలిశాడు. "అయ్యా! మాది కౌశాంబి. నేను మాళవ ప్రభువైన ధర్మపాలుని పురోహితుణ్ని. నేటికి సరిగ్గా పద్దెనిమిదేళ్ల కింద మా రాజ్యం శత్రువుల పరమైంది. మా రాజుగారు అప్పటినుంచి బందీగానే ఉన్నారు. మేమంతా పరదేశీయుల పాలనలో నానా అగచాట్లూ పడుతున్నాం. మీరు అచ్చంగా మా రాజుగారి పోలికలోనే ఉన్నారు. మీరెవరో తెలుసుకోవచ్చా?" అని ప్రశ్నించాడు బ్రాహ్మణుడు. అదృష్టదీపుడికి తానెవరో చక్కగా బోధపడింది. కానీ, ఆ విషయాన్ని బ్రాహ్మణుడితో పంచుకోలేదు. మాళవదేశం గురించి, ధర్మపాలునికి జరిగిన అన్యాయం గురించి మరికొన్ని ప్రశ్నలడిగి తెలుసుకున్నాడు.

**ఆ తరువాత బలభద్రుణ్ని దూరంగా తీసుకుపోయి..**

"మిత్రమా! అంగడివీధిలో నావంటి వాణ్ని చూశానని చెప్పావు. ఆరోజు సన్యాసి చెప్పిన జోస్యం ప్రకారం నాకు తమ్ముడు, తల్లిదండ్రులు ఉన్నారట. ఇప్పుడీ బ్రాహ్మణుడేమో మాళవ రాజ్యాధిపతి నా తండ్రి కావచ్చని చెబుతున్నాడు. ఈ మూడూ కలిపి చూస్తే.. అవన్నీ నిజాలేనని అనిపిస్తున్నది. పద.. నువ్వు ఇందాక చూసిన కుర్రవాడెవరో కనుక్కుందాం" అంటూ ముందుకు నడిచాడు. అంతకుముందు బండిమీద బందీగా రాజభటులు తీసుకువెళ్లిన కుర్రవాని పేరు హరిదత్తుడని తెలిసింది. పుష్పగిరి ప్రభువైన రాజవాహనుడి కుమార్తె ప్రియంవద అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక పోయినందువల్ల అతనికి ఉరిశిక్ష పడింది.

"ఎలాగైనా అతణ్ని రక్షించాలి. నేనిప్పుడే పోయి రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతానని మాటిచ్చి, అతణ్ని విడిపిస్తాను".. అన్నాడు అదృష్టదీపుడు.

"మిత్రమా! తొందరపడకు. ఆ రాకుమారి అడిగే ప్రశ్నలేమిటో తెలియకుండా ముందుగానే సవాలు స్వీకరించడం ప్రమాదం" చెప్పాడు బలభద్రుడు.

"నాకేమీ పరవాలేదు. ఎలాగైనా అతను బతికితే చాలు. మిత్రగుప్తుడనేవాడు రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతాడని, రాజుగారితో మాట్లాడేంత వరకూ ఉరిశిక్షను ఆపమని భటులతో చెప్పు. సమయం లేదు. పదపద" అంటూ.. మిత్రుణ్ని వధ్యశాలకు పంపాడు అదృష్టదీపుడు. తాను నేరుగా రాజాస్థానానికి వెళ్లాడు. రాజవాహనునికి నమస్కరించి..

"అయ్యా! మాది కాశీపురం. నా పేరు మిత్రగుప్తుడు. నేను మీ కూతురు వేసిన ప్రశ్నలకు నెల రోజుల లోపుగా సమాధానాలు ఇస్తాను. కానీ, నాకోసం కాదు.. మీరు ఉరిశిక్ష వేసిన హరిదత్తుని కోసం ఆ సమాధానాలు చెప్పబోతున్నాను. దయచేసి శిక్ష రద్దు చేయండి. నేను జవాబులు ఇవ్వ లేకపోతే అతని బదులుగా నన్నే ఉరి తీయించవచ్చు" అన్నాడు అదృష్టదీపుడు.

అంతా విన్న రాజవాహనుడు విచారం వ్యక్తం చేశాడు.

"ఇప్పటికే హరిదత్తుని విషయంలోనే ప్రజలు నన్ను నానారకాలుగా నిందిస్తున్నారు. అయినా మా అమ్మాయి చేపట్టిన వ్రతం ప్రకారం సమాధానం చెబుతానని ముందుకువచ్చి, చెప్పలేకపోతే ఉరి తీయకతప్పదు. ఏది ఏమైనా నీకోసం అతని శిక్షను ఆపగలను. కానీ, విడుదల చేయలేను. నువ్వు సమాధానం చెప్పలేకపోతే నిన్ను, అతణ్ని కూడా శిక్షించాల్సి వస్తుంది" అని హెచ్చరించాడు.

దానికి అదృష్టదీపుడు అంగీకరించాడు. హరిదత్తునికి శిక్ష నిలిపేయాల్సిందిగా మహారాజు ఆజ్ఞాపత్రిక రాసిచ్చాడు. ఆ తరువాత.. "మహారాజా! మీ కుమార్తె అడగాలనుకున్న ప్రశ్నలేంటో తెలుసుకోవచ్చా?" అని అడిగాడు అదృష్టదీపుడు. అప్పుడు రాజవాహనుడు ఆ ప్రశ్నల పత్రికను తెప్పించాడు. అందులో కొన్ని ప్రశ్నలు పద్యరూపంలో ఉన్నాయి. ఆ పద్యాల సారాంశమేమిటంటే.. 'భువనేశ్వరీ దేవికి ఎన్ని ముఖాలున్నాయి? ఆయా ముఖాలు ఏయే రంగుల్లో ఉంటాయి? ఆమె ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయంలో కనిపించే లిపి ఏమిటి?.. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిని రాకుమార్తె ప్రాణాధీశునిగా వరించాలి. చెప్పలేని వారికి మరణశిక్ష విధించాలి. ఇది భువనేశ్వరీ మాత ఆజ్ఞ'.. ఆ పత్రికను ఒకటికి రెండుసార్లు చదివి, తిరిగి మహారాజుకు ఇచ్చేశాడు అదృష్టదీపుడు. రాజాస్థానంనుంచి బయటపడి మిత్రుడు బలభద్రుణ్ని కలుసుకున్నాడు. అతనికి ఆ ప్రశ్నలు వివరించి చెప్పాడు.

"ఏమిటీ తలాతోకా లేని ప్రశ్నలు? ఆమె ఎక్కడో చూసిన భువనేశ్వరి ఆలయం మనకెలా తెలుస్తుంది? అందుకే తొందరవద్దని నేను ముందుగానే హెచ్చరించాను. నువ్వే వినలేదు. ఈ ప్రశ్నలకు ఎవడూ సమాధానం చెప్పలేడు. ఇప్పటికే ఎంతోమంది చెప్పలేక మరణించారని చెప్పుకొంటున్నారు. మిత్రమా! నువ్వు ఏమైపోతావోనని నాకు బెంగగా ఉంది" అన్నాడు బలభద్రుడు.

"మరేమీ పరవాలేదు. నాకింకా నెలరోజుల ఆయుర్దాయం ఉంది. అప్పటిలోగా మనం ఎలాగైనా ఆ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలి. అందుకోసం ప్రియంవదను రహస్యంగా అనుసరించాలి. నువ్వొక పనిచెయ్యి. ప్రియంవద పరిచారికలలో ఎవరితోనైనా ఎలాగో ఒకలా స్నేహం చేసుకో. ఆమె ద్వారా ప్రియంవద తరచుగా ఎక్కడెక్కడికి వెళ్తుందో, ఆమె అభిరుచులు ఎలాంటివో తెలుసుకో. వాటిని బట్టి మనకేమైనా ఆధారాలు దొరకవచ్చు" అని చెప్పాడు అదృష్టదీపుడు. అతను చెప్పినట్లుగానే ప్రియంవద చెలికత్తె అయిన కలహంసికతో పరిచయం పెంచుకున్నాడు బలభద్రుడు. ఆమె ద్వారా.. ప్రియంవద ప్రతి శుక్రవారం కేళీశైలానికి వెళ్తుందని తెలుసుకున్నాడు. ఎవరి కంటా పడకుండా ఆమెను అనుసరించి, అదృష్టదీపుడు కూడా పుష్పగిరి పట్టణానికి ఉత్తరదిక్కున ఉన్న కేళీశైలానికి వెళ్లాడు. ప్రియంవదతోపాటు అక్కడ పదిమంది పరిచారికలు ఉన్నారు. వారందరూ ఆ కొండకింది వరకూ ఆమెతో కలిసే వచ్చారు. కానీ, ఆ శిఖరంపైకి మాత్రం ప్రియంవద ఒంటరిగా వెళ్లింది. ఆమె పైకి వెళ్లడం చూసి, అదృష్టదీపుడు వేరే దిక్కునుంచి కొండ కొమ్ముపైకి వెళ్లి చూశాడు. అక్కడ ప్రియంవద కనిపించలేదు. ఎలా మాయమైందో అర్థంకాక అదృష్టదీపుడు తబ్బిబ్బు పడ్డాడు. తిరిగి కొండపాదం వద్ద ఉన్న పరిచారికల దగ్గరికి వచ్చాడు. అప్పటికి ప్రియంవద కొండపైనుంచి దిగివచ్చింది. ఆమె చేతిలో దేవీపూజ చేసిన పళ్లెం ఉంది. పరిచారికలు ఆ పళ్లేన్ని అందుకున్నారు. ఆ తరువాత

**వాళ్లందరూ పల్లకి ఎక్కి అక్కడినుంచి వెళ్లిపోయారు.**

అదృష్టదీపుడు మాత్రం అక్కడే ఉండిపోయాడు.

'కొండపైనే భువనేశ్వరీదేవి ఆలయం ఉండి ఉండాలి. ఎక్కడుందో కనిపెట్టాలి!' అనుకుంటూ అదృష్టదీపుడు మళ్లీ కొండపైకి వెళ్లాడు. సుమారుగా 6 కిలోమీటర్ల చుట్టుకొలతతో, సమచతురస్రంగా, ఎక్కడానికి అనువుగా ఉన్నది ఆ కొండ. అక్కడంతా తుప్పలే కానీ, దట్టమైన అడవి లేదు. ఎంతగా వెతికినా ఏమీ కనిపించలేదు.

చివరికి విరక్తి కలిగి కొండదిగి పట్టణంలోకి వెళ్లిపోయాడు. బలభద్రునితో అనేకరకాల ప్రశ్నలు అడిగించి, కలహంసిక నుంచి సమాధానాలు రాబట్టాడు. ఆమె మాటల్ని బట్టి.. ఆ కొండపైనే కీలకమైంది ఉన్నదని అదృష్టదీపునికి అర్థమైంది. కానీ, ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా ఉంది. పట్టుదలగా ప్రతిరోజూ వెళ్తూ.. అణువణువూ, ప్రతి పొదా గాలించసాగాడు. ఆ వెతుకులాటలోనే వారంరోజులు గడిచిపోయాయి. మళ్లీ శుక్రవారంనాడు ప్రియంవద కొండకు రానేవచ్చింది. అదృష్టదీపుడు ఆమెకు తెలియకుండా మరోసారి నీడలా అనుసరించాడు.

చేతిలో పూజాద్రవ్యాలున్న పళ్లెంతో కొండ ఎక్కుతున్న ప్రియంవద.. ఉన్నట్లుండి ఒకచోట గాలిలో గాలిలా కలిసిపోయింది. తాను చూస్తున్నది కలనో.. వైష్ణవమాయనో.. అదృష్టదీపునికి అర్థం కాలేదు. ప్రియంవద మాయమైనచోట గాలిలో చేతులతో కలయదిప్పి చూశాడు. అక్కడ మనుషుల తాలూకు స్పర్శ ఏమీ లేదు. కొండమీద అవే పాత తుప్పలు తప్ప, వెలుగునీడల్లో మార్పులు లేవు. జరిగిన దానికి విస్తుపోతూ చాలాసేపు ఒక పొదనీడలో కూర్చున్నాడు. చూస్తుండగానే ప్రియంవద ఎలా వెళ్లిందో.. అలాగే తిరిగి వచ్చింది. భూమ్యాకాశాల మధ్య ఏ ఆలంబన లేకుండా దేవతాస్త్రీ మాదిరిగా స్వేచ్ఛగా కొండ దిగివెళ్లడం ప్రారంభించింది. 'ఈ రహస్యం ఏమిటో ఛేదించిగానీ ఊళ్లోకి వెళ్లకూడదు' అని గట్టిగా తీర్మానించుకున్నాడు అదృష్టదీపుడు. చీకటిపడినా కొండ దిగకుండా గాలింపు కొనసాగించాడు. ఫలితం ఏమీ కనిపించలేదు. పొద్దుపోయిన తరువాత ఒకచోట ఉత్తరీయం పరుచుకుని, నిద్రకు ఉపక్రమించాడు.

వెల్లకిలా పడుకుని, కండ్లు తెరిచి చూసేసరికి అల్లంత దూరాన జిగేల్మంటూ వెలుగులు విరజిమ్ముతున్న ఒక దివ్యదేవాలయం దర్శనమిచ్చింది. 'ఏమిటీ వింత?' అనుకుని, ఆశ్చర్యంతోలేచి కూర్చునేసరికి వెలుగులు లేవు.. ఆలయమూ లేదు.

'వట్టి భ్రాంతి కాబోలు!' అనుకుని మేను వాల్చేసరికి.. మళ్లీ ఆ దేవాలయం దర్శనమిచ్చింది. అలా మరో రెండుసార్లు అదేరకంగా పరీక్షించిన తరువాత.. కీలకం అంతా తన ఉత్తరీయం కిందనున్న గడ్డిమొక్కల్లో ఉన్నదని అర్థం చేసుకున్నాడు. ఉత్తరీయాన్ని జరుపుతూ దానికింద ఉన్న ఒక్కో మొక్కనూ తడిమి చూడటం మొదలుపెట్టాడు. కేవలం ఒక మొక్కను పట్టుకున్నప్పుడు మాత్రమే ఆ ఆలయం దర్శనమిస్తున్నదని గ్రహించాడు. తన మొలలో ఉన్న బాకును తీసి, ఆ మొక్కను మొదలంటా కోసి చేతిలో పట్టుకున్నాడు. ఆ సమయంలో అతని కుడికన్ను, కుడిభుజం, కుడితొడ అదరసాగాయి. ఆ శుభసూచకాలను కనిపెట్టి, సంతోషంతో తనముందు కనిపిస్తున్న ఆలయంలోకి ప్రవేశించాడు. రత్నకాంతులతో ధగధగలాడుతున్న ఆలయ ద్వారానికి రెండువైపులా ద్వారపాలకుల విగ్రహాలున్నాయి. అతను ఆ విగ్రహాలను చూసి, నిజమైన స్త్రీలేమోనని భ్రమపడ్డాడు. కాదని తెలుసుకుని, చుట్టూ పరికిస్తూ లోపల అడుగుపెట్టాడు. మణిస్తంభాలతో ప్రకాశిస్తున్న ఆ మందిరాన్ని చూడగానే దిగ్భ్రమ కలిగింది. అందులో అనేక గదులు ఉన్నాయి. అవన్నీ రత్నాలు పొదిగిన తలుపులతో మూసి ఉన్నాయి. వాటిలోని వింతలు కనిపెట్టాలని సాహసంతో ఒక తలుపు తెరిచి చూశాడు. ఒక్కసారిగా కండ్లు మిరుమిట్లు గొలిపాయి. పెద్ద ఉసిరికాయలంత వజ్రాలు గుట్టలు పోసి ఉన్నాయి. దోసెడు వజ్రాలు తీసి ఉత్తరీయంలో మూటగట్టుకున్నాడు. మరోగది తలుపు తీసేసరికి వైడూర్యాలు కనిపించాయి. ఇక వరుసగా ప్రతిగదిలో రత్నాలు, బంగారు నాణేలు.. ఇలా వరుసగా నవనిధులూ అతనికి దొరికాయి. ఆ విశేషాలన్నీ చూసుకుంటూ మందిరంలో తిరుగుతుండగా.. ఒక మూలన మెట్లు కనిపించాయి. వాటిని అనుసరించి పైకి వెళ్లాడు. మామూలు కండ్లు చూడలేనంత గొప్ప వెలుగు తప్ప అక్కడేమీ లేదు. కొంతసేపు కండ్లు మూసుకుని, నిదానంగా తెరిచేసరికి.. వెలుగంతా పోయి, తేటతెల్లంగా కనిపించ సాగింది. అక్కడి గోడలలో రత్నాలు పొదిగి ఉన్నాయి. నేలపై రత్నకంబళి పరిచి ఉంది. దూరంగా ఒక బంగారు శక్తి విగ్రహం కనిపించింది. రెండుచేతులు, మూడుతలలు గల ఆ శక్తి విగ్రహం భయం గొలిపేలా ఉంది.

పెరుగుతున్న గుండెవేగాన్ని ఎలాగో అణుచుకుంటూ ఆ విగ్రహాన్ని పరీక్షించి చూడగా, దాని వెనుక మళ్లీ మెట్ల మార్గం కనిపించింది. ఆ మెట్లెక్కి పైకి వెళ్లగా దేవీ సన్నిధానం గోచరించింది. ఐదు వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతోనూ, పది చేతులతోనూ.. అఖిల భువనాలనూ కాచి రక్షించగల తేజస్సుతోనూ ఒప్పుతున్న ఆ మహాదేవీ పీఠంపైన.. 'భువనేశ్వరీ మాత' అని రాసి ఉంది. ఆమె వెనుకగోడ మీద.. 'ఎవరికీ చేజిక్కని ఔషధ తీగను చేతపట్టుకుని ఎవడు ఈ ఆలయ ప్రవేశం చేస్తాడో.. అతనే ఇక్కడున్న నిధులన్నిటికీ అధికారి అవుతాడు. నా ప్రియభక్తురాలైన ప్రియంవదకు భర్త అవుతాడు' అని అర్థం వచ్చే పద్యం రాసి ఉంది.

**దానిని చూసి..**

'అయ్యయ్యో! నేను ఈ కష్టాలన్నీ పడింది హరిదత్తుని కోసమే కానీ, నాకోసం కాదు కదా! అతను వలచిన ప్రియంవదను నేనెలా చేపట్టగలను?! సరే! ముందు అతని ప్రాణాలు రక్షించగలిగితే.. ఆ పై సంగతి తరువాత ఆలోచించుకోవచ్చు' అనుకున్నాడు అదృష్టదీపుడు.

ముందుగా భువనేశ్వరీదేవిని అర్చించాలనే సంకల్పంతో తాను తెచ్చిన ఔషధ తీగను పరాకుగా కిందపెట్టి, ఆమె ఎదుట సాష్టాంగ నమస్కారం చేశాడు. కొంతసేపు భక్తిపూర్వకంగా ధ్యానం చేసి, కండ్లు తెరిచి చూసేసరికి అక్కడ దేవీ ఆలయం లేదు. పచ్చికలు, తుప్పలు, శిలలు తప్ప.. మరేమీ లేవు.

# విక్రమార్కుని మనుమడు



మణిసిద్ధుడు అనే యతి కాశీయాత్ర చేయాలనుకున్నాడు. యాత్రలకు ఒంటరిగా వెళ్లకూడదనే నియమాన్ని అనుసరించి, తోడుగా రమ్మని గోపాలుణ్ని కోరాడు. అయితే తనకు కథలంటే ఇష్టమని, దారిమధ్యలో కనిపించిన విశేషాలన్నీ చెబితే తప్ప.. తాను రానని మెలిక పెట్టాడు గోపాలుడు. మణిసిద్ధుని వద్ద ఒక మణి ఉంది. ఆ మణిసాయంతో వాళ్లిద్దరూ చెప్పుకొన్న కథలే కాశీమజిలీలు. వీటిని 1930వ దశకంలో మధిర సుబ్బన్నదీక్షిత కవి రచించారు.ఉజ్జయినీ నగరం వెలాతెలా పోతున్నది. విక్రమార్క చక్రవర్తి రెండువేల సంవత్సరాలు ప్రజారంజకంగా పాలించి, ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించడానికి వెళ్లిపోయాడు. అతని కొడుకైన కీర్తికేతునికి పట్టాభిషేకం జరిగింది. కీర్తికేతుడు రాజ్యానికి వస్తూనే మంత్రులను పిలిచి..

"కోశాగారంలో నిల్వలెంత ఉన్నాయి?" అని ఆరాతీశాడు.

"మహా అయితే ఓ పదిరోజుల ఖర్చులకు సరిపోతాయి మహారాజా!" అన్నారు వారు.

"ఇంత విశాలమైన రాజ్యంలో ఓ ఏడాదికి కూడా ఆదాయ నిల్వలు లేవా!? ఇదెక్కడి విడ్డూరం?!" అని విస్తుపోయాడు కీర్తికేతుడు.

"మహారాజా! తమ తండ్రిగారు జగద్విఖ్యాతులైన చక్రవర్తి అనే మాట నిజమే. రాజ్యం మాత్రం చాలా చిన్నదే! ఇదిగో ఈ పటం చూడండి. మనదేశం ఇంత మాత్రమే! విక్రమార్కుల వారెప్పుడూ దండయాత్రలు చేసి, ఇతర రాజ్యాలను ఆక్రమించలేదు. ఒకవేళ యుద్ధాలు సంభవించినా.. గెలిచిన రాజ్యాలను ఆయా రాజ్యాల వారసులకే తిరిగి ఇచ్చేసేవారు" అని వివరించారు మంత్రులు.

"పోనీలెండి ఈ కాస్తయినా మిగిల్చారు. ఇందులో వ్యవసాయ భూములపై పన్ను రాబడి ఉండాలి కదా!. ఇతర పన్నులు కూడా వేస్తారు కదా! అవన్నీ ఏమైపోయినట్లు?!" అడిగాడు కీర్తికేతుడు దేశపటాన్ని చూపిస్తూ.

**అందుకు మంత్రులు..**

"మహారాజా! దేవబ్రాహ్మణ మాన్యాలపై పన్నులు లేవు. అవి రెండూ తీసేయగా పన్నులు వసూలయ్యే భూమి అతి స్వల్పం. ఆ ఆదాయం కూడా దానధర్మాలకు, సత్రాల నిర్వహణకు బొటాబొటిగా సరిపోతుంది. ఇక పై ఖర్చులన్నీ మన దివాణం నుంచి వెళ్లాల్సినవే కదా!" అని వివరించారు.

"ఇలా అయితే ఈ రాజ్యాన్ని పాలించడానికి కావాల్సిన సంపదంతా ఎక్కడినుంచి వస్తుంది?".

"విక్రమార్కుల వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు ఆకాశం నుంచి ధనం కురిసేది. ఆ ధనాన్ని నిల్వపెట్టుకోవడం వారికెప్పుడూ అలవాటు లేదు మహారాజా!".

**కీర్తికేతుడు ఆ మాటలకు చిరాకు పడ్డాడు.**

"ఆహా! చాలు చాలు. ఈ భరతఖండాన్ని ఏలిన చక్రవర్తులలో తనంతటివాడు తానని పేరుపడిన విక్రమార్కులవారు ఆఖరికి.. కొడుక్కు మిగిల్చింది ఇదన్నమాట. ఆయనకేమో కీర్తికావాలి.. మిగిలినవాళ్లు మట్టి తిని బతకాలి కాబోలు. ఆయనగారు ఎడాపెడా దానధర్మాలు చేసి యాచకులను పెంచాడు కానీ, యాచకులే లేకుండా చేయగలిగాడా?! సరిసరి.. ఇకనుంచి రాజ్యంలో కొత్త శాసనాలు అమలులోకి వస్తాయి" అని ప్రకటించాడు. ఆనాటినుంచి రాజ్యంలో దేవమాన్యాలు రద్దయ్యాయి. దీపారాధనలకు చమురు కొనడానికి కూడా ఆదాయాలు సరిపోక చాలా గుళ్లలో గబ్బిలాలు ఎగరసాగాయి. అగ్రహారాలపై కవిపండితుల హక్కుభుక్తాలు వెనక్కి వెళ్లిపోయాయి. సత్రాలు మూతపడ్డాయి. దానమిచ్చేవాడు, పుచ్చుకునేవాడు ఇద్దరూ పన్ను చెల్లింపుదారులే అయ్యారు. రాజ్యంలో జరుగుతున్న ఈ అవకతవకలన్నీ పట్టపురాణి చారుమతి చెవిన పడ్డాయి. ఒకనాడామె రాజును చేరవచ్చి..

"ప్రభూ! సిరులు పాదరసం లాంటివి. పట్టబోతే చెల్లాచెదురుగా ఎటుపోతాయో చెప్పలేం. యౌవనం ప్రవాహవేగం కలది. జీవితం క్షణభంగురం అని తెలుసుకుని, దానధర్మాలు చేయనివాడు స్వర్గద్వారాలను చేరుకోలేడు. పైగా ముదిమి వయసులో అనేక రోగాలపాలై నరకాన్ని అనుభవించి, మరణిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. అందులోనూ విక్రమార్కుని వంటి ధర్మాత్ముని కడుపున పుట్టి మీరింత పిసినిగొట్టుగా మారడం ఎందుకు?" అని హితబోధ చేసింది. కీర్తికేతుడు ఆమెవంక చిరాకుగా చూశాడు.

"ఆదాయం లేని రాజ్యాన్ని పాలించడం ఎంత కష్టమో నీకు తెలుసా?!" అని తీవ్రంగా ప్రశ్నించాడు.

"ధనానికి మీకు లోటేముంది ప్రభూ! మీ తండ్రిగారు మీతో చెప్పని రహస్యం ఒకటి ఉంది. మన పెరటిలో కల్పవృక్షం ఉంది. మీ కుమారుని తరం వరకు ఆ కల్పవృక్షం మనకు కావాల్సినవన్నీ సమకూరుస్తుందని దేవేంద్రుడు వరమిచ్చాడట" అని చెప్పిందామె. ఆమె మాటలతో కీర్తికేతుని కన్నులు విప్పారాయి.

"ఇకనైనా మీ తండ్రితాతలు ఆచరించిన సంప్రదాయాలను మీరూ కొనసాగించండి ప్రభూ!" అన్నది రాణి వేడుకోలుగా. కానీ, కీర్తికేతుడు ఆమె మాటలు తోసిపుచ్చాడు.

"కల్పవృక్షం ఉన్నది.. దేశంలో ముష్టివాళ్లను పెంచి పోషించడానికా?! దానితో చాలా పనులున్నాయి. సైన్యాన్ని అభివృద్ధి పరచాలి. దండయాత్రలు నిర్వహించి, దేశాన్ని పెంచుకోవాలి. ఇవన్నీ నీకు చెప్పినా అర్థం కావు. మాట్లాడకుండా ఊరుకో" అన్నాడు. చారుమతి చేసేదేమీ లేక కన్నీరు నింపుకొన్నది.

కీర్తికేతునికి పదహారేళ్ల వయసున్న ఓ కుమారుడున్నాడు.. అతని పేరు విజయభాస్కరుడు. వయసులో చిన్నవాడైనా తాతకంటే దయామయుడు. అడిగినవారికి లేదనకుండా దానమివ్వడంలో ఆయనను కూడా మించిపోయాడు. తండ్రికి తెలియకుండా రోజూ ఖజానా నుంచి కొంత ధనం తీసుకుపోయి, దారిలో కనిపించే పేదసాదలకు పంచిపెడుతుండే వాడు. మొదట్లో ఆటగా మొదలైన ఆ అలవాటు ఆ కుర్రవాడికి క్రమంగా వ్యసనంగా మారిపోయింది. కోశాగారంలో పెద్దయెత్తున ధనం మాయమవ్వడం కీర్తికేతుని దృష్టికి వచ్చింది. అధికారులను పిలిచి విచారించగా.. దానికి కారణం తన కుమారుడే అని తెలిసింది.

"యువరాజు నుంచి ఎవరెవరు దానాలు తీసుకున్నారో వాళ్లందరినీ ఖైదు చేయండి" అని ఆజ్ఞాపించాడు. 'చిత్తం ప్రభూ!' అంటూ ఆ భటులు వెళ్లిన కొద్దిసేపటికే మరికొందరు వచ్చి.. అతనికో దుర్వార్త చెవిన వేశారు. "యువరాజుల వారు ఇందాకా కల్పవృక్షం వద్దకు వెళ్లారు మహారాజా! తాను బతికి ఉన్నంతకాలం ధర్మపరులైన వారిని సేవించి, స్వర్గానికి తిరిగివెళ్లమని వృక్షదేవతను ప్రార్థించారు. చూస్తుండగానే కల్పవృక్షం ఆకాశానికి ఎగిరిపోయింది. చిన్నవేరు ముక్కకూడా మిగలకుండా పెద్ద గొయ్యి మాత్రమే మిగిలింది" అని చెప్పారు. ఆ వార్త వింటూనే కీర్తికేతుడు కుప్పకూలిపోయాడు. తన ఆశలన్నీ ఆవిరి చేసిన కొడుకుపైన, అతణ్ని అలా తయారుచేసిన భార్యపైనా విపరీతమైన క్రోధం కలిగింది. ఆ ఆవేశంలో..

"తల్లీ కొడుకులిద్దరినీ దూరంగా అడవిలోకి తీసుకుపోయి వధించండి. వాళ్లిద్దరి నెత్తురంటిన కత్తి చూసేవరకూ నాకు శాంతిలేదు" అని భటులను ఆజ్ఞాపించాడు. రాజాజ్ఞను అతిక్రమించే అవకాశం లేదు కనుక, భటులు వాళ్లిద్దరినీ బంధించారు. దూరాన ఉన్న అడవిలోకి తీసుకువెళ్లి, వధ్యశిలపైకి చేర్చారు. "మహారాణీ! మా ఉద్యోగధర్మం నిర్వర్తిస్తున్నాం. మమ్మల్ని మన్నించడమ్మా!" అని వేడుకున్నారు.

"నాయనా! దయచేసి నా కొడుకుకంటే ముందుగా నన్ను వధించండి" అని కోరుకుంది మహారాణి.. తల్లిమనసు కావడం మూలాన. "ఎందుకమ్మా! నేను మాత్రం నీ మరణాన్ని తట్టుకోగలనా? మనకు ఆయువుంటే ఈ కత్తి మనల్నేమీ చేయలేదు" అని ఊరడించబోయాడు విజయభాస్కరుడు. అతడి మాటలు నిజం చేస్తూ సరిగ్గా ఆ సమయంలోనే అక్కడికో సింహం వచ్చింది. సైనికులపై పడి బీభత్సం సృష్టించసాగింది. విజయభాస్కరుడు కట్టుతాళ్లు తెంచుకునే లోపల సైనికులందరినీ చంపి ఎటో వెళ్లిపోయింది సింహం. ఇటువంటి సన్నివేశాలు చూసినప్పుడే 'దైవఘటన' అంటుంటారు పెద్దవాళ్లు. చంపడానికి వచ్చినవాళ్లంతా చంపబడ్డారు. చనిపోవాల్సిన వాళ్లిద్దరూ బతికారు. విజయభాస్కరుడు తన తల్లిని తీసుకుని, తమను నరకడానికి సైనికులు తెచ్చిన కత్తిని ధరించి.. ఆ అడవినుంచి బయలుదేరాడు. ఉజ్జయినికి పెడగా తల్లీకొడుకులిద్దరూ చాలాదూరం నడిచారు. ఎండ కన్నెరుగని సుకుమారి కావడంతో మహారాణికి ఎక్కువదూరం నడిచేసరికి కాళ్లు బొబ్బలెక్కాయి.

"నాయనా! ఇక నాకు నడిచే ఓపిక లేదు. నన్నిక్కడే వదిలేసి, చీకటి పడేలోపుగా నువ్వు ఏదైనా సురక్షితమైన ప్రాంతానికి చేరుకో" అని ఎంతగానో చెప్పి చూసింది.

విజయభాస్కరుడు ససేమిరా అంగీకరించలేదు.

"ఆయువున్నంత వరకు అడవిలో ఉన్నా, నగరంలో ఉన్నా ఒకటే. ప్రాణభయంతో తల్లిని నట్టడవిలో విడిచిపెట్టి చరిత్రహీనుణ్ని కాలేను" అన్నాడు. తల్లికోసం కొన్ని పళ్లు, దుంపలు, మంచినీళ్లు తెచ్చి ఇచ్చాడు. ఒక పొదరింటికి సమీపంలో కొంతచోటు శుభ్రంచేసి, తల్లిని నిద్రించమని తాను కాపలా కూర్చున్నాడు. చీకటి దట్టమైంది. సుమారుగా అర్ధరాత్రి కావస్తుండగా అక్కడ మనుషుల అలికిడి వినిపించింది. వాళ్లిద్దరూ ఉన్న పొదరింటికి అవతలి వైపున నలుగురు దొంగల గుంపు ఒకటి వచ్చింది. వాళ్లో పన్నెండేళ్ల బాలికను ఒక బుట్టలో పెట్టుకుని తీసుకువచ్చారు. కాగడాల వెలుతురులో ఆ పొదరింటి మాటున ఉన్న ఒక తలుపు తెరుచుకుని, వాళ్లంతా లోనికి వెళ్లడం విజయభాస్కరుడు గమనిస్తూనే ఉన్నాడు. దాదాపు ఒక ఘడియ తరువాత ఆ దొంగలు బయటికి వచ్చారు.

"ఒరేయ్! రేపు పౌర్ణమి. ఆ చిన్నదాన్ని రేపే అమ్మవారికి బలివ్వాలి. రేపు చీకటిపడే సమయానికి తిరిగి వద్దాం" అన్నాడు దొంగల నాయకుడు. "సరే దొరా!" అంటూ దొంగలందరూ ఎక్కడి వాళ్లక్కడికి వెళ్లిపోయారు. అంతా సద్దుమణిగిందని అనుకున్న తరువాత విజయభాస్కరుడు మెల్లిగా ఆ పొదరింటి తలుపు తెరిచాడు. అదో భూగృహం. లోపలికి మెట్లున్నాయి. చీకటిలో తడుముకుంటూ లోపలికి వెళ్లిన తరువాత అనేక గదులున్నాయి. మణులు వెలుగుతున్నాయి. ఆ వెలుగులో అపార ధనరాశులు కనిపించాయి. ఓ పక్కగా ఇందాక తెచ్చిన అమ్మాయి కట్టిపడవేసి ఉంది. ఆ గదులకు మధ్యలో ఒక ఎత్తయిన వేదికమీద కాళికాదేవి దర్శనమిచ్చింది. రక్తం కారుతున్న నాలుక బయటికి చాపి, ఎర్రటి కన్నులు విప్పార్చి చూస్తూ భయం గొలిపేలా ఉన్నది దేవత. విజయభాస్కరుడు అమ్మవారి ముందుకు వెళ్లాడు.

"నువ్వు బిడ్డల్ని కన్న తల్లివా? ఎందుకు వేశావమ్మా ఈ వేషం?! నీ బిడ్డలు తప్పు చేస్తుంటే వద్దని వారించాల్సింది పోయి, మరింత ప్రోత్సహిస్తున్నావా? నీకింత రక్తదాహమేంటి?!" అని దేవతను ప్రశ్నించాడు. అంతలోనే ఒక నిర్ణయానికి వచ్చి.."నువ్వంటూ లేకపోతే తప్ప.. ఈ బలులు ఆగవు" అంటూ సర్రున కత్తి దూశాడు. అప్పుడు విగ్రహం నుంచి మాటలు వినిపించాయి.


"ఆగు కుమారా! దేవతాద్రోహానికి ఒడిగట్టకు. నువ్వు చెప్పినట్లే ఇకనుంచి నేను బలులు అంగీకరించను. కేవలం కందమూలాలు మాత్రమే ఆరగిస్తాను. నన్ను రక్షించు" అన్నది కాళికాదేవి.

ఆ మాటలతో విజయభాస్కరుడు కరవాలాన్ని పక్కన పెట్టాడు.

# సాయి సందేశం 'సబ్‌కా మాలిక్ ఏక్'

**సబ్‌కా మాలిక్ ఏక్ అన్న సందేశంతో యావత్ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన సాయి భగవాన్ మందిరం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా షిర్డిలో ఉంది. ఫకీర్ అవతారంలో అనేక మహిమలు ప్రదర్శించిన సాయినాథుడు ఇప్పటికీ సమాధి నుంచే భక్తులకు అభయమిస్తాడని అసంఖ్యాక సాయి భక్తుల నమ్మకం. సాయి మందిరాన్ని దర్శించుకునేందుకు రోజు వేలాది భక్తులు షిర్డికి వస్తుంటారు.**



**శ్రద్ధ, సబూరి ..** శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, సబూరి అంటే ఓర్పు, సాధన సందేశాలతో మానవాళికి అమూల్యమైన శాంతి సందేశాన్ని ఇచ్చారు. సాయినాథుడు ఎక్కడ జన్మించారు అన్న అంశంపై వేర్వేరు వాదనలు ఉన్నాయి. అహ్మద్‌నగర్ జిల్లాలోనే 19 శతాబ్దంలో జన్మించినట్టు కొందరు పర్భానీ జిల్లాలో జన్మించినట్టు మరికొందరు పేర్కొంటారు. అయితే ఈ వాదనలను పక్కనబెడితే హిందూ, ముస్లింల మధ్య సఖ్యతకు కృషి చేసిన మహనీయుల్లో ఆయన అగ్రగణ్యుడు.

షిర్డిలోని పాత మసీదు మందిరాన్నే తన నివాసంగా చేసుకొని మత సామరస్యత కోసం శ్రమించారు. ఇప్పుడు ఆ మందిరాన్ని ద్వారకామాయిగా పిలుస్తున్నారు. సమాధి మందిరం పక్కన ఉన్న గురుస్థానంలో ఆయన కూర్చొని ఉండేవారు. తొలిసారిగా 1854లో బాలసాయిని వీక్షించిన గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ ధ్యానంలో ఉండే సాయిని అనేక ప్రశ్నలు అడిగేవారు. అనంతరం ఆయన కొంతకాలం కనిపించలేదు.

**ఆవో సాయి..** షిర్డి గ్రామంలోని ఖండోబా మందిరంలో మహాల్సాపతి పూజరిగా ఉండేవారు. ఒకసారి సాయి ఆ గ్రామంలోకి తిరిగి ప్రవేశించారు. ఆయనను చూసిన మహాల్సాపతి ఆవో సాయి అని ఆహ్వానించారు. దీంతో ఆయన నామం సాయిగా స్థిరపడింది. భగవుంతునికి ఎలాంటి పేర్లు ఉండవు. భక్తులు ఏ పేరుతో పిలిస్తే పలుకుతారు అదే రీతిలో సాయిబాబాగా ప్రఖ్యాతిచెందారు. సాయి మహిమలను వీక్షించిన అనేక మంది ఆయన శిష్యులుగా మారారు. మహాల్సాపతి, శ్యామ, హరి సీతారాం, దామోదర్... తదితరులు ఆయన శిష్యగణంలో ఉండేవారు. స్వామివారి మహిమలు దేశమంతటా వ్యాపించడంతో అనేకమంది భక్తులు షిర్డికి రావడం ప్రారంభించారు. 1918లో ఆయన సమాధి చెందారు. అయితే సమాధి నుంచే భక్తులను అభయమిస్తుంటాను అన్న ఆయన దివ్య వ్యాఖ్యల ఫలితంగా షిర్డిక్షేత్రం భక్తజన క్షేత్రంగా మారిపోయింది.

**సమాధిమందిర నిర్మాణం:** బాబా భక్తులలో నాగ్‌పూర్‌కు చెందిన గోపాల్‌రావు బూటి ఒకరు. ఆయన కలలో స్వామి కనిపించి తనకు సమాధి మందిరాన్ని నిర్మించమని కోరారు. దీంతో బూటి ఆయనకు మందిరాన్ని నిర్మించారు. అదే మనం నేడు చూస్తున్న సమాధి మందిరం. షిర్డి ప్రవేశమే అన్ని పాపాలకు పరిహారం అన్న బాబా సూక్తికి అనుగుణంగా రోజు వేల మంది భక్తులు సాయి సన్నిధానానికి వస్తుంటారు. మందిర ప్రవేశంతోనే స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షిస్తూ దివ్యానుభూతి చెందుతారు. ద్వారకామాయితో పాటు చావడి, గురుస్థానం, నందదీప్, లెండి గార్డెన్స్... తదితర ప్రాంతాలను మనం చూడవచ్చు. ఈ ప్రదేశాల్లో సాయి నడియాడిన అంశం మనకు గుర్తుకు వస్తే మనస్సులో ఆధ్యాత్మిక భావన అలముకుంటుంది. సాయి సంస్థాన్ వారు బాబా వస్తువులతో ప్రత్యేకంగా ఒక ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. వీటిని కూడా వీక్షించవచ్చు.

**వసతి సౌకర్యం ...**
సంస్థాన్ వారు అనేక వసతి సముదాయాలను నిర్వహిస్తున్నారు. వీటిని ఆన్‌లైన్ ద్వారా ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చు,
ప్రైవేటు వసతి గృహాలు ఎక్కువగా ఉన్నాయి. భక్తులు వారి ఆర్థిక స్థోమతకు తగినట్టుగా గదులను తీసుకోవచ్చు.

**ఎలా చేరుకోవచ్చు ..**
దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి షిర్డికి రైలు, బస్సు సౌకర్యముంది.
హైదరాబాద్ నుంచి అజంతా ఎక్స్‌ప్రెస్, సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. అజంతా ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లేవారు నాగర్‌సోల్ స్టేషన్‌లో దిగాలి. అక్కడ నుంచి షిర్డికి అనేక వాహనాలు ఉంటాయి. సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లో వెళితే నేరుగా షిర్డి చేరుకోవచ్చు.
షిర్డి సమీపంలో విమానాశ్రయాన్ని నిర్మించారు. ఇప్పటికే పలు విమాన కంపెనీలు సర్వీసులను అందిస్తున్నాయి.
ఔరంగాబాద్ విమానాశ్రయంలో దిగి వాహనాల ద్వారా షిర్డి చేరుకోవచ్చు.

# రాశిఫలాలు



**మేషం**
సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది. రుణబాధలు తొలగిపోతాయి. ధైరసాహసాలతో ముందుకు వెళ్తారు. ప్రయత్నకార్యాలన్నీ వెంటనే ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. నూతన కార్యాలకు ఆటంకాలున్నా సత్ఫలితాలు పొందుతారు. స్థానచలన సూచనలు ఉన్నాయి. సన్నిహితులతో విరోధం ఏర్పడకుండా మెలగడం మంచిది.

**వృషభం**
కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. వేళప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. సన్నిహితులతో విరోధం ఏర్పడకుండా మెలగడం మంచిది. స్వల్ప అనారోగ్యబాధలు ఉంటాయి. వృధాప్రయాణాలు చేస్తారు. ప్రతివిషయంలో వ్యయ, ప్రయాసలు తప్పవు.

**మిథునం**
పట్టుదలతో కొన్నికార్యాలు పూర్తిచేసుకోగలుగుతారు. వృత్తిరీత్యా గౌరవ, మర్యాదలు పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. మనోల్లాసాన్ని పొందుతారు. శుభవార్తలు వింటారు. శుభకార్యప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ఒక ముఖ్యమైన కార్యక్రమం పూర్తవుతుంది. స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి.

**కర్కాటకం**
ప్రతి విషయంలో అభివృద్ధి ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబంలో ఆనందోత్సాహాలు లభిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. సమాజంలో గౌరవం లభిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు.

**సింహం**
తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యల్లో జాగ్రత్తగా ఉండటం మంచిది. మోసపోయే అవకాశాలు ఉంటాయి. ఆర్థికపరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది. నూతనకార్యాలు ప్రారంభించకూడదు. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.

**కన్య**
తరచూ ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. అకాల భోజనం వల్ల ఆరోగ్యం చెడిపోతుంది. చిన్న విషయాల్లో మానసిక ఆందోళన చెందుతారు. వృత్తిరీత్యా జాగ్రత్తగా ఉండటం మంచిది. సహనం అన్నివిధాలా శ్రేయస్కరం. ఆవేశంవల్ల కొన్ని పనులు చెడిపోతాయి. ఊహించనికార్యాల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఆత్మీయులను కలవడంలో విఫలమవుతారు.

**తుల**
ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. బంధు మిత్రులతో విరోధం ఏర్పడే అవకాశాలుంటాయి. స్త్రీల మూలకంగా శతృబాధలను అనుభవిస్తారు. ఏదో ఒక విషయం మనస్తాపానికి గురిచేస్తుంది. పగ సాధించే ప్రయత్నాన్ని వదిలివేయడం మంచిది.

**వృశ్చికం**
గృహంలో జరిగే మార్పులవల్ల ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆకస్మిక భయాందోళనలు దూరమవుతాయి. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది.

**ధనుస్సు**
ఇంతవరకు అనుభవించిన కష్టాలన్నీ క్రమేణ తొలగిపోతాయి. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులతో కలిసి సరదాగా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. గొప్ప వ్యక్తిని కలుస్తారు. వృత్తి, ఉద్యోగరంగాల్లో కోరుకున్న అభివృద్ధి ఉంటుంది. ముఖ్యమైన కార్యాలు పూర్తవుతాయి.

**మకరం**
కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి. నూతనకార్యాలు ఆలస్యంగా ప్రారంభిస్తారు. అల్పభోజనం వల్ల అనారోగ్యాన్ని పొందుతారు.

**కుంభం**
బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసిక ఆందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేకపోతారు. నూతన వ్యక్తుల జోలికి వెళ్లకూడదు. మనోల్లాసాన్ని పొందుతారు.


**మీనం**
అనవసరమైన భయాందోళనలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయడం మంచిది. వృత్తి ఉద్యోగరంగాల్లో స్థానచలన సూచనలు ఉన్నాయి. ఆర్థిక పరిస్థితిలో మార్పులు ఉంటాయి. రుణప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది. అంతటా అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇతరులకు ఉపకారం చేయడానికి వెనుకాడరు.

# శ్రీ అరవిందుల తత్త్వ దర్శనం!



సాధన త్రికరణ శుద్ధిగా వుంటే యోగమార్గంలో ఫలితం నూరు శాతం లభిస్తుంది. 1926లో ఇవాళ్టి (24 నవంబర్) రోజున రాత్రి 8 గంటల వేళ శ్రీకృష్ణుడు నేరుగా నడిచి వచ్చి శ్రీ అరవిందుని హృదయంలోకి ప్రవేశించాడు. ఆయన తుదిశ్వాస విడిచేవరకు పరమాత్మ అక్కడే నివాసమున్నాడు. ప్రతి సంవత్సరం '24 నవంబరు'ను శ్రీ అరవిందాశ్రమం వారు 'సిద్ధిదినం'గా పాటిస్తారు. నిజానికి ఈ రోజును 'శ్రీకృష్ణారవింద సంయోగ దినం'గా భావించాలి. శ్రీ అరవిందులకు 1908 ప్రాంతంలో విష్ణు భాస్కర లేలే అనే యోగి పుంగవునితో పరిచయమైంది. లేలే మహాశయుడు తనకు హఠయోగం నేర్పాడు. ధ్యానమార్గాన్ని చూపాడు. 'ధ్యానం వేళ ఆలోచనలేవీ పెట్టుకోవద్దు. నీ మెదడును నువు బయటి పదార్థం వలె చూస్తూ ఉండు. మెదడులోకి ఆలోచనలు ఒకటొకటిగా వస్తుంటవి. అవి నీ అంతర్నేత్రానికి కనపడుతూ వుంటాయి. వచ్చిన ఆలోచనలను వచ్చినట్టుగా బయటకు పారద్రోలు. తదుపరి నీ మేధ నిశ్చలమవుతుంది' అన్నది ఆ గురువు ఉద్బోధ. శ్రీ అరవిందులు అక్షరాలా దీనిని అమలు జరిపారు. ధ్యానం మొదలుపెట్టిన మూడోరోజే తథాగతుడు ప్రవచించిన నిర్వాణస్థాయికి శ్రీ అరవిందులు చేరుకొన్నారు. అలీపూర్ కుట్రకేసులో విచారణ ఖైదీగా ఆయన కారాగారవాసం అనుభవించారు. అక్కడ వారికేమీ పనిలేదు. విష్ణు భాస్కర లేలే ఉపదేశించిన మార్గంలో పూర్తిస్థాయిలో సాధన చేశారు. గీతాధ్యయనమూ చేశారు. కారాగారంలో ఆయనకు 'శ్రీకృష్ణ దర్శనం' లభించింది. ఆయనకు తోటి ఖైదీలు, పోలీసులు, జైలరు, తనకు అనుకూలంగా-ప్రతికూలంగా కేసును వాదిస్తున్న ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణునివలెనే కనపడసాగారు. తన పక్షాన తాను ఒక్క వాక్యమైనా మాట్లాడలేదు. న్యాయమూర్తి శ్రీ అరవిందుని నిరపరాధిగా విడుదల చేశారు. ఈ అనుభవంతో ఆయన జీవితలక్ష్యమే మారిపోయింది. అరవిందుని కార్యరంగం స్వాతంత్ర్య పోరాటం నుండి ఆధ్యాత్మిక రంగానికి మారింది. 'మన్ను తిన్నాడని' బాలకృష్ణునిపై అభియోగం. 'తినలే'దన్నాడు కన్నయ్య. 'నోరు తెరువు చూస్తా' అన్నది యశోద. ఆ చిన్నినోట్లో పద్నాలుగు భువనాలు ఆమెకు దర్శనమిచ్చాయి. శ్రీ అరవిందులు తన ధ్యానసాధనలో వీటినే దర్శించారు. అక్కడి వాతావరణ పరిస్థితులు, జీవుల స్థితిగతులను అన్నిటినీ ఆయన ఆంగ్లభాషలో రచించిన 'సావిత్రి' మహాకావ్యంలో మనం చదువవచ్చు. 'మహాభారతం'లోని 'సావిత్రి-సత్యవంతుల' కథ అంతా ఆయనకు దృశ్యకావ్యంలా దర్శనమిచ్చింది. సృష్టి, స్థితి, లయలకు చెందిన సరంజామా మొత్తం వారికి ఆ కథలో గోచరించింది.ఈ భూమిపై నివసించే జీవజాలమంతటికీ ఉత్కృష్ట ప్రాణి మానవుడేనని మనందరి విశ్వాసం. శ్రీ అరవిందుల దృష్టిలో మనం అధమశ్రేణి మానవులం. ఉత్కృష్ట మానవుడింకా ఉద్భవింపవలసే వున్నది. మన దేహంలోని జీవాత్మ.. పరమాత్మ స్వరూపమే అని మనలో కొందరం భావిస్తున్నాం. ఉత్కృష్ట మానవుడు ఈ భావనను నిరంతరమూ అనుభవిస్తుంటాడు. ఈ అనుభవానికి సంబంధించిన అనుభూతికి మినహాయింపులు ఉండవు. భూలోకంలోని మానవులందరూ స్వర్లోక జీవులకువలె తాము పరమాత్మ అంశ అన్న నిరంతర స్పృహతో జీవిస్తుంటారన్నమాట. 'అతిమానస అవతరణం' ద్వారా ఈ ప్రక్రియ సాధ్యమవుతుందని శ్రీ అరవిందులు చెప్పి వున్నారు. దానికోసం వారు తమ తపస్సు మొత్తాన్ని ధారపోశారు. మనం చేసే ప్రతి పనినీ భగవంతుడు మన ఎదురుగా నిల్చొని చూస్తున్నాడన్న భావనతో చేస్తే చాలు, 'అతి మానస అవతరణం' సాకారమై భువి దివిగా మారిపోతుంది.

# వేదమంత్రాల శక్తికి మూలం?



మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అని ప్రశ్నించే వారు వేదమంత్రాల మహాబలానికి మూలం తెలుసుకోవాలి. వేదాల జ్ఞానసంపదనుబట్టే దాని గొప్పతనం అర్థమవుతుంది. సృష్టితోపాటు ఉద్భవించినట్టుగా భావిస్తున్న వేదవిజ్ఞాన సారాన్ని ఆనాటి మహర్షులే కనుక గ్రహించి మానవజాతికి అందించక పోయుంటే ఇవాళ భూమిపై ఈ కాస్తా ధర్మమైనా నిలిచేది కాదని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. అప్పుడు మానవుల జీవితాలు తెరచాపల్లేని నావల్లా అగమ్యగోచరం, నిరర్థకమేకాక నిస్సారమయ్యేవనీ వారంటారు. వేదవాఙ్మయం ఎప్పుడు, ఎలా పుట్టిందనడానికి ఇప్పటికే కొన్ని భావనలు ప్రచారంలోకి వచ్చాయి. ఎవరికి వారు ఏదో ఒక ఆధారాన్నిబట్టి నిర్ధారిస్తున్నారు. శాస్త్రీయ మూలాధారమే అత్యంత ప్రామాణికమవుతుంది. న్యూఢిల్లీకి చెందిన రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ వెలిబుచ్చిన ఇటీవలి ప్రతిపాదన ఈ కోణంలో ఆలోచింప చేసేదిగా ఉంది. ప్రపంచంలోనే అతిప్రాచీనమైన ఆధ్యాత్మిక తత్వంగా అద్వైత సిద్ధాంతాన్ని పేర్కొంటూనే, వేదమంత్రాలు సృష్టి ఆరంభంలో విశ్వశక్తి ప్రేరణతోనే అత్యంత ప్రాకృతికంగా ఆవిర్భవించినట్లు ఆయన తెలిపారు. వేదాలు అపౌరుషేయాలని (ఎవరూ రాయనివి) భారతీయ తత్వవేత్తలు ఏనాడో తేల్చారు. మన పౌరాణికాల ప్రకారం ప్రళయాలు-ప్రణవాలు (సృష్టి ఆరంభం) ఒక మహాకాలచక్రంలో భాగం. గత ప్రళయం తర్వాత కృతయుగంతో మొదలై త్రేతా, ద్వాపర, కలి యుగాల పిమ్మట మళ్లీ ప్రళయం సంభవిస్తుంది. ఈ కృతయుగ కాలం మొదట్లోనే శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చి, వేదాలను ఎత్తుకెళ్లిన సోమకాసురుడు అనే రాక్షసుని వధించి వాటిని రక్షించాడు. కాబట్టి, అవి తొలియుగం నాటికే వున్నట్టుగా భావించాలి. హైందవ విశ్వాసం మేరకు కృత(సత్య) యుగంతో సృష్టికర్త బ్రహ్మదేవుడే అన్న పౌరాణిక కథా వాడుకలో ఉంది. వేదాల సృష్టి ప్రారంభమై ఇప్పటికీ అనేక లక్షల సంవత్సరాలు అయింది. వేదనాగరికత క్రీ.పూ.1200 సంవత్సరం నాటిదని కొందరు, కాదు క్రీ.పూ.4000 సంవత్సరాల కిందటిదని మరి కొందరు భావిస్తున్నారు. వేదకాలం విషయంలో భిన్నాభిప్రాయాలున్నప్పటికీ అత్యధిక హైందవులు ఇవి అనాదిగా ఉన్నవేనని విశ్వసిస్తున్నారు. ప్రత్యేకించి ఎవరూ రాసినవి కాకపోయినా, లభ్యమవుతున్న సాహిత్య, చారిత్రకాది ఆధారాల మేరకు సంస్కృత భాషలోనే వేదవాఙ్మయమంతా గ్రంథస్తం అయిందన్నది స్పష్టం. అసలు, ఈ దేవభాష (సంస్కృతం)లోకి వేదాలు ఎలా రూపాంతరం చెందాయి? ఎవరూ రాయకపోతే వీటికి అక్షరరూపు ఎలా సిద్ధించింది? అన్న ప్రశ్నలకు రిటైర్డ్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ విపులమైన అభిప్రాయాన్నే వ్యక్తంచేశారు. కిందటేడాది (2018) అక్టోబర్ 1-7 మధ్య వెలువడిన యూనివర్సిటీ ఆయన పరిశోధనాత్మక వ్యాసం (సైన్స్, స్పిరిచువాలిటీ అండ్ గాడ్: యాన్ అటెంప్టెడ్ సింథసెస్) ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించింది. న్యూఢిల్లీలోని ఐఏఆర్ఐ (ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్)కు చెందిన డివిజన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఫిజిక్స్‌కు అధిపతిగా, డీన్‌గా పనిచేసి ఆయన రిటైరయ్యారు. వేదాలు అనాదిగా ఉన్నవన్న సనాతన వాదుల అభిప్రాయాన్ని ఏకీభవించే రీతిలోనే ఆయన అభిప్రాయం ఉండడం గమనార్హం.

సత్యమేవ జయతే


# పంటల బీమా.. అన్నదాతకు ఉంటుందా ధీమా..!

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగినప్పుడు రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టారు. 2019 ఖరీఫ్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చారు. ఇది ఏపీ వరకు మాత్రమే పరిమితం. పంటల బీమా పథకానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉచిత పంటల బీమా రైతుల్లో ధీమా పెంచింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలన్నింటికీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించింది. రుణాలు తీసుకునే రైతులకైనా, తీసుకోని వారైనా పంటల బీమా కింద ఒక రూపాయి చెల్లించి తాము పండిరచే పంటను బీమా చెల్లించుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఇ-పంటను నమోదు చేసే సమయంలోనే రైతు తన పేరును నమోదు చేయించుకోవచ్చు. దీంతో రైతులు పెద్దఎత్తున తమ పంటల్ని బీమా చేయించుకుంటున్నారు. 2018తో పోల్చుకుంటే 2021 బీమా చేయించుకున్న రైతుల సంఖ్య రెట్టింపు అయింది. 2018లో 16.69 లక్షల మందిగా ఉన్న రైతుల సంఖ్య ఇప్పుడు సుమారు 35 లక్షలు దాటినట్టు వ్యవసాయ శాఖ అంచనా. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడానికి నెల ముందు ప్రభుత్వం పంటల బీమా ప్రకటన ఇస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులు విధిగా పంటల బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇ-పంటలో నమోదు చేసుకోవడం అనివార్యం. రైతు భరోసా కేంద్రాల్లో చేయించుకోవాలి.

దీనికి ఆధార్ కార్డు కావాలి. సాగుదారుడి వివరాలు కావాలి. నోటిఫైడ్ ప్రాంతంలో నోటిఫై చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుంది. సాగుదారులందరూ గ్రామ సచివాలయంలోని వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏ, వీఆర్వో ద్వారా ఇ-పంటలో తమ పంటల్ని నమోదు చేయించుకోవాలి. కచ్చితమైన సమాచారం కోసం, ఏ పంటను సాగు చేశారో, ఎంత చేశారో తెలుసుకోవడానికి ఇది కచ్చితంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉచిత పంటల బీమా అమలుతో బీమా చేయించుకునే విస్తీర్ణం కూడా పెరిగింది. 2018 లో 18.57 లక్షల హెక్టార్లుగా ఉన్న బీమా విస్తీర్ణం 2019 నాటికి 30.98 లక్షల హెక్టార్లకు చేరింది.

అంటే దాదాపు 168 శాతానికి పైగా పెరిగింది. 2021లో సుమారు 35 లక్షల హెక్టార్లకుపైగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు విడివిడిగా నోటిఫికేషన్లు ఉంటాయి. పంటల బీమా బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్‌గా నియమించింది. దిగుబడి ఆధారంగా గుర్తించిన పంటలు (2021-2022లో) వరి, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న, మినుము, పెసర, కంది, వేరుశనగ (ర్షాధారం, వర్షాధారితం కానిది), పొద్దు తిరుగుడు, ఆముదం, చెరకు, పత్తి, మిరప, పసుపు, కొర్ర, ఉల్లి వాతావరణం ఆధారంగా గుర్తించిన పంటలు- పత్తి, అరటి, పసుపు, ఎర్ర మిరప, దానిమ్మ, వేరుశనగ, టమాటా, బత్తాయి, దాక్ష.

**రెండు రకాల బీమాలు..**

రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా, పునర్ వ్యవస్థీకరించిన వాతావారణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా అమలు చేస్తోంది.

**రెండు రకాల బీమాలు దిగుబడి ఆధారిత, వాతావరణ బీమాలు అమల్లో ఉన్నాయి..**

జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (జీసీఇఎస్) నిబంధనల ప్రకారం దిగుబడి ఆధారిత పంటల బీమా క్లెయిమ్స్‌ను, వాతావరణ ఆధారిత బీమా క్లెయిమ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వాతావరణ డేటా ప్రకారం పరిష్కరిస్తారు. క్లెయిమ్స్ పరిష్కారానికి బీమా కంపెనీలపై ఆధార పడకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పంట కోత ప్రయోగాలతో నిర్ధారణ- పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తారు. అకాల వర్షాలు, తుపానులు, వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు, పంట కోసిన తర్వాత 14 రోజుల లోపు పొలంలో ఆరబెట్టిన పంటకు అంటే పనల మీద లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్లాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే 72 గంటల్లోపల రైతువారి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా:..**

ఈ పథకంలో వాతావరణ అంశాల్కెన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, తేమ వాటిల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా అమలు చేస్తారు. ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా గుర్తించిన పంటలకు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చేస్తారు. ఏపీ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వారి వాతావరణ నివేదికను పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేస్తారు. రైతుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155251 నెంబర్‌కు ఉచితంగా ఫోన్ చేసి కనుక్కోవచ్చు. పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరిలో ప్రణాళిక శాఖ నుంచి నివేదికలు తీసుకుని మార్చి లేదా ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లిస్తారు.

పశువుల బీమా కోసం జగనన్న జీవక్రాంతి, పశుక్రాంతి, పశువుల బీమా పథకం అమల్లో ఉన్నాయి. గతంలో ఎకరానికి వరికి రూ. 7, 8 వందలు కట్టాల్సి వచ్చేది. ఇప్పుడది కేవలం ఒక్క రూపాయికే.. రైతులు పూర్తిగా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి. ఒక పంట పోతే మరోపంట పండిరచుకోవడానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది.

**రాష్ట్రంలో ప్రతి రైతునూ బీమా పరిధిలోకి తేవాలన్నదే లక్ష్యం**

రాష్ట్రంలో సాగుదార్లందర్నీ ఉచిత పంటల బీమా పరిధిలోకి తేవాలన్నది లక్ష్యమని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. ఏద్కైనా నష్టం జరిగినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా పరిహారానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను పరిష్కరిస్తాం. దీనివల్ల రైతులు ఒక పంట నష్టపోతే తర్వాత పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఈ పథకం సక్సెస్ కావాలంటే ఏమి చేయాలి**

ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలి. చాలా మంది రైతులకు ఉచిత పంటల బీమా పథకం ఉందని తెలియదు. కొందరికి అవగాహన ఉన్నా ఇది వచ్చేదా, చచ్చేదా అనే ధోరణిలో రైతులుంటున్నారు. అందువల్ల అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

ఇ-పంటలో నమోదు చేసే రోజే రూపాయి కట్టించుకుని బీమా చేయాలి. గ్రామ వ్యవసాయాధికారికి ఆయా గ్రామాల్లో ఉండే వాస్తవసాగుదెవరో తెలుసుగనుక ఆ ధృవపత్రాలు, ఈ ధృవపత్రాలంటూ చికాకు పెట్టకుండా నమోదు చేయాలి. పంట నష్టం అంచనా వేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా తక్షణమే ఇ-పంట ఆధారంగా నష్టాన్ని లెక్కించి రైతుల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం, మదింపు హేతుబద్ధంగా ఉండాలి. నష్టం అంచనాకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**రైతుల కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో కొన్ని..**




1. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతు కుటుంబాలు (26-11-2019 నాటికి) 45,82,505
. వీరిలో భూమి ఉన్న రైతు కుటుంబాలు : 44,57,732
. భూమి లేని కౌలు రైతు కుటుంబాలు : 1,24,773
. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మొత్తం : రూ. 5,230.24 కోట్లు
. త్వరలో లబ్ధి పొందనున్న రైతు కుటుంబాలు : 2,14,538
2. ధరల స్థిరీకరణ నిధి : రూ. 3 వేల కోట్లు
3. ప్రకృతి విపత్తుల నిధి : రూ. 4 వేల కోట్లు
(ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు)
4. ముఖ్యమంత్రి అధ్యక్షతన అగ్రిమిషన్ ఏర్పాటు
5. ఆయిల్ ఫాం రైతుల గిట్టుబాటు ధరకు కేటాయించిన మొత్తం: రూ. 85 కోట్లు
6. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోల) సంఖ్య పెంపు: 171 నుంచి 271కి పెంపు
7. 45 వేల టన్నుల అరటి, 2 వేల టన్నుల మామిడి ఎగుమతి లక్ష్యం
8. బిందు సేద్యాన్ని 2.04 లక్షల హెక్టార్లకు పెంపు
9. రూ. 200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో విత్తన, ఎరువుల పరీక్షా కేంద్రాలు
10. తెగుళ్ల బారినపడ్డ కొబ్బరి చెట్ల తొలగింపునకు చెట్టుకు రూ. 1,000 సాయం
11. సరుగుడు, సుబాబుల్, జామాయిల్ రైతులకు సాయం
12. రైతు దినోత్సవంగా వైఎస్ జయంతి (జూల్కె -8)
13. కౌలు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు-2019
14. ఉచిత పంటల బీమా పథకానికి రూ. 2,163 కోట్లు
15. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్, 17 లక్షలకూ పైగా రైతులకు లబ్ధి
16. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7 లక్షల సాయం
17. రైతులకు వడ్డీ లేని రుణాల పథకం
18. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ రద్దు
19. శనగ రైతులకు క్వింటాల్‌కు రూ. 15 వందల చొప్పున మార్కెట్ వ్యత్యాస ధర చెల్లింపు
20. ఉచిత బోర్ల పథకం కింద 200 రిగ్గులను కొనుగోలుకు నిర్ణయం
21. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగి, వేర్‌హౌస్ ఏర్పాటుకు చర్యలు
22. త్వరలో సహకార రంగంలోని డ్కెరీలకు పాలు పోసే రైతులకు లీటరుకు రూ. 4 బోనస్
23. సహకార సొసైటీల ఆధునీకరణ, అభివృద్ధికి రూ. 120 కోట్లు
24. ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు
25. త్వరలో చిరుధాన్యాల బోర్డు
26. ఆచరణలోకి రానున్న వ్యవసాయ ఉత్పాదకాల దుకాణాలు
27. త్వరలో బయోపెస్టిసైడ్స్ నియంత్రణ చట్టం
28. స్కూలు విద్యార్థుల కోసం స్థానిక రైతుల నుంచే కోడిగుడ్ల కొనుగోలుకు చర్యలు
29. టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు పకడ్బందీ ఏర్పాట్లు
30. పగటి పూటే 9 గంటల విద్యుత్

ఆకుల అమరయ్య, సీనియర్ జర్నలిస్టు

# పండ్ల తోటల్లో చేపట్టవలసిన పనులు, సూచనలు..!

మామిడి పాదుల్లో కలుపు లేకుండా చేయాలి. ఆకు జల్లెడ గూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్ళను నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేత ఆకులు తినే ఆకుతేలు, బూడిద రంగులో ఉండే ముక్కు పురుగు, లేత ఆకుల నుండి రసం పీల్చే తేనె మంచు పురుగు, ఆకులను కత్తిరించే పెంకు పురుగు, రెమ్మ తొలిచే పురుగు, ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.



ఆకులపై వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చలు, ఆకు అంచులను, చివరలను బూడిద రంగులోనికి మార్చే పెస్టలోషియా, ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చరోగం ఉధృతిని గమనించి అవసరమైతే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ చొప్పున పిచికారి చేయాలి. ప్రధాన కొమ్మలపై నిద్రావస్థలో ఉన్న మొగ్గలు చిగురిస్తాయి. వీటిని తొలగించాలి. అరటి తోటలలో కలుపు లేకుండా జాగ్రత్తపడాలి. తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను ఎప్పటికప్పుడు కోసివేయాలి. ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే ప్రొపికొనజోల్ 0.1 శాతం లేదా టెబుకొనజోల్ ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 1.4 మి.లీ. ఒక లీటరు నీటికి కలపి రెండు మూడుసార్లు 25 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి. తెల్లచక్కెరకేళి రకానికి రెండవ దఫా ఎరువులు వేయాలి. నిమ్మలో ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డోమిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. మంగునల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్గైట్ లేదా ఇథియాన్ ఏ 1 మి.లీ. లేదా ఫెన్జాక్విన్ ఏ 1 మి.లీ. లేదా స్పైరోమెసిఫిన్ ఏ 0.8 మి.లీ. గోలీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. కాండం మొదల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కందెన మచ్చ తెగులు (గ్రీజీ స్పాట్) నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా టెబుకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.ామలో ఎండుతెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు మొదలు పాదుల్లో పోయాలి. పశువుల ఎరువుతోపాటు ఒక్కొక్క మొక్కకు 250 గ్రా. వేపపిండి-నులిపురుగుల గ్రుడ్లను ఆశించి నష్టపరిచే పాసిలోమైసెస్ లిలేసినస్ శిలీంద్రము 25 గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ గుళికలు 60 గ్రా. వేయాలి. సపోటాకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పూత మొదలయ్యేటప్పుడు మొగ్గ తొలుచు పురుగు నివారణకు వేపగింజల కషాయం 5% లేదా వేపనూనె (0.15%) 5 మి.లీ./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నపుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి చిగుర్ల దశలో పురుగు మందులను మార్చి పిచికారీ చేయాలి. దానిమ్మ తోటల్లో అంతరకృషి చేసి, చెట్ల పాదుల్లో త్రవ్వకం చేసి కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలి.

రేగులో కాయదొలుచు పురుగు నివారణకు పాలిట్రిన్ 1 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 2-3 దఫాలుగా బఠాణి గింజ సైజు నుండి 10 రోజుల వ్యవధిలో అవసరం మేరకు మందులను కాయ పక్వానికి రావటం మొదలయ్యే ముందు వరకు పిచికారి చేయాలి.

బొప్పాయిలో సూక్ష్మధాతులోప నివారణకు 2.5 గ్రా. జింక్ సల్ఫేట్ మరియు 1 గ్రా. బోరాక్స్ లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలి. పండు ఈగ నివారణకు మిథ్కెల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4%--%5 చొప్పున అమర్చాలి. బొప్పాయిలో జూల్కె-ఆగష్టు నెలల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ఒక మొక్క నుండి సంవత్సరానికి 700-800 గ్రా. పపెయిన్ లభ్యమవుతుంది. పపెయిన్‌ను తీసిన కాయలను టూటీ ఫ్రూటీ తయారీకి ఉపయోగించవచ్చు. సీతాఫలంలో పిండినల్లి నివారణకు 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆస్ట్రేలియన్ అక్షింతల పురుగులను (బదనికలు) తోటలలో వదలాలి. 50 గ్రా. ఫాలిడాల్ పొడి మందును చెట్టు పాదులో వేయాలి. ద్రాక్ష తోటలలో పక్షికన్ను మరియు బూడిద తెగలు కన్పించిన వెంటనే డ్కెఫెన్‌కొనజోల్ 25% ఇ.సి. 0.6 మి.లీ./లీ. గాని లేదా టెబుకొనజోల్ 25.9 యం/యం ఇ.సి.- 0.25 మి.లీ./లీ. లేదా క్రిసోక్సిమ్ మిథ్కెల్ 44.3% ఎస్.సి.-.6 మి.లీ./లీ. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 25%టెబుకొనజోల్ (50%) 75 డబ్ల్యు.పి. 0.25 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉసిరిలో తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పనసలో కాయలను కోసిన తరువాత ఎండిన రెమ్మలను తీసివేసి కాండం మీద వెలుతురు పడే విధంగా కొమ్మలను కత్తిరించి మరల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 3 గ్రా. చొప్పున పిచికారి చేసుకొని ఎరువులను వేసి తడిపెట్టాలి.


తోటపంటలు:జీడిమామిడి తోటలలో జూల్కె నెలలో కొమ్మ కత్తిరింపులు చేయనట్లయితే ఈ నెలలో చేసుకోవాలి. జూల్కె నెలలో ఎరువులు వేయడం కుదరని పక్షంలో ఈ నెలలో వేసుకోవాలి. వర్షాధార జీడి తోటలలో మొక్కకు వేయవలసిన మొత్తం మోతాదు ఎరువులను ఒకేసారి వేసుకోవాలి. కొబ్బరి చెట్టుపైభాగము శు భ్రం చేసుకోవాలి. అవసరమైనచో నీరు పెట్టవలెను. కొబ్బరిపై ఆశించు ఎర్రముక్కు పురుగు, మొవ్వు కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**ఎర్రముక్కు పురుగు యాజమాన్యము:** ఈ పురుగు ఆశించి చనిపోయిన మానులను సత్వరమే నరికి, చీల్చి తగులబెట్టాలి. ఎర్రముక్కు తల్లి పురుగులను గుంపుగా ఆకర్షించు కృత్రిమ ఎరను బక్కెట్లో ఉంచి, కొబ్బరి చెట్టు కాండమునకు 1 1/2 మీటర్ల ఎత్తులో అమర్చినచో, ఎర్రముక్కు తల్లి పురుగులు ఆకర్షితమయ్యి, బక్కెట్ లోపల గల విషాహారములో పడి చనిపోతాయి. సగం డొల్ల అయిన కాండములోని చెత్త, కుళ్ళు పదార్ధమును శుభ్రం చేసి, పుండుపై కోల్‌తార్ లేక జపాన్ బ్లాక్‌ను పూతగా పూయాలి. చెట్టు తొఱ్ఱను సిమెంట్, ఇసుక, కంకర రాళ్ళ మిశ్రమముతో పూడ్చినచో, చెట్టు బలంగా ఉండి, పెద్ద గాలులు వచ్చినపుడు పడకుండా ధృఢంగా ఉంటుంది.



**మొవ్వుకుళ్ళు తెగులు యాజమాన్యం:** మొవ్వుభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వుభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి.

**జీవనియంత్రణ పద్ధతి:** కొబ్బరి మొక్క మొవ్వుభాగంలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి. మొక్క వయస్సును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రా. ఒక సంవత్సరం మొక్కకు 10 గ్రా. అదే విధముగా 2,3,4,5 మరియు 5 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు గల మొక్కలకు 75,100,150,200 గ్రా. సుడోమోనాస్ టాల్క్ పొడిని వేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వుభాగం తడిచేలా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. నల్చమచ్చ తెగులు యాజమాన్యం: కొబ్బరి కాండముపై ఎటువంటి గాయము కలిగించరాదు. ఈ తెగులు లక్షణాలు కాండముపై కనిపించిన వెంటనే, ఆ భాగముపై ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని పేస్ట్‌గా తయారుచేసి పూయవలెను (50 గ్రా. పొడికి 25 మి.లీ. నీటిని కలిపిన పేస్ట్ తయారగును). తమలపాకు మొదటి సంవత్సరం తమలపాకు తోటలలో అవిశ మొక్కల మధ్య సాళ్లను చేసి సాళ్ల మధ్య మట్టిని చెక్కి అవిశ మొదళ్ల వద్దవేసి, కయ్యలు చేసి వాటి వద్ద 5 సెం.మీ లోతు 20 సెం.మీ దూరంలో ఎకరాకు 20,000 తమలపాకు తీగలను ఎన్నుకొని (6 నుండి 8 కణుపులు ఉండేటట్లు) నాటాలి. తీగలను నాటే ముందు 0.5 శాతం బోర్డో మిశ్రమం 250 పి.పి.ఎం. స్ట్రెప్టోసైక్లిన్ (250 మి.గ్రా లీటరు నీటికి) కలిపిన ద్రావణంలో 15-30 నిమిషాలు ముంచి శుద్ధిచేసి (100%×%20 సెం.మీ. దూరంలో) నాటుకోవాలి. విత్తనపు తీగను ఆరోగ్యవంతమైన తోట నుండి సేకరించాలి. తీగ నాటుటకు ముందే నీరు పెట్టడానికి అదే విధంగా మురుగు నీరు పోయే కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. 8-10 మీ. పొడవు సాలుకు ఒక పులక కాలువ ఉండేలా చూసుకోవాలి. అవిశలో కాండం తొలుచు పురుగు నివారణకు దీపపు ఎరలను ఏర్పాటు చేయాలి. రెండవ సంవత్సరం తోటలలో మొదటి సంవత్సరపు తోటలలో చేపట్టిన పనులు చేయాలి. ఆకులను ప్రతి నెలలో ఒకసారి కోయాలి. దానితో పాటుగా తీగలను దింపకం చేయాలి.



క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ (మధ్యకాలిక రకాల) నారును పోసుకొనే సమయం. కాప్సికం పాలీహౌస్‌లో సాగు చేసుకొనే కాప్సికం నారును నాటుకోవాలి. వంగ మరియు బెండ పంటలలో మొవ్వు మరియు కాయతొలుచు పురుగు నివారణకు తలవాల్చిన కొమ్మలను త్రుంచి, పుచ్చు కాయలను ఏరి నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా సైపర్ మెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటిలో కలిపి రెండుసార్లు 10 రోజుల వ్యవధిలో కాయలు కోసిన తర్వాత పిచికారీ చేయాలి. కందకు రెండవ పక్షంలో (80 రోజులకు) రెండవ దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. అన్నబేధి 5 గ్రా., నిమ్మఉప్పు 1గ్రా., జింక్ సల్ఫేటు 3 గ్రా., మెగ్నీషియం సల్ఫేటు 3 గ్రా., ఎలిగారం (బోరాన్) 3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో 2 నుండి 3 సార్లు పంటపై పిచికారి చేయాలి. వర్షాకాలంలో ఆకుమచ్చ తెగులును గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మునగ వార్షిక రకాలకు ఎకరానికి 250 గ్రా. గింజలను పాలిథీన్ సంచులలో గాని నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. పాలిథీన్ సంచులలో విత్తిన విత్తనాలను 35-40 రోజుల తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. విత్తనాలు మొలకెత్తడానికి 10-15 రోజుల సమయం పడుతుంది. బహువార్షిక రకాలను కూడా ఈ నెలలో నాటుకోవచ్చు. బహువార్షిక రకాలను 5-8 సెం.మీ. మందం మరియు 90-100 సెం.మీ. పొడవు గల కొమ్మ కత్తిరింపుల ద్వారా వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు కావాలి. పెండలంలో నాటిన 4045 రోజుల తరువాత కూలీలతో కలుపు తీయించాలి. రెండవ దఫాగా ఎకరానికి 28 కిలోల యూరియా, 18 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి తేలికపాటి తడి ఇవ్వాలి. చేమగడ్డలో వర్షాలు అధికమై గాలిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు త్వరగా వృద్ధి చెంది, ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి 20 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసి తెగులును అరికట్టవచ్చును. ఉల్లిలో బోదెలు 30 సెం.మీ. ఎడంలో చేసి బోదెకు రెండువైపులా 10 సెం.మీ. ఎడంలో నాటుకోవాలి. నారును 20 మి.లీ. మలాథియాన్ 10 గ్రా. కార్బెండజిమ్ 10 లీ. నీటిలో కలిపిన ద్రావణంలో 20 నిమిషాలు ముంచి నాటితే చీడపీడల బాధ తగ్గుతుంది. ఖరీఫ్ కాలంలో ఆగష్టు నెలలో మొదటి 15 రోజుల్లో, రబీలో డిసెంబర్ మొదటి పక్షంలో నాటుకుంటే మంచి దిగుబడులు వస్తాయి. కర్రపెండలం మొక్క చుట్టూ మొలిచిన కలుపును కూలీలతో తీయించి, మిగతా కలుపును ఎద్దులతో నడిచే గొర్రుతో లేదా పవర్‌వీడర్‌తోగాని అంతరకృషి చేయాలి. రెండవ పక్షంలో (నాటిన 60 రోజులకు) రెండవ దఫా ఎకరాకు 8 కిలోల నత్రజని మరియు 8 కిలోల పొటాష్ ఎరువులు (17.5 కిలోల యూరియా మరియు 13.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) మొక్కకు రెండువైపులా గుంతల్లో వేసి మట్టితో కప్పాలి. ఎరువులు వేసిన వెంటనే తేలికపాటి తడి ఇవ్వాలి. మొక్కకు బలంగా ఎదురెదురుగా వున్న రెండు కొమ్మలను ఉంచి మిగిలిన వాటిని తొలగించాలి. ప్రతి మొక్క చుట్టూ గొప్పు చేసి, మొక్క మొదట్లోకి మట్టిని ఎగదోయాలి. తెల్లదోమను నివారించడానికి డ్కెమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని 15%--%20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**పూల తోటలు:**గులాబి తోటల్లో వచ్చే నల్లమచ్చ మరియు ఆకు తినే పురుగు నివారణకు మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బెండజిమ్ 1 గ్రా. మరియు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. చామంతిలో నీరు నిలువ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా వాము పంటకు నేలను 2-3 సార్లు దున్ని తయారుచేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 5 టన్నుల పశువుల ఎరువుతో పాటు, 15 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి. పసుపులో కలుపుతీత, అంతర కృషి చేపట్టాలి. విత్తిన 30 రోజులకు మొదటి దఫా నత్రజని ఎరువు యూరియా రూపంలో ఎకరానికి 50 కిలోలు అదే మోతాదు వేపపిండితో కలిపి వేయాలి. అధిక తేమ శాతం వల్ల ఆశించే ఇనుపధాతు లోపమును 10 లీటర్ల నీటికి 50 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్/100 గ్రా. అన్నబేధిని 5 గ్రా. నిమ్మఉప్పుతో పాటు 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. ఆకులు ముదురు, లేత ఆకుపచ్చ చారలతో కనిపించినప్పుడు జింకుధాతు లోపముగా గుర్తించి లీటరుకి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌ను 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. పొగచూరు లక్షణాలతో నల్లి సోకినట్లయితే 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 5 మి.లీ. డ్కెకోఫాల్ లేదా 3 మి.లీ. జోలోన్ మరియు 0.5 మి.లీ. జిగురు లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు ఆశించినట్లయితే తగు సస్యరక్షణ చేపట్టాలి. మిరపలో సాలు తోటలకై రెండవ వారం వరకు విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చును. జూల్కెలో ఎదబెట్టిన సాలు తోటల్లో ఒత్తు పీకి, పాదుల మధ్య 30-45 సెం.మీ. దూరం ఉండేటట్లు చూడాలి. మొదటి దఫా ఎరువులను (65 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. ఆరువారాల వయస్సుగల నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. సూటి రకాల్కెతే పాదుకు రెండు మొక్కలు, సంకర రకాల్కెతే పాదుకు ఒక మొక్క చొప్పున నాటుకోవాలి. సాళ్ళ మధ్య 75 సెం.మీ., పాదుల మధ్య 30-45 సెం.మీ. ఎడం ఉండేటట్లు చూసుకోవాలి. నాటుటకు 10 రోజుల ముందే పొలంచుట్టూ 2-3 వరుసలలో జొన్న/ మొక్కజొన్నను రక్షక పంటగా విత్తుకోవాలి. పొలంలో అక్కడక్కడ ఆముదం, బంతి మొక్కలను ఆకర్షక పంటలుగా వేయాలి. నారువేర్లను ఇమిడాక్లోప్రిడ్ (5 మి.లీ./10 లీ.) మరియు కార్బెండజిమ్ (10 గ్రా./10 లీ.) కలిపిన మందు ద్రావణంలో 20 నిమిషాలు ముంచిన తరువాత నాటుకోవాలి.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామా నుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహోన్నత భక్తులు%ొా% సమతామూర్తి%ొా% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ొా%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్యునికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది.

కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది.

"ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాధేయపడేవాడు. ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు. ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు–

"స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడ ములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయ లేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద వైష్ణవుడు.

"సరే నీకు తెలిసిన విష్ణు సహస్రనామ శ్లోకాలని చెప్పు" అన్నారు రామానుజులవారు.

ఆ వైష్ణవుడు ఎంతో ఇబ్బందిగా "విశ్వం విష్ణు వషట్కారో భూత భవ్య భవత్ ప్రభు:, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు.

అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు.

ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడు తుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసా రు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు.

కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ొా% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

"స్వామీ! మీ కటాక్షం వలన ఆ పిల్లవాడు రోజూ నాకు ప్రసాదం అందచేస్తున్నాడు. అం దువల్ల నా పిల్లలు సరిపడినంత పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఇక ఆల య అధికారులతో గొడవలు ఎందుకని కోవెల దగ్గర గృహం నుండి నేను ఇక్కడికి వచ్చేసా ను. నేను మీకు సదా కృతజ్ఞుడను. మీరు చెప్పిన విధంగా రోజూ నేను "భూతభృతే నమ:" జపాన్ని చేస్తున్నాను." అన్నాడు.

అతని మాటలు విన్న రామానుజులు ఆశ్చర్యచకితులయ్యారు. "ఎవరా పిల్లవాడు? వాని పేరేమిటి?" అని అడిగారు.

"ఆ పిల్లవాడు తాను రామానుజాదాసుడనని చెప్పాడు స్వామీ" అన్నాడు వైష్ణవుడు. రామానుజాచార్యులవారికి అంతా అర్థమయింది. 'భూత భృత్' నామానికి అర్థం 'సమస్త జీవుల'ని పోషించువాడు అని అర్థంకదా! రామానుజుల వారి ఆజ్ఞానుసారం 'భూత భృత్'ను పఠించిన వైష్ణవుడి ఆకలి బాధలను తీర్చారు ఆ రంగనాథస్వామి.

ఇంతకీ ఆ బాలుడు ఇంకెవ్వరు సాక్షాత్ శ్రీరంగనాథుడే అని తెలుసుకున్నారు శ్రీరామా నుజాచార్యులు. బాలుడి రూపంలో రంగనాథుడి దర్శనం రోజూ పొందుతున్న ఆ వైష్ణవు డి అదృష్టానికి పరవశులయ్యారు రామానుజులవారు.

# పాదోదకం పావనం శుభం



సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం.

దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శు భం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్ఛారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది. తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పథం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" అనుకుంటూ మొదటిసారి, "నారాయణ స్వాహా" అంటూ రెండోసారి, "మాధవాయ స్వాహా" అనుకుంటూ మూడోసారి తీర్థాన్ని తీసుకోవా లి. ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేం ద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్థ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని. వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.


### తీర్థం ఇలా తీసుకోవాలి

ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే%.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి. మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీయం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. వేసుకున్నాక ఎడమ చేతిలో ఉన్న మడతపై కుడిచే తిని ఉంచి, చూపుడు వేలు ఏమాత్రం తగలకుండా, బొటన వేలుని నడిమి వేలు క్రింది కణుపునకు గట్టిగా నొక్కిపెట్టి, తీర్థం క్రిందన పడకుండా, నోటి నుంచి జుర్రుకుంటున్నట్టు శబ్దం రాకుండా చూసుకుంటూ, సంబంధిత దైవ నామాలను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో తీర్థాన్ని తీసుకోవాలి.

### తీర్థాన్ని తీసుకోకూడని సందర్భాలు

నొసట విభూతిగానీ కుంకుమగానీ లేనప్పుడు తీర్థ ప్రసాదాన్ని తీసుకోకూడదు. అంటు, పురుడు, మైల ఉన్నప్పుడు తీర్థం తీసుకోకూడదు. స్త్రీలు నెలసరి సమయంలో తీసుకోకూడదు. అపరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటే స్నానాదికాలు ముగించుకోకుండాను, మల మూత్రాదులు అయినాక కాళ్ళు చేతులు కడుక్కోకుండాను తీర్థ సేవనం చేయకూడదు. తీర్థప్రసాదం ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నా అతి పవిత్రమైనది. లాభకరమైనది మంగళకరమైనది.

# రాశిఫలాలు




జ్యోతిషం అంటే నమ్మకం. మనకు అంతా మంచే జరగాలని కోరుకుంటాం. అందువల్ల ఈరోజు మన రాశి ఫలాలు ఎలా ఉన్నాయని చూసుకునే వారు చాలామంది ఉంటారు. అలాంటివారికోసం నేటి రాశి ఫలాలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**మేషం**
మిక్కిలి ధైర్య సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శతృబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**వృషభం**
శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. దూర బంధువులతో కలుస్తారు. తద్వారా లాభాలు ఉంటాయి. విదేశయాన ప్రయత్నాలు సంపూర్ణంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభయోగం ఉంటుంది. అన్ని విషయాల్లో విజయాన్ని సాధిస్తారు.

**మిథునం**
ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబంలో ఆనందోత్సాహాలు లభిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. సమాజంలో గౌరవం లభిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు. ప్రతివిషయంలో అభివృద్ధి ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు.

**కర్కాటకం**
మానసిక ఆనందం లభిస్తుంది. గతంలో వాయిదా వేయబడిన పనులు పూర్తవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. వృత్తిరీత్యా అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. కొన్ని జఠిలమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**సింహం**
విదేశయాన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అనారోగ్య బాధలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టం ఏర్పడే అవకాశం ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తవహించడం మంచిది. అనవసర వ్యయప్రయాసలు ఉంటాయి. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు.

**కన్య**
బంధు, మిత్రులతో కలుస్తారు. నూతన గృహనిర్మాణ ప్రయత్నం చేస్తారు. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. శతృబాధలు దూరమవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

**తుల**
బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. గృహంలో జరిగే మార్పుల వల్ల ఆందోళన చెందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

**వృశ్చికం**
ఇంతవరకు అనుభవించిన కష్టాలన్నీ క్రమేణ తొలగిపోతాయి. నూతనకార్యాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులతో కలిసి సరదాగా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. గొప్ప వ్యక్తిని కలుస్తారు.


**ధనుస్సు**
కొన్నిముఖ్యమైన పనులు వాయిదా వేసుకుంటారు. మానసిక చంచలంతో ఇబ్బంది పడతారు. సోమరితనం ఆవహిస్తుంది. పిల్లలపట్ల మిక్కిలి జాగ్రత్తవహిస్తారు. కొన్ని మంచి అవకాశాలను కోల్పోతారు. ఆర్థిక పరిస్థితిలో మార్పులుండవు.

**మకరం**
అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలు ఉన్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేకపోతారు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం ఉంది. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. రుణప్రయత్నాలు చేస్తారు.

**కుంభం**
ప్రయాణాల వల్ల లాభాన్ని పొందుతారు. స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండటం మంచిది. ఒక అద్భుత అవకాశాన్ని కోల్పోతారు. నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. నూతన కార్యాలు వాయిదా వేసుకోకతప్పదు.

**మీనం**
నూతన వస్తు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో విశేషలాభాన్ని ఆర్జిస్తారు. మంచివారితో స్నేహం చేస్తారు. అంతటా సుఖమే లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. బంధు, మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి.

# వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః



పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవసరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

# ఉత్తమ ఇల్లాలు



**మణిభద్ర అగ్రహారంలో ఉండే దేవశర్మకు మతి చలించింది. 'అంతా విచిత్రమే' అని గొణుక్కుంటూ దేశాటన చేస్తుండేవాడు. అతనికి'అంతా దైవాధీనం', 'ఎవరికెవరూ లేరు' అని గొణుక్కునే మరో ఇద్దరు పిచ్చివాళ్లు తోడయ్యారు. దైవాధీనానికి అనుకోకుండా రాకుమారి మాలతితో పెళ్లయింది. ఆ తరువాత అడవిలో ఒక మర్రిచెట్టు వద్దనుంచి మాలతిని రక్షించారు వాళ్లు ముగ్గురూ."నాన్నా! ఎందుకలా చేశారు? దైవ సపర్య చేయాలని చెప్పి.. నన్ను అర్ధరాత్రివేళ చీకట్లో తీసుకువెళ్లింది అందుకా?! ఆవేళ జరిగింది పూజ కాదా?! నా పెళ్లా?! ఇలాంటి పరువు తక్కువ పని ఎందుకు చేశారు?!" తీవ్రంగా ప్రశ్నించింది మాలతి.సమాధానం చెప్పలేక తల దించుకున్నాడు మందపాలుడు. కూతురు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తల్లి ఇలా చెప్పుకొచ్చింది.**

"నీ చిన్నతనంలో మన రాజ్యానికి విదేశాలనుంచి గొప్ప జ్యోతిషుడు వచ్చాడు. మీ నాన్నగారు నీ జాతకాన్ని ఆయనకు చూపించారు. ఆయన మనకు తెలియని భాషలో ఏదో రాసి ఇచ్చారు. అప్పుడు మీ నాన్నగారు ఆ భాష తెలిసిన ఒక పండితుణ్ని రప్పించి.. అందులో ఏముందో చదివించారు. అందులో నీ మొదటి భర్త పెళ్లినాడే మరణిస్తాడని, నీకు రెండోపెళ్లి తప్పదని రాసి ఉన్నది. నీకు వైధవ్యదోషం తప్పించేందుకే మీ నాన్నగారు ఆ పిచ్చివాడికిచ్చి నీకు మొదటి పెళ్లి జరిపించారు" అని చెప్పింది.ఇంతలోనే ఏమనిపించిందో ఏమో కానీ మహారాజు వైపు తిరిగి.."ఇప్పుడు జరిగింది చూస్తుంటే అంతా తారుమారుగా ఉంది. పోనీ మరోసారి ఆయనేం రాశారో చదివించకూడదా ప్రభూ!" అన్నది మహారాణి."నిజమే!" అంటూ మందపాలుడు అప్పటికప్పుడు ఆ భాష తెలిసిన మరో పండితుని కోసం కబురు చేశాడు.ఆ పండితుడు వచ్చి జాతక ఫలితాన్ని చదివాడు.

"ఇంతకుముందు చదివిన వారెవరో కానీ కొంచెం తికమక పడ్డట్లుగా ఉన్నారు మహారాజా! యువరాణిగారి భర్త చక్రవర్తి అవుతాడని ఇందులో రాసి ఉంది. రెండోసారి పెళ్లాడాలని ప్రయత్నించినవాడు వెనువెంటనే చస్తాడట" అన్నాడాయన."ఇది కూడా తప్పే! మొదటిసారి పెళ్లాడింది ఈ పిచ్చివాణ్ని. వీడు చక్రవర్తి అవుతాడా?!" విసుగ్గా అన్నాడు మందపాలుడు.

"చక్రవర్తి కాకపోయినా, వెర్రివాడయినా నా భర్తను నేను విడిచిపెట్టలేను. రెండోసారి మీరు జరిపింది నిజమైన పెళ్లి కాదు. నాన్నా! దయచేసి చెప్పండి.. ఈ ముగ్గురిలో నా భర్త ఎవరు?" దీనంగా అడిగింది మాలతి.మందపాలుడు అయోమయంగా ముఖం పెట్టాడు."అమ్మాయీ! ఆవేళ చీకటిలో నేను ముఖం సరిగా చూడలేదు. వాళ్లలో నిన్ను పెళ్లాడింది ఎవరో పోల్చుకోలేను. అయినా పిచ్చివాణ్ని వరించి నువ్వేం సుఖపడతావమ్మా?! హాయిగా మరో పెళ్లి చేసుకో. లేదంటే నువ్వు మాకు బరువు కాదు" అన్నాడు వేదనగా."వద్దు నాన్నగారూ! నేను నా భర్త ఎవరో తెలుసుకోవాలి. ఆయననే సేవించి నా జన్మ చరితార్థం చేసుకోవాలి".. దృఢంగా చెప్పింది మాలతి.ఆ తరువాత 'అంతా విచిత్రం, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అని ఎప్పుడూ పలికే ఆ పిచ్చివాళ్లు ముగ్గురినీ కోటలో ప్రవేశపెట్టారు. ఎందరో రాజవైద్యులు వారి పిచ్చి కుదర్చాలని ప్రయత్నిస్తున్నారు. రాకుమారిగా భోగాలు అనుభవించాల్సిన మాలతి, నారచీరలు ధరించి విరాగిణిలా మారి.. వాళ్లను సేవిస్తుండేది.కొంతకాలం బాగానే గడిచింది. ఒకరోజు తెల్లవారేసరికి ఆ ముగ్గురూ కోటలోనుంచి మాయమయ్యారు. విరాగిణిగా మారిన మాలతి కూడా ఎవరికీ తెలియకుండా వాళ్లను వెతుక్కుంటూ బయలుదేరింది.అనేక గ్రామాల్లో సంచరించి, ఎన్నో కష్టాలు భరించిన తరువాత.. ఆమె కృషి ఫలించింది. ఒక గ్రామంలో వాళ్లు ముగ్గురినీ ఆమె కనుక్కున్నది. మళ్లీ వాళ్లకు సేవలు చేయడంలో నిమగ్నమైంది. ఆ గ్రామంలోని ప్రజలే ఆ ముగ్గురికీ ఆహారం సమకూర్చి పెడుతుండేవారు.

అలా ఉండగా ఒకసారి ఆ గ్రామానికి.. దేశాటనలో ఉన్న భట్టి విక్రమార్కులు వచ్చారు. ఆ పిచ్చివాళ్లను, మాలతిని చూసి.. అసలు సంగతేమిటో తెలుసుకోవడానికి వాకబు చేయసాగారు.

"అమ్మాయీ! నిన్ను చూస్తుంటే గొప్పింటి బిడ్డలా ఉన్నావు. నీకింత కష్టం ఎందుకు వచ్చింది?! వీరు విక్రమార్క మహారాజులవారు వీరితో చెప్పుకో అమ్మా!" అన్నాడు భట్టి.

విక్రమార్కునికి మరోసారి నమస్కారం చేసి..

"మహాప్రభూ! నేను నా కష్టాన్ని ఎవరితోనూ చెప్పాలని అనుకోలేదు. కానీ, మీరు నా తండ్రిలాంటి వారు. మీతో చెప్పకుండా ఉండటం మంచిది కాదు కనుక, చెబుతున్నాను" అంటూ మాలతి తన కథనంతా వివరంగా చెప్పింది.

పూర్తయిన తరువాత..

"ప్రభూ! వీళ్ల ముగ్గురిలో నా భర్త ఎవరో మీరే నిరూపించి చెప్పాలి" అని కోరింది.

"అమ్మాయీ! నీ కష్టాన్ని తొలగించకుండా మేం ఉజ్జయినికి తిరిగి పోయేది లేదు" అని విక్రమార్కుడు అభయమిచ్చాడు.

**ఆ ముగ్గురినీ తేరిపార చూసి..**

"ప్రభూ! వీళ్లను చూస్తే కులీనుల్లా ఉన్నారు. సామాన్యులు మాత్రం కాదు. ముఖ్యంగా దైవాధీనాన్ని ఎక్కడో చూసినట్లుంది. కానీ, ఎందుకు వీళ్లిలా పిచ్చివాళ్లుగా మారారో తెలుసుకుంటే తప్ప ఈ చిక్కుముడి విడిపోదు" అన్నాడు భట్టి."పోనీ ఒక్కసారి వాళ్లనే పలకరించి చూడకూడదా?!" అన్నాడు చిరునవ్వు చిందిస్తూ విక్రమార్కుడు.

భట్టి వాళ్లతో మాట్లాడాలని ప్రయత్నించాడు. కానీ, వాళ్లు ముగ్గురూ అదే పాత పాట పాడారు. 'అంతా విచిత్రమే, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అన్న మూడు మాటలూ తప్ప మరో మాట లేదు.

"ఈ మాటలకు ఏదో అర్థం ఉండకపోదు. పిచ్చి పట్టేంతగా వీళ్ల మనసులు చెదిరిపోయిన తరువాతే ఈ మాటలు పుట్టి ఉంటాయి. అవేమిటో కనుక్కోవాలి" అన్నాడు భట్టి.

విక్రమార్కుడు తల ఊపాడు. అప్పటినుంచి ఆ ముగ్గురూ ఎక్కడికి వెళ్తే అక్కడికి మాలతితో పాటుగా భట్టి విక్రమార్కులు కూడా అనుసరిస్తూ వెళ్లసాగారు. కొంతకాలానికి వారంతా జయంతమనే పట్టణానికి చేరుకున్నారు.

అక్కడికి చేరిన రెండోరోజునే రాజవీధిలో పెద్ద కోలాహలం బయల్దేరింది. పట్టణాన్నేలే బలవర్ధన రాజుకు సంతానం లేదు. అందువల్ల ఆయన తన వారసుణ్ని ఎంపిక చేయడానికి గానూ.. పట్టపుటేనుగుకు బంగారు కలశాన్ని, పూలదండను ఇచ్చి పంపాడు. ఆ ఏనుగు కలశంలోని నీటిని ఎవరిపై అభిషేకించి, పూలదండ వేస్తుందో.. వాళ్లే ఆ రాజ్యానికి తదుపరి రాజు అవుతాడు.

ఏనుగు ఎన్నిక చేయబోతున్నదనే సరికి పట్టణంలో ఉండే కొందరు పౌరులకు ఆశ పుట్టింది. ఆ ఏనుగును మాయచేసి దండ వేయించుకోవాలని ప్రయత్నించ సాగారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఏనుగు వారినెవరినీ ఎన్నిక చేయలేదు.

సరాసరి దైవాధీనం వద్దకు పోయింది. అతడి శిరస్సుపై కలశ జలాన్ని పోసి, మెడలో మాల వేసింది. రాజభటులు వచ్చి, అంబారీ ఎక్కమని ప్రార్థించారు. కానీ, అతడు వాళ్ల మాటలేమీ పట్టించుకోలేదు. ఎప్పటిలాగానే 'అంతా దైవాధీనం' అంటూ కూర్చున్నాడు.

సంగతి తెలిసి, బలవర్ధనుడు హతాశుడయ్యాడు.

"మరోసారి ఏనుగును సిద్ధం చేయండి. మరొకరిని ఎంపిక చేస్తుందేమో చూద్దాం" అని ఆజ్ఞాపించాడు.

కానీ, భటులు తెచ్చిన వర్తమానాన్ని విన్న తరువాత అప్పటివరకు కొలువులోనే ఉన్న విజయవర్ధనుడు అనే వ్యక్తి పైకి లేచాడు.

"ఆయన ఎక్కడున్నాడో నాకు చూపించండి" అంటూ దారి తీశాడు.

దూరం నుంచే చేతులు జోడించి.. "భూపాలదేవ చక్రవర్తీ జయము జయము!" అని దైవాధీనాన్ని పిలిచాడు.

అతనిలో మాత్రం ఏ కదలికా లేదు.

అప్పుడు విజయవర్ధనుడు ఒక పద్యం చదివాడు. ఆ పద్యానికి అర్థం ఏమిటంటే..

"ఓ భూపాలదేవ చక్రవర్తీ! ఆడవారిలో చెడ్డగుణాలను ఏకరవు పెట్టడం గొప్పతనం అనిపించుకోదు. ఉత్తములైన స్త్రీలవల్లే ఈ లోకంలో ధర్మం పాలించబడుతున్నది. ఇక్కడ బంధాలు %--% బాంధవ్యాలు అన్నీ దైవాధీనమే! కానీ, నిజానికి ఎవరికి ఎవరూ లేరు. సముద్రంలో కెరటాల్లా సంసారంలో కూడా కష్టసుఖాలు కలుగుతుంటాయి. వీటన్నిటినీ చూస్తూ కర్మగతిని అనుసరించి పోవడమే తప్ప.. ఒక్క నిట్టూర్పు విడిచి వైరాగ్యాన్ని తెచ్చుకునేందుకు కూడా మానవునికి స్వాతంత్ర్యం లేదు. ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రజలను చక్కగా పాలించి, కీర్తి గడించు"

.. ఈ పద్యం విజయవర్ధనుని నోటివెంట వస్తూనే దైవాధీనానికి పిచ్చి కుదిరిపోయింది. వెంటనే తన మంత్రిని చేరుకుని..

"విజయవర్ధనా! కుశలమా?" అని అడిగాడు.

దైవాధీనంతోపాటు దేవశర్మ, 'ఎవరికెవరూ లేరు' కూడా ఒకేసారి మామూలు వాళ్లయ్యారు.

జరుగుతున్నదంతా చూస్తూ మాలతి, భట్టి విక్రమార్కులు ఆశ్చర్యపోయారు. దూరాన నిల్చుని చూస్తున్న పౌరులకు కూడా ఏ విషయమూ సరిగా అర్థం కాలేదు.

**అప్పుడు విక్రమార్కుడు..**

"భూపాలదేవా! మీ విజయవర్ధనుల వారు చదివిన పద్యంలో 'ఉత్తములైన స్త్రీలవల్లనే లోకంలో ధర్మం రక్షించబడుతున్నది' అని చెప్పారు. ఆ ఉత్తమ స్త్రీ ఇదిగో.. ఈమె పేరు మాలతి. మీ ఇల్లాలు" అన్నాడు.

మాలతి తన భర్తకు నమస్కారం చేసింది. భూపాల దేవుడు ఆమెను స్వీకరించాడు. ఆ తరువాత తాను పిచ్చివాడిగా ఎలా మారాడో స్వయంగా వివరించాడు.

"నేను రాజ్యానికి వచ్చిన చాలాకాలం తరువాత కూడా వివాహం చేసుకోలేదు. పిల్లల కోసమైనా పెళ్లి చేసుకోమని మా విజయవర్ధనుడు ఎప్పుడూ హెచ్చరించేవాడు. కానీ, నేనతని మాటలు లెక్క చేయలేదు. పైగా ఆడవాళ్లు దుష్టులనీ, వాళ్ల మనసులు ఎప్పుడెలా మారిపోతాయో చెప్పలేమని, వాళ్ల సాంగత్యంలో మగవాడు పూర్తిగా చెడిపోతాడని వాదించేవాణ్ని. నన్ను ఒప్పించడానికి విజయవర్ధనుడు ఎన్నెన్నో ప్రయత్నాలు చేసేవాడు.

ఒకరోజున గొప్ప సిద్ధపురుషుణ్ని తీసుకువచ్చాడు. ఆయనతో కూడా చాలాసేపు వాదించాను. చివరికాయన..

'దైవాధీనమై నడిచే జగత్తులో పురుషప్రయత్నం నామమాత్రమే' అన్నాడు. ఇందాకా విజయవర్ధనుడు చదివిన పద్యాన్ని చదివి వెళ్లిపోయాడు. నేనాయన వట్టి వెర్రివాడని అనుకున్నాను.ఆ రాత్రి నేను నిద్రిస్తుండగా ఏదో ఒక మహాశక్తి నా చేయి పట్టుకుని లేపింది. నన్ను చాలాదూరం నడిపించింది. ఎంతసేపు నడిచానో నాకే తెలియదు. తెల్లవారి చూసేసరికి మానవ మాత్రులెవరూ ఒక్కరాత్రిలో నడవలేనంత దూరం వచ్చేశానని అర్థమైంది. దైవమంటూ ఒకటి ఉంటే ఆ వేళ నన్ను చేయిపట్టుకుని నడిపించిందే అయి ఉంటుందని అనిపించింది. అప్పటినుంచి అంతా దైవాధీనం అన్నమాటనే తలుచుకుంటూ ఉండిపోయాను" అని చెప్పాడు.

"మీరు మాయమైన తరువాత, ఆ సిద్ధపురుషుడే నాకు ఆ పద్యాన్ని చదివితే మీరు బాగవుతారని చెప్పాడు మహారాజా! దానివల్లనే మిమ్మల్ని, మన రాజ్యాన్ని కాపాడుకోగలిగాను" అన్నాడు విజయవర్ధనుడు.


ఆ తర్వాత దేవశర్మ తాను 'అంతా విచిత్రమే' అంటూ ఉండిపోవడానికి మూలమైన కథను వినిపించాడు. ఆ తరువాత వంతు.. 'ఎవరికెవరూ లేరు' అని పలికే వ్యక్తిది. ఆయన అసలుపేరు నవకుబేరుడు. గొప్ప వర్తకుడు. బహుకుటుంబీకుడు.

వార్ధక్యదశ సమీపిస్తున్నా కుటుంబం కోసమే డబ్బు కూడబెట్టేవాడు. బీదసాదలకు దానధర్మాలు చేసేవాడు కాదు. డబ్బు ఖర్చయిపోతుందని పుణ్యకార్యాలకు దూరంగా ఉండేవాడు. కాశీ రామేశ్వరాలు చూసిన పాపాన పోలేదు.

"భూపాలదేవునిలాగే నాకు కూడా ఒక సిద్ధపురుషుని వల్ల జ్ఞానోదయమైంది. ఏ కుటుంబం కోసమైతే నేను పిసినారిగా బతుకుతున్నానో.. ఆ కుటుంబంలో ఏ ఒక్కరికీ తమ ప్రాణాలకంటే నేను ఎక్కువ కాదని అర్థమయ్యేలా ఆయన చేశాడు. దాంతో అప్పటినుంచి 'ఎవరికెవరూ లేరు' అన్నమాటలనే తారకమంత్రంగా భావిస్తూ బతుకుతున్నాను" అని నవకుబేరుడు తన కథ వినిపించాడు.

మాలతి జాతకం నిజమైంది. చక్రవర్తి అయిన భూపాలదేవుడే ఆమెకు భర్తగా లభించాడు. అదనంగా లభించిన జయంతరాజ్యాన్ని భూపాలదేవుడు తన మిత్రులిద్దరికీ బహుమానంగా సమర్పించాడు. ఉత్తమురాలైన మరో స్త్రీని పెళ్లాడి దేవశర్మ రాజయ్యాడు. నవకుబేరుడు అతనికి మంత్రిగా స్థిరపడ్డాడు. ఉత్తములైన స్త్రీలవల్లనే ఈ లోకంలో ధర్మం ఇంకా నిలబడుతున్నదని సందేశమిచ్చి.. భట్టి విక్రమార్కులు ఉజ్జయినికి ప్రయాణమయ్యారు.

# చిన్న సైకిల్



చింటూ చిన్న సైకిల్ కావాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ వాళ్ల నాన్న చిన్న సైకిల్ కొనివ్వకపోగా చివాట్లు పెట్టేవారు.'చిన్నోడు అడుగుతున్నాడు. సైకిల్ కొనివ్వచ్చు కదా!' అని చింటూ వాళ్ళ అమ్మ అంటే.. 'వాడు ఇంకా చిన్నవాడే కదా! వాడికప్పుడే సైకిల్ ఎందుకూ..? నువ్వూ వాడికి వంత పాడతావు' అని కసురుకునేవారు.'చిన్నప్పుడే కదండీ, చిన్న సైకిల్ తొక్కేది! పెద్దయితే పెద్ద సైకిలో, పెద్ద మోటార్ సైకిల్నో నడుపుతాడు' అని చింటూ వాళ్ళ అమ్మ అనేది.'ఆహా! నడుపుతాడు పెద్ద సైకిల్, పెద్ద మోటార్ సైకిల్' అని వెటకారంగా అనేవాడు చింటూ వాళ్ళ నాన్న.

ఆదివారం నాడు చింటూ ఇంట్లో ఉన్న పెద్ద సైకిల్ తీసుకుని, ఊరి పొలిమేరవైపు తోసుకొని వెళ్ళసాగాడు. అంతలోనే తోటి స్నేహితులు చిన్న సైకిల్ మీద 'రరు రరు' మంటూ దూసుకుని, చింటూని దాటుకొని, వెళ్ల సాగారు.చింటూ చిన్నబోయి పెడల్ మీద కాలు వేశాడు. అంతే సైకిల్ చైన్ ఊడిపోయింది! చింటూ ఎంత ప్రయత్నించినప్పటికీ, చైను పెట్టడం కుదరడం లేదు చింటూ చేతులకంతా నల్లగా ఆయిల్ మరకలు అంటుకున్నాయి.

ఇంతలో విజరు అనే కుర్రాడు వచ్చాడు చింటూని ఏమైందని అడిగి, సైకిల్ స్టాండ్ వేసి చిన్న కట్టెపుల్ల సహాయంతో చిటికెలో చైన్ పెట్టేశాడు. అప్పుడు చింటూకి వాళ్ళ నాన్న కారు డ్రైవర్ కావడం కారుకు స్వయంగా తనే టైర్లు మార్చుకోవడం, కారును రిపేరు చేసుకోవడం కళ్ళ ముందు కదలాడింది. నెమ్మదిగా పెద్ద సైకిల్ తోసుకొని, ఇంటికి వచ్చి, జాగ్రత్తగా సైకిల్ స్టాండ్ వేసి, శుభ్రంగా తుడవ సాగాడు.'చూశారా! చింటూ పెద్ద సైకిల్ ఎంత పందులాగా ఉంచుకుంటున్నాడో' అంది చింటూ వాళ్ళ అమ్మ. 'అవునవును' అని చిరునవ్వు నవ్వాడు చింటూ వాళ్ళనాన్న.'నాన్న గేర్ కేస్ అంటే ఏంటి?' అని ఆరాగా అడిగాడు చింటూ. వెంటనే వాళ్లనాన్న సైకిల్ దగ్గరకొచ్చి, గేర్ కేసును చూపించారు. 'మరి మడ్గర్ అంటే?' అని మళ్ళీ అడిగాడు చింటూ. తండ్రి చూపించారు. అలాగే సైకిల్లో అన్ని భాగాలను, వస్తువులను చింటూ వాళ్ళ నాన్నను అడిగి మరీ తెలుసుకున్నాడు. వాళ్ళ నాన్న కూడా విసుక్కోకుండా వివరంగా చెప్పారు.ఆ రోజు సంక్రాంతి పండుగ. పొద్దునే చింటూని వాళ్ళ నాన్న పిలిచి 'ఇదిగో' అంటూ కీ చైన్ ఇచ్చారు.

'దేనిది నాన్న!' అంటూ ఆశ్చర్యంగా అడిగాడు చింటూ. 'నీ చిన్న సైకిల్ది.' అన్నారు వాళ్ళ నాన్న.

'నిజమా!' అని చింటూ ఎగిరి గంతేశాడు. 'నిజమే చింటూ నీకు ఇప్పుడు సైకిల్ తొక్కడమే కాదు, సైకిల్ను శుభ్రంగా ఉంచుకోవడం, జాగ్రత్తగా వాడుకోవడం కూడా వచ్చింది. మనిషికి ఏదైనా గాయమైతే డాక్టర్ దగ్గరికి వెళ్లే లోపలే ప్రథమ చికిత్సగా గాయాన్ని కడిగి, పసుపు రాయడం, గాయం తీవ్రతను బట్టి కట్టు కట్టడం చేయాలి. అలాగే సైకిల్కు ఎప్పుడైనా, ఏదైనా పోయినా మనం బాగు చేసుకునేలా ఉండాలి. ఆ నేర్పు నీకిప్పుడు వచ్చింది. అందుకే ఇప్పుడు నీకు చిన్న సైకిల్ కొనిచ్చాను' అని అసలు విషయం చెప్పారు చింటూ వాళ్ళ నాన్న.

# ఉత్తమ పొదుపు

**రామాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో రాము ఐదో తరగతి చదువుతున్నాడు. ఆ రోజు ప్రధానోపాధ్యాయులు ప్రార్థనా సమావేశంలో "చూడండి పిల్లలూ! మన దేశ రక్షణ కోసం కాశ్మీర్ సరిహద్దుల్లో, చలిని లెక్క చేయక, సుఖాన్నీ వదిలేసి, అయిన వాళ్లందరికీ దూరంగా ఉంటూ మన దేశాన్ని కాపలా కాస్తున్న మన సైనికులను ముష్కరులు నిర్ధాక్షిణ్యంగా, నిష్కారణంగా హతమార్చారు. వారి ఆత్మ శాంతి కోసం మనం ఒక్క నిముషం మౌనం పాటిద్దాం." అని మౌన ప్రార్థన అందరి చేతా చేయించారు.**



"పిల్లలూ! మీరు ఒక పది రోజుల పాటు మీ సొంత ఖర్చులు మానుకుని పొదుపు చేసి ఎంత మొత్తాన్నైతే దాచగలరో దాన్ని మన కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు సహాయార్థం పంపుదాం. ఈ రోజు నుంచీ మీరంతా పొదుపు పాటించి ఆ సొమ్ము ఎంతైనా సరే పది రోజులయ్యాక నాకు అందజేస్తే వారి పేర్లు రాసుకుని మీరిచ్చిన సొమ్మును నేను వారి సహాయ నిధికి పంపుతాను. మీకు పొదుపు గూర్చి, మన కోసం ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబాలకు సాయం చేయడం అనే సూత్రాన్ని నేర్పించాలనే ఇలా చేయిస్తున్నాను. అంతే కానీ మనం ఇచ్చే పాతికో పరకో వారికి పెద్దగా ఏమీ ఉపయోగ పడదు. అయినా మన వంతు సాయం అందించడం మన ధర్మం." అని చెప్పారు.

రాము ఒక పేద కుటుంబానికి చెందిన వాడు. వాని అమ్మానాన్న గార్లు కూలి చేసి బతుకుతూ రామూను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. రాము ఆలోచించసాగాడు. 'ఎలా పొదుపు చేయాలి? ఏ ఖర్చు మానుకోవాలి' అని తీవ్రంగా ఆలోచించాక మనస్సులో రామూకు ఒక ఆలోచన తళుక్కున మెరిసింది.

ఆ రోజు అమ్మ పాఠశాలకు వచ్చే ముందు తనకు రోజులాగే ఇచ్చిన రెండు రూపాయలు నిక్కరు జేబులో తగిలాయి. రామూ ఉదయం, మధ్యాహ్నం చెరో పూటా ఇంటర్ బెల్లో ఆ రూపాయితో ఏదైనా కొనుక్కు తింటాడు. రామూ ఆ రోజు చిరుతిండి ఏమీ కొనుక్కోక ఆ సొమ్మును పుస్తకాల సంచీకి అమ్మ కుట్టిన రహస్య జేబులో దాచాడు. అంతా ఇంటర్బెల్లో ఏవేవో కొనుక్కు తింటున్నా రాము మాత్రం అటుకేసి వెళ్లలేదు. అంతా రామూకేసి చూస్తూ నవ్వుకున్నారు. "తిండికే లేని వాడు మిఠాయిలేం తింటాడురా పాపం" అని హేళన కూడా చేశారు.

అలా పది రోజులూ అయ్యాయి. ప్రధానోపాధ్యాయులు ప్రార్థన అయ్యాక ఒక కాయితం మీద పేర్లు రాసుకుంటూ పిల్లలు ఇచ్చిన సొమ్ము రాసుకోసాగారు.

అంతా వంద, వందా యాభై, అలా ఇచ్చి పేర్లు రాయించుకుంటున్నారు. చివరగా రామూ వచ్చాడు. తన దోసిటిలోని ఒక రూపాయి బిళ్లలు 20 ప్రధానోపాధ్యాయుని బల్లపై పోశాడు. ఆయన రామూ వేపు చూసి వాటిని లెక్కించి "రామూ! ఇరవై రూపాయలు. ఔనా! అంతేనా?" అని అడిగారు.

"ఔను మాస్టారూ!" అన్నాడు రామూ. తరగతిలో అంతా ఫక్కున నవ్వారు.

ప్రధానోపాధ్యాయులు "హుష్" అని వారిని హెచ్చరించి, "రామూ ఈ 20 రూపాయలనెలా దాచావు?" అని అడిగారు.

"మాస్టారూ! మా అమ్మ రోజూ నాకు రెండు రూపాయలు ఔట్బెల్లో పిప్పరమెంట్లు కొనుక్కోడానికి ఇస్తుంది. ఈ పది రోజులూ నేను ఏమీ కొనకుండా దాచిన 20 రూపాయలు ఇవి." అని చేతులు కట్టుకుని చెప్పాడు.

ప్రధానోపాధ్యాయులు "పిల్లలూ! మీరంతా ఎలా ఇంతింత సొమ్ము నాకు ఇచ్చారు?" అని అడిగారు.

దానికి పిల్లలూ చాలా గర్వంగా "మా నాన్నగారిని అడిగాము, అమ్మను అడిగాము, మా తాత ఇచ్చారు. అవ్వ ఇచ్చింది" అంటూ చెప్పారు.

ప్రధానోపాధ్యాయులు "బాగుంది. ఐతే రామూ స్వయంగా తాను తినే పిప్పరమెంట్లు కొనుక్కోడం ఆపేసి పొదుపు చేసి, ఎవ్వరినీ అడక్కుండా దాచిన 20 రూపాయలు నిజమైన దానం సొమ్ము. మీరంతా ఇచ్చినది ఎక్కువ సొమ్మైనా అది అరువులా అడిగి తెచ్చినదే కానీ మీరు పొదుపు చేసినది కాదు. రామూ ఇచ్చినదే నిజమైన దానం. అదే ఉత్తమ లక్షణం. 'గంగిగోవుపాలు గరిటెడైనను చాలు' అన్నట్లు స్వయంగా పొదుపు చేసి ఇవ్వడంలోని ఆనందం ఇతరులను అడిగి ఇవ్వడంలో లేదని తెలుసుకోండి." అంటూ రామూ భుజం తట్టి అభినందించి చప్పట్లు చరిచారు. అంతా తలలు వంచుకున్నారు.